


తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శ్రీకాకుళం

epaper.vaartha.com WWW.VAARTHA.COM

: fb.com/vaartha Digital

Published from Srikakulam, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,

8-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 36 పేజీలు: 16 వెల: 8.00






08-3Pg3exHMNWJQE.qxd:08-3Pg3exHMNWJQE.qxd 1/1/02 7:09 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

విశాఖపట్నం

: fb.com/vaartha Digital

Published from Visakhapatnam, Vijayawada, Hyderabad, Rajahmundry, Guntur, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

8-3-2026 ఆదివారం సంపుటి: 32 సంచిక: 36 పేజీలు: 16 వెల: 8.00

**మూడేళ్ల చిన్నారిపట్ల టీచర్ దాష్టీకం** 5లో

**వంటగ్యాస్ ధర రూ.60 హెచ్చింపు** వాణిజ్యంలో



ఇరాన్ దాడిలో ధ్వంసమైన అమెరికా రక్షణ రాడార్ వ్యవస్థ

# అమెరికా రక్షణ రాడార్ ధ్వంసం

## జోర్డాన్‌పై డ్రోన్‌లతో దాడి జరిపిన ఇరాన్

### గల్ఫ్‌దేశాలకు తర్వాత క్షమాపణ చెప్పిన ఇరాన్ అధ్యక్షుడు పెజెష్కియాన్

### హార్మోజ్ జలసంధి చేరిన అమెరికా యుద్ధనౌకలు

### దాడులు ఉధృతం చేస్తామన్న ట్రంప్

### ఇజ్రాయెల్ దాడుల్లో దక్షిణ లెబనాన్‌లో 40 మంది మృతి

**టెహ్రాన్/జెరూసలెం, మార్చి 7:** మధ్యప్రాచ్యంలో జరుగుతున్న యుద్ధంలో ఇరాన్‌పై అమెరికా, ఇజ్రాయెల్ సేనలు భీకర దాడులుచేస్తుంటే మరోపక్క గల్ఫ్‌స్థావరాల్లోని అమెరికా స్థావరాలపై అదునుచూసి దెబ్బకొడుతోంది ఇరాన్. అమెరికాకు గల్ఫ్‌దేశం జోర్డాన్‌లో అత్యంత రక్షణ రంగ థాడ్ కీలకస్థావరం ఏర్పాటు చేసింది. వీటిని తన డ్రోన్లసాయంతో ధ్వంసంచేయడంతో అమెరికాకు సుమారు రూ.2500కోట్లకుపైగా నష్టం వాటిల్లినట్లు అంచనా. బాలిస్టిక్ క్షిపణులను అత్యంత ఎత్తులోనే గుర్తించి వాటిని ధ్వంసంచేస్తుంది. యుద్ధం ప్రారంభ రోజుల్లోనే ఇరాన్ ఈ దాడి చేసిందని అధికారులు కూడా వెల్లడించారు. ఖరీదైన ఈ రాడార్ వ్యవస్థ ధ్వంసంకావడంతో గల్ఫ్‌ప్రాంతంలో అమెరికా మిత్రదేశాల రక్షణ వలయంపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. అంతటితో ఆగకుండా మరో గల్ఫ్‌దేశం దుబాయ్ ఎయిర్‌పోర్టుపై మరోసారి ఇరాన్‌డ్రోన్లతో దాడిచేసింది. ఇరాన్ వ్యూహాత్మక దాడులకు ధీటుగా అమెరికా మిత్రదేశం ఇజ్రాయెల్ కూడా అంతే స్థాయిలోభీకర దాడులకు సిద్ధంఅవుతోంది. ఇరాన్ ఏర్పాటుచేసుకున్న >>2

# భారత్ అవకాశాల గని

## సంస్కరణల వల్లే దేశం అభివృద్ధి..

### త్వరలో రివర్స్ మైగ్రేషన్ తథ్యం

### ప్రపంచంలో ఎక్కడచూసినా భారతీయులే

### ప్రమాద నివారణకే కొత్త జనాభా విధానం

### రైసినా డైలాగ్-2026 సదస్సులో సీఎం చంద్రబాబు



శనివారం న్యూఢిల్లీలో జరిగిన రైసినా డైలాగ్-2026లో సదస్సులో మాట్లాడుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** సంస్కరణల వల్లే మన దేశం అభివృద్ధి చెందుతుందని, ప్రపంచంలో ఎక్కడికి వెళ్లినా భారతీయులు కనిపిస్తారని ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. ఢిల్లీలో భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వశాఖ అబ్జర్వర్ రీసెర్చ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రైసినా డైలాగ్ -2026 సదస్సులో ఆయన పాల్గొన్నారు. సాంకేతికత, సుపరిపాలన భవిష్యత్తు అంశాలపై చంద్రబాబు కీలక ఉపన్యాసం చేశారు. ఈ క్రమంలో ఆయన మాట్లాడుతూ అనేక విషయాల్లో కేంద్రంతో కలిసి ముందుకెళున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో గ్లోబల్ కమ్యూనిటీకి సేవ చేసే సామర్థ్యం భారత్‌కే ఉందని సీఎం అన్నారు. ప్రపంచ దేశాలకు విస్తృత సేవలు అందిస్తున్న వారిలో భారతీయులే ఎక్కువగా ఉన్నారు.ప్రపంచంలో ఎక్కడైనా భారతీయులే అత్యుత్తమ డిప్లొమాట్స్. ఎక్కడికి వెళ్లినా స్థానికులతో కలిసిమెలిసి నివసించటంలో వారికి మించిన వారులేరు. ప్రత్యేకించి ఐటీ సహా వివిధ రంగాల్లో గ్లోబల్ కమ్యూనిటీకి, ప్రపంచ సంక్షేమానికి భారతీయులు సేవలు అందిస్తున్నారు. గతంలో భారతీయ నిపుణులు సిలికాన్ వ్యాలీ లాంటి చోటకు మేధో వలస జరిగింది. కానీ త్వరలో రివర్స్ మైగ్రేషన్ అంటే మొదలవుతుంది నిపుణులు, వనరులు ఉన్న చోటుకే అవకాశాలు వెతుక్కుంటూ వస్తున్నాయి. ప్రస్తుతం దూరాలు అనేవి ఒక అంశం కాదు. ఎక్కడి నుంచైనా పనిచేసేందుకు అవకాశాలు ఉన్నాయి. నాలెడ్జ్ ఎకానమీలో భాగంగా ఎక్కడైనా ఓ పెద్ద కంపెనీని ప్రారంభించి పనిచేసేందుకు అవకాశం ఉంది. త్వరలో డేటా సెంటర్‌ల కోసం గ్రీన్ ఎనర్జీని పెద్ద ఎత్తున ఉత్పత్తి చేస్తున్నాం. భారత్ లో ప్రస్తుతం సింగిల్ గ్రిడ్ ద్వారా ఎనర్జీ ట్రాన్స్‌ఫర్మేషన్ జరుగుతోంది. గ్రీన్ ఎనర్జీ కారిడార్ తో పాటు ఇతర సంప్రదాయ విద్యుత్ కారిడార్ లు ఉంటాయి. త్వరలోనే భారత్ విద్యుత్ ను ఎగుమతి చేసేందుకు ప్రయత్నాలు చేస్తోంది. గ్రీన్ అమ్మోనియా కూడా ఏపీలో ఉత్పత్తి చేస్తున్నాం ఏఐ సహా క్వాంటం ఏఐ ఆల్గారిథమ్స్ కోసం పెద్ద ఎత్తున అవకాశాలు ఉంటాయి ఇటీవల ట్రైనింగ్ కోసం కోసం పిలుపు ఇస్తే 50 వేల మంది రిజిస్టర్ చేసుకుని శిక్షణ పొందుతున్నారు.

**మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం:** ఏజింగ్ సమస్యను ఎదుర్కొంటున్న దేశాలు జనాభా నిర్వహణపై దృష్టి సారించాల్సిన అవసరం ఉంది అందుకే ఫెర్టిలిటీ రేటును పెంచేలా పాపులేషన్ మేనేజ్మెంట్ పాలసీని రూపొందించామన్నారు. 1.5 శాతం నుంచి 2.1 శాతంకు ఫెర్టిలిటీ రేటు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని మూడో బిడ్డ పుడితే రూ.25 వేల ఆర్థిక సాయం,నెలవారీగా రూ.1 వెయ్యి అందించాలని నిర్ణయించామన్నారు. చైల్డ్‌కేర్ >>2

# ఇంత ప్రొటోకాల్ వైఫల్యమా?

## మమత ప్రభుత్వంపై రాష్ట్రపతి అసహనం

**కోల్‌కతా, మార్చి 7:** పశ్చిమబెంగాల్ పర్యటనలో రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ప్రోటోకాల్ వైఫల్యం కనిపించిందని ఆమె వ్యాఖ్యానించారు. ఉత్తరబెంగాల్‌లో అంతర్జాతీయ ఆదివాసీ సదస్సుకు రాష్ట్ర ప్రభుత్వం అనుమతివ్వలేదని, అలాగే రాష్ట్ర పర్యటనకు వచ్చిన తనకు ముఖ్యమంత్రి లేదా మంత్రుల నుంచి అధికారిక స్వాగతం లభించలేదని పేర్కొన్నారు. ఆదివాసీ సదస్సుకు తాను ముఖ్య అతిథిగా హాజరు కావాల్సి ఉందని తెలిపారు. దీనికి ప్రభుత్వం అనుమతించకపోవడం ఏమిటని ఆమె ప్రశ్నించారు. ఇంత చేసినప్పటికీ తనకు ముఖ్యమంత్రి మమతా బెనర్జీపై ఎలాంటి ద్వేషం లేదని, ఆమె తన సోదరితో సమానమని అన్నారు. కానీ ఆమె కోపంగా ఉండవచ్చని వ్యాఖ్యానించారు. బెంగాల్ గవర్నర్ ట్రాన్స్‌ఫర్ అయినందున స్వాగతం పలకలేకపోయారని తనకు తెలుసని అన్నారు. తాను కూడా >>2



# ముగ్గురికి బెయిల్

## మద్యం కుంభకోణం కేసు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కుంభకోణం కేసులో నిందితులు బూనేటి చాణక్య(ఏ8), బాలాజీ కుమార్ యాదవ్(ఏ35), నవీన్ కృష్ణ(ఏ36)లకు హైకోర్టు షరతులతో బెయిల్ మంజూరు చేసింది. నిందితులు ఇప్పటికే సుదీర్ఘ కాలం జైల్లో ఉన్నారని, తీవ్ర నేరారోపణలు ఎదుర్కొంటున్న ఇతర నిందితులు ఇప్పటికే బెయిల్‌పొందారని న్యాయస్థానం గుర్తు చేసింది. విచారణకు ముందే సుదీర్ఘ కాలం జైల్లో ఉంచడం శిక్ష విధించినట్లవుతుందని తెలిపింది. జైల్లో ఉంచడం నిందితుల వ్యక్తిగత స్వేచ్ఛకు భంగం కలిగించడమేనని వ్యాఖ్యానించింది. ఈ వివరాలను పరిగణనలోకి తీసుకొని షరతులతో బెయిలు మంజూరు చేస్తున్నట్లు పేర్కొంది. మరోవైపు షరతులను ఉల్లంఘిస్తే బెయిలు రద్దు కోసం ప్రాసిక్యూషన్ కోర్టును ఆశ్రయించవచ్చని తెలిపింది. హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ఈమేరకు తీర్పు ఇచ్చారు. మద్యం సరఫరా కంపెనీల, డిస్టిలరీల నుంచి ముడుపులు వసూళ్ల కోసం రూపొందించిన నెట్‌వర్క్ నిర్వహణలో ప్రధాన నిందితుడు >>2

# కల్తీ నెయ్యి కేసు

## విజయభాస్కర్‌రెడ్డి ముందస్తు బెయిల్ పిటిషన్‌ను కొట్టివేసిన హైకోర్టు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** కల్తీ నెయ్యి కేసులో నిందితుడిగా ఉన్న టీటీడీలో డెయిరీ నిపుణుడు విజయభాస్కర్‌రెడ్డికి ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో ఊరట దక్కలేదు. కల్తీ నెయ్యి సరఫరా వ్యవహారంలో ముందస్తు బెయిల్ పిటిషన్‌ను హైకోర్టు కొట్టివేసింది. ఈ వ్యవహారంలో సమగ్ర దర్యాప్తు జరగాల్సిన అవసరం ఉందని కోర్టు పేర్కొంది. పిటిషనర్ తరఫున సీనియర్ న్యాయవాది మోహన్ రెడ్డి వాదనలు వినిపించారు. కేసు దర్యాప్తు పూర్తయి ప్రాథమిక చార్జ్‌షీట్ దాఖలు చేయడంతో బెయిల్ ఇవ్వాలని మోహన్ రెడ్డి వాదించారు. హవాలా మార్గంలో పిటిషనర్‌కు 75 లక్షల రూపాయలు అందాయని సీబీఐ తరఫు న్యాయవాది సురేష్‌కుమార్ కోర్టుకు వివరించారు. ప్రీమియర్ అగ్రి ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ అనే డెయిరీ ఎండీ జగ్‌మోహన్ గుప్తా నుంచి రూ.2.50లక్షలు లంచంగా తీసుకున్నారని వెల్లడించింది. >>2

## సమాజ వికాసానికి తోడ్పడే

# పరిశోధనలు జరగాలి

### పురోగతి సాధిస్తున్న పద్మావతి మహిళా వర్సిటీ

### 22వ స్నాతకోత్సవంలో గవర్నర్ అబ్దుల్ నజీర్

### క్షిపణి శాస్త్రవేత్త శశికళ సిన్హాకు గౌరవ డాక్టరేట్ ప్రదానం



**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** మహిళా విద్య సమాజ అభివృద్ధికి కీలకమని, పరిశోధన రంగాల్లో పురోగతి సమాజానికి ప్రయోజనం కలిగించే పరిశోధనలు చేయాలని రాష్ట్ర గవర్నర్, ఛాన్సెలర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ పేర్కొన్నారు. మహిళా విద్య సమాజ అభివృద్ధికి కీలకమని గవర్నర్ తెలిపారు. తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవం వేడుకలు శనివారం జరిగాయి. ఈ కార్యక్రమానికి ఛాన్సలర్ హోదాలో విచ్చేసిన గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్ మాట్లాడుతూ తిరుపతిలో పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం పరిశోధనలు అనేక జాతీయ సంస్థలకు ఉపయోగకరమని, ఈ పరిశోధనలు కేవలం ప్రయోగశాలలకు మాత్రమే పరిమితం కాకూడదని ఆయన సూచించారు. స్నాతకోత్సవం కేవలం ఒక వేడుక మాత్రమే కాకుండా జ్ఞానం, పట్టుదల ఆశయాల విజయోత్సవమని పేర్కొన్నారు. విద్యార్థులు తరగతి గదుల్లో నేర్చుకున్న జ్ఞానాన్ని సమాజ అభివృద్ధికి వినియోగించే దశకు ఇది మార్పుగా గవర్నర్ సూచించారు. విద్య మనిషికి కేవలం ఉద్యోగ అవకాశాలకే కాకుండా బాధ్యత, మార్గదర్శనం, లక్ష్య నిర్దేశం కూడా ఇస్తుందని తెలిపారు. చదువుకున్న మహిళలు కేవలం తమ కుటుంబాల అభివృద్ధికే కాకుండా దేశ ఆర్థిక ప్రగతికి, సామాజిక స్థిరత్వానికి కూడా ప్రధాన కారణమవుతారని పేర్కొన్నారు. పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో జరుగుతున్న పరిశోధనలు ఇప్పటికే అనేక జాతీయ సంస్థలకు ఉపయోగపడుతున్నాయని అభినందించారు. విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన రంగాల్లో మంచి పురోగతి సాధిస్తోందని గవర్నర్ జస్టిస్ అబ్దుల్‌నజీర్‌పేర్కొన్నారు. ప్రపంచం వేగంగా మారుతున్న నేపథ్యంలో విద్యార్థులు కృత్రిమ మేధస్సు (ఏఐ), క్వాంటమ్ టెక్నాలజీ, రోబోటిక్స్, నానో టెక్నాలజీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్ ,పునరుత్పాదక శక్తి వంటి ఆధునిక రంగాల్లో నైపుణ్యాలు పెంపొందించుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం డిజిటల్ గవర్నెన్స్, నైపుణ్యాభివృద్ధి, సాంకేతిక రంగాల్లో కీలక చర్యలు చేపడుతున్నదని, ఇందులో భాగంగా రాష్ట్రంలో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటు చేయడం ద్వారా ఆధునిక పరిశోధనకు >>2

## బెజవాడ బస్టాండ్ సమీపంలో కార్డన్ సెర్చ్



2లో

### తనిఖీలో గన్ చూపించి పరారవ్వడానికి యత్నించిన వ్యక్తి

### నిందితుడిని అదుపులోకి తీసుకొని విచారించిన పోలీసులు

### హ్యాండ్ మేడ్ రివాల్వర్, 5 లైఫ్ రౌండ్ల బుల్లెట్లు, పెప్పర్‌స్ప్రే, టీజర్ గన్ స్వాధీనం

## ఫ్రీజర్ లోపంవల్లే

# పాల మృతులు!

### కల్తీపాల ఘటనపై ఫోరెన్సిక్ నివేదిక వెల్లడి

### నిర్లక్ష్యం వల్లే నిండుప్రాణాలు బలి!

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో మార్చి 7 ప్రభాతవార్త:** ఈనెల 22న రాజమండ్రిలో కల్తీ పాలు సేవించి పలువురు మృతి చెందిన ఘటనపై ఫోరెన్సిక్ ఇచ్చి నివేదిక వెల్లడయ్యింది. ఫ్రిజ్లో ఉన్న సాంకేతిక లోపలవలనే ఈ దుర్ఘటన జరిగిందని నివేదికలో పేర్కొన్నారు. కల్తీ పాలను తాగిన కొంతమందికి యూరిన్ అబ్స్ట్రక్షన్, కిడ్నీ సంబంధిత సమస్యలు రావడంతో వివిధ ఆసుపత్రులలో చేరడం జరిగింది. ఈ దుర్ఘటనలో తాడి కృష్ణవేణి( 76) కాకినాడ గవర్నమెంట్ హాస్పిటల్‌లో చేరి చికిత్స పొందుతూ మరణించిన తర్వాత కల్తీపాల సంఘటన వెలుగులోకి వచ్చింది.మృతురాలు తాడి కృష్ణవేణి బంధువులు కాకినాడ నుండి ఆమె మృతదేహాన్ని రాజమహేంద్రవరం తీసుకొచ్చేక్రమంలో ఆమెతో పాటు మరికొందరు అదే సమస్యతో వివిధ ఆసుపత్రులలో చేరినట్లు తెలుసుకుని, ఒకే వ్యక్తి సరఫరా చేసిన పాలు త్రాగిన తరువాత అనారోగ్యంపాలై ఆసుపత్రులలో చేరినట్లు తెలుసుకుని, మృతురాలి కొడుకు తాడి సీతారామయ్య యిచ్చిన ఫిర్యాదు పై ఈ నెల 22 న రాజమహేంద్రవరం 3 టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేయడం జరిగింది. కేసు తీవ్రత దృష్ట్యా విచారణ నిమిత్తం విచారణ అధికారిగా డి.ఎస్.పి( కొవ్వూరు సబ్ డివిజన్) దేవకుమార్ ను ప్రభుత్వంనియమించింది. విచారణలో భాగంగా బాధితుల రక్త నమూనాలు, బాధితులకు సరఫరా చేసిన కల్తీ పాలను, పెరుగును అదేవిధంగా నరసాపురంలోని అడ్డాల గణేశ్వరరావు నడుపుతున్న వరలక్ష్మి పాల కేంద్రంలోని పాలను, నిల్వ చేయడానికి ఉపయోగించిన ఫ్రీజర్‌ను, అక్కడి ఇతర పదార్థాలను ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీఎఫ్ ఎస్ ఎల్ , రీజనల్ ఫోరెన్సిక్ సైన్స్ లాబరేటరీ ఆర్ ఎఫ్ సి ఎల్ మరియు ఇతర ల్యాబ్ లకు సేకరించిన వివిధ నమూనాలు పంపించడం జరిగింది. ల్యాబ్ పరీక్షల అనంతరం ఈరోజు 5 కేసుల సంబందించిన రిపోర్టులు రావడం జరిగింది.ఈ రిపోర్టులను ఫోరెన్సిక్ అసిస్టెంట్ ప్రొఫెసర్ పరిశీలించి ఫైనల్ ఒపీనియన్ ఇవ్వడం జరిగింది.9 కేసులకు గాను త్రీ టౌన్ పోలీస్ స్టేషన్ కు సంబంధించి 3 కేసులలో, బొమ్మూరు పోలీస్ స్టేషన్ కు సంబంధించి 2 కేసులలో మొత్తం 5 గురి రిపోర్టు అందాయి. పలువురు సాక్షులను విచారించగా తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం నరసాపురం గ్రామానికి చెందిన అడ్డాల గణేశ్వరరావు గణేష్ అను వ్యక్తి గత కొంతకాలంగా నరసాపురం గ్రామ చుట్టుపక్కల 43 మంది రైతుల వద్దపాలను సేకరించి, వాటిని తన ఇంట్లో రెండు కంటైనర్లు గల ఫ్రీజర్ లో నిలువ చేసి, తర్వాత వాటిని క్యాన్లలోకి మార్చుకొని, రాజమహేంద్రవరం లాలాచెరువు >>2

# రివర్స్ టెండరింగ్‌తో వేలకోట్లు వృధా



### పోలవరం ప్రాజెక్టులో కాంట్రాక్టర్ల మార్పు నిబంధనలకు విరుద్ధం: కాగ్ ఆక్షేపణ

### కేంద్రం అనుమతి లేకుండా కీలక నిర్ణయాలు మంచిదికాదని సూచన

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** పోలవరం, చింతలపూడి పథకాలపై ప్రభుత్వాల నిర్ణయాలను కాగ్ నివేదికలో పలు తీవ్ర వ్యాఖ్యలు చేసింది.కేవలం నిబంధనలు విరుద్ధంగా వ్యవహరించడం,పోలవరం జాతీయ ప్రాజెక్ట్ అని విస్మరించి కేంద్రం అనుమతి లేకుండానే కీలక నిర్ణయాలు తీసుకోవడాన్ని తప్పుబట్టింది. ఆయా నిర్వహణ సంస్థలకు ఇచ్చిన అటవీ భూమికి బదులుగా వాటి నుంచి వచ్చిన ప్రత్యామ్నాయ భూమి వినియోగానికి ఉపయుక్తంగా లేదని తేల్చిచెప్పింది. వాటిని ప్రభుత్వం అంగీకరించడం సరికాదని వ్యాఖ్యానించింది. పరిశ్రమలకు ,వివిధ పథకాలకు, కేటాయించిన అటవీ భూమికి బదులుగా జరగాల్సిన ప్రత్యామ్నాయ అడవుల పెంపకంపై కాగ్ పెదవి విరిచింది.అలాగే ఈ భూముల్లో అడవుల పెంపకం జరుగుతున్న తీరు సరిగాలేదని, నాటిన మొక్కలను పదేళ్లపాటు నిర్వహిం చాలన్న నిబంధనలు ఉన్నప్పటికీ అది జరగడం లేదని పేర్కొంది. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి విశాఖపట్నం, నర్సీపట్నం డివిజన్లలో 873 హెక్టార్ల భూమిని ప్రత్యామ్నాయ అటవీకరణకు గుర్తించగా, అందులో 212 హెక్టార్లలో మాత్రమే మొక్కలు నాటే కార్యక్రమం జరిగినట్లు కాగ్ పేర్కొంది. దీనికోసం సంబంధిత సంస్థల నుంచి రు.12.35 కోట్లను వసూలు చేయగా, కేవలం రు.1.87 కోట్లు మాత్రమే ఖర్చు చేసినట్లు పేర్కొంది. 2017 నుంచి 2022 వరకు రు. 38 లక్షలు మాత్రమే ఖర్చు జరిగినట్లు పేర్కొంది. ప్రత్యామ్నాయ భూములను గుర్తించేందుకు అటవియేతర భూములకు నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉండగా, అందులో తీవ్ర జాప్యం జరుగుతున్నట్లు ఆక్షేపించింది. దీనికి సంవత్సరాల సమయం పడుతున్నట్లు గుర్తించింది. అటవీ భూములకు, >>2

# అనంతబాబు భార్య లక్ష్మీదుర్గకు నాన్ బెయిలబుల్ వారంట్

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** డ్రైవర్ సుబ్రహ్మణ్యం హత్య కేసులో అనంతబాబు భార్య లక్ష్మీదుర్గ(రోజా)కు నాన్ బెయిలబుల్ వారెంట్ కోర్టు జారీ చేసింది. అనంతబాబు తన డ్రైవరు సుబ్రహ్మణ్యంను హత్యచేసి,శవాన్ని హాతుని ఇంటి వద్ద నేరుగా వదిలివెళ్ళాడు.,ఈ ఘటనలో అతనిపై కేసు నమోదు కావడం జరిగింది. ప్రస్తుతంపై బెయిల్‌పై అతను ఉన్నాడు. గతంలో అనంతబాబు వైసిపి ఎంఎల్‌సిగా ఉన్నాడు.ఈ కేసు పరిధిలో నిందితురాలిగా అతని భార్య లక్ష్మీదుర్గను చేర్చాలని సిట్ విచారణ అంశాల ఆధారంగా >>2

8-3Pg7exHMNWJQE.qxd OK:8-3Pg7exHMNWJQE.qxd 1/1/02 7:47 AM Page 1



# రాష్ట్రమంతా ఆపరేషన్ 'వజ్ర ప్రహార్'

### సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను సీజ్ చేస్తున్న పోలీసులు
### నివాసితుల ధ్రువీకరణ పత్రాలు తనిఖీ.. అనుమానిత వ్యక్తులు, గంజాయి విక్రయాలపై ముమ్మర సోదాలు
### తనిఖీలో భారీగా వాహనాల సీజ్, అదుపులోకి పలువురు అనుమానితులు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ఆపరేషన్ "వజ్ర ప్రహార్"లో భాగంగా పోలీసుల, ఈగల్ టీమ్ రాష్ట్ర వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్ చేపట్టింది. కార్యక్రమంలో భాగంగా పోలీసులు నిర్బంధ తనిఖీలు చేపట్టారు. గంజాయి రహిత ఆంధ్రప్రదేశ్ సాధనే ప్రధాన లక్ష్యం. ఒడిశా నుంచి వస్తున్న గంజాయికి అడ్డుకట్ట వేయడానికి చర్యలు తీసుకుంటున్నామని ఈగల్ చీఫ్ ఆరె రవికృష్ణ తెలిపారు.రాష్ట్ర వ్యాప్తంగా 849 హాట్ స్పాట్స్ గుర్తించాం. వీటికి అడ్డుకట్ట వేసేందుకు తనిఖీలు చేపడుతున్నాం. పలు జిల్లాల్లో 100కు పైగా బృందాలతో సోదాలు చేపట్టారు. అనుమానిత వ్యక్తులను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఈ క్రమంలో విజయవాడలో తుపాకి కలకలం రేపింది. పోలీసులు కార్డన్ సెర్చ్ చేస్తుండగా దుండగుడు పోలీసుల పైకి కాల్పులకు యత్నించాడు. ఈ ఘటన విజయవాడ నగరంలో చోటు చేసుకుంది.బస్టాండ్ సమీపంలోని బాలాజీ హోటల్ లో పోలీసులు తనిఖీలు చేపట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకుని ప్రశ్నిస్తున్నారు. ఇదే సమయంలో దుండగుడు పోలీసులు, ఈగల్ టీమ్ అధికారుల పైకి కాల్పులు జరిపేందుకు ప్రయత్నించాడు. అనంతరం పారిపోతున్న నిందితుడిని పోలీసులు పట్టుకున్నారు. నిందితుడిని తెలంగాణలోని వరంగల్‌కు చెందిన మురళిగా గుర్తించారు. 9 ఎంఎం టైప్ పిస్టల్, 5 రౌండ్ల బుల్లెట్లు పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ట్రిగ్గర్ ప్రెస్ చేయకపోవడంతో బుల్లెట్ ఛాంబర్‌లోకి రాలేదని పోలీసులు తెలిపారు.ఆపరేషన్ వజ్రప్రహార్ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా పోలీసులు నిర్బంధ తనిఖీలు చేస్తున్నారు. జిల్లా ఎస్పీల ఆదేశాలతో తెల్లవారుజాము నుంచే పలు జిల్లాల్లో వందకు పైగా బృందాలతో కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహిస్తున్నారు. తనిఖీల్లో భాగంగా సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలు సీజ్ చేస్తున్నారు. వీటితో పాటు అనుమానిత వ్యక్తులు, గంజాయి విక్రయాల పై ఉక్కుపాదం మోపుతున్నారు. ఆపరేషన్ వజ్రహార్ కార్యక్రమంలో భాగంగా ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణంలో పోలీసులు కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సుమారు 10 టీములుగా సిబ్బంది ఏర్పడ్డారు. వీరంతా రాముడు కుంట చెరువు ప్రాంతాన్ని జల్లెడ పట్టారు. శ్రీకాకుళం నగరంలోని వాంబే కోలనీ, టెక్కలిలోని ఆది ఆంధ్రా వీధి, కాశీబుగ్గపలాస మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండ తదితర ప్రాంతాల్లో దాడులు చేశారు. దాడుల్లో మద్యం బాటిల్స్ తో పాటు పత్రాలు లేని ద్విచక్రవాహనాలను స్వాధీనం చేసుకున్నారు. మార్కాపురం జిల్లా కేంద్రంలోని పలు ప్రాంతాల్లో పోలీసులు కార్డెన్ సెర్చ్ కార్యక్రమం చేపట్టారు. తనిఖీల్లో సరైన పత్రాలు లేని 22 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా నూజివీడు పట్టణంలోని అప్పారావు కాలనీలో నిర్వహించిన కార్డెన్ అండ్ సెర్చ్ లో పోలీసులు 31 వాహనాలను సీజ్ చేశారు. గంజాయి మొక్క పెంచుతున్న ఓ మహిళ పైన కేసు నమోదు చేసినట్లు పోలీసులు చెప్పారు. ప్రకాశం జిల్లా కొరిశపాడులోని గాంధీ నగర్ లో పోలీసులు నిర్బంధ తనిఖీలు నిర్వహించారు. గృహాలతో పాటు బస్టాండ్ సెంటర్ లోని దుకాణాలను, అనుమానిత వ్యక్తులను తనిఖీలు చేసి విచారిస్తున్నట్లు డీఎస్పీ దర్శి తెలిపారు. సరైన పత్రాలు లేని 40 బైక్ లను స్వాధీనం చేసుకున్నారు. నెల్లూరు జిల్లా మద్దూరు పాడు టిడ్కో గృహాలను పోలీసులు తనిఖీ చేశారు. డీఎస్పీ ఆదేశాలతో 50 మంది సిబ్బంది ఈ కార్డెన్ సెర్చ్ లో పాల్గొన్నారు. పత్రాలు లేని 26 బైకులు రెండు ఆటోలు సీట్ చేసినట్లు డీఎస్పీ శ్రీధర్ తెలిపారు. అనంతపురం జిల్లా రాయదుర్గం పట్టణంలోని కోతి గుట్ట ప్రాంతంలో పోలీసులు ఆపరేషన్ వజ్రప్రహార్ కార్డన్ సెర్చ్ నిర్వహించారు. విద్యార్థులు, యువత, ప్రజలు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అవగాహన కల్పించారు. "మత్తు వద్దు జీవితమే ముద్దుఖి అంటూ నినాదాలు కూడా చేయించారు.

# మహిళా సాధికారత దిశగా మరో కీలక అడుగు

### - లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల లక్ష్యాన్ని అధిగమించిన ప్రభుత్వం - ఈ యేడాది 5 లక్షలమంది పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దేలా నయా నిర్దేశం- అమరావతి పరేడ్ గ్రౌండ్స్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ఏర్పాట్లు - మహిళలతో ముఖాముఖి నిర్వహించనున్న సిఎం

**విజయవాడ, మార్చి 7, ప్రభాతవార్తప్రతినిధి:** అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహించనుంది. ఆదివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ నిర్వహణకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. రాజధానిలోని అమరావతి పరేడ్ గ్రౌండ్స్ లో జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవానికి ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు హాజరు కానున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొననున్నారు. వివిధ రంగాల్లో సక్సెస్ అయిన మహిళలతో ముఖ్య మంత్రి చంద్రబాబు ముఖాముఖి నిర్వహించనున్నారు. 20 నెలల కూటమి పాలనలో మహిళా సంక్షేమం, అభివృద్ధి, సాధికారతను వివరించేలా అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. రాష్ట్రంలో మహిళల అభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటి నుంచి వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేపట్టింది. మహిళలు, చిన్నారుల భద్రత మొదలుకుని వారి ఆర్థిక స్వావలంభన వరకు చాలా కార్యక్రమాలను అమలు చేసింది. రాష్ట్రంలో కీలకమైన పథకాల్లో మహిళలను భాగస్వాములను చేసింది...మహిళలకే ప్రాధాన్యత ఇచ్చింది. సూపర్ సిక్స్ పథకాల్లో తల్లికి వందనం, స్త్రీ శక్తి వంటి పథకాలు మహిళ కోసం రూపొందించినవే. రాష్ట్ర ప్రభుత్వం సూపర్ సిక్స్ పథకాలను సూపర్ హిట్ చేస్తే... ఆ పథకాల అమల్లో స్త్రీ శక్తి పథకం సూపర్ సక్సెస్ అయింది. ఇప్పటివరకు 50 కోట్ల ఉచిత ప్రయాణాల మైలు రాయిని ఈ పథకం చేరుకుంది. సంక్షేమంలోనే కాదు... అభివృద్ధిలోనూ మహిళలకు భాగస్వామ్యం.. మహిళలకు వివిధ సంక్షేమ పథకాలు అందించడంతోపాటు... రాష్ట్రాభివృద్ధిలోనూ కూటమి ప్రభుత్వం మహిళలను కీలక భాగ స్వాములుగా చేసింది. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న అతి కీలక నిర్ణయాల్లో వన్ ఫ్యామ్లీవన్ ఎంటర్ ప్రెన్యూయర్ విధానం ప్రధానంగా ఉంది. ఈ విధానంలోనూ మహిళలకు పెద్ద పీట వేసింది కూటమి ప్రభుత్వం. లక్ష మంది మహిళలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలని గత మహిళా దినోత్సవం నాడు రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఏడాది గడిచే సరికి లక్ష మంది మహిళా పారిశ్రామిక వేత్తల లక్ష్యాన్ని చేరుకుంది. ఇప్పుడు తాజాగా మరో 5 లక్షల మంది మహిళా పారిశ్రామిక వేత్తలను తీర్చిదిద్దాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకోనుంది. ఇవే అంశాలను సీఎం చంద్రబాబు సభలో ప్రముఖంగా ప్రస్తావించనున్నారు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పుడే డ్వాక్రా సంఘాల ఏర్పాటుతో మహిళల్లో సాధికారత తెచ్చిన ముఖ్యమంత్రి... ఇప్పుడు డ్వాక్రా మహిళల ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయి బ్రాండింగ్ కల్పించేలా గత కొంత కాలంగా కసరత్తు చేస్తున్నారు. దీంట్లో భాగంగా డ్వాక్రా ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం స్వయం పేరుతో బ్రాండింగ్ చేయాలని నిర్ణయించారు. అలాగే స్వయం లోగోను తీర్చిదిద్దారు. స్వయం బ్రాండ్ పేరు, లోగోలను ముఖ్యమంత్రి మహిళా దినోత్సవం సందర్భంగా ఆవిష్కరించనున్నారు.ఆదివారం ఉదయం 11:30 గంటలకు అమరావతి పరేడ్ గ్రౌండ్స్ చేరుకుని.. ముఖ్యమంత్రి సుమారు నాలుగు గంటల పాటు జరిగే వివిధ కార్యక్రమాల్లో పాల్గొంటారు. జ్యోతి ప్రజ్వలన, మా తెలుగుతల్లి గీతాలాపనతో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం ప్రారంభం కానుంది. ప్రత్యేక వీడియోలతో పాటు, లక్ష మంది మహిళా పారిశ్రామికవేత్తల సాధించిన విజయాలు, భవిష్యత్ లక్ష్యాలపై రూపొందించిన ప్రజెంటే షన్లను సీఎం చంద్రబాబు వీక్షిస్తారు. అనంతరం లబ్ధిదారులకు మెగా చెక్కులను ముఖ్యమంత్రి పంపిణీ చేస్తారు. కీలకోపన్యాసం అనంతరం వివిధ శాఖలకు చెందిన స్టాల్లను ముఖ్యమంత్రి సందర్శిస్తారు. చిరుధాన్యాల బండ్లు, ఎగ్ కార్ట్స్, ఫామ్ బజార్ వ్యాన్లు వంటి వాటిని లబ్దిదారులకు పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. ఆ తర్వాత సీఎం చంద్రబాబు సమక్షంలో 36 ఎంవోయూలపై ఉన్నతాధికారులు సంతకాలు చేయనున్నారు. ఈ క్రమంలో 5 కొత్త పథకాలను ప్రారంభించి, 7 అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపన ఫలకలను సీఎం చంద్రబాబు ఆవిష్కరిస్తారు. ఆ తర్వాత 50 మంది మహిళా పారిశ్రామికవేత్తలు, ఆర్టిసి మహిళా డ్రైవర్లు సహా వివిధ రంగాల్లో సక్సెస్ అయిన మహిళా ప్రతినిధులతో రౌండ్ టేబుల్ సమావేశంలో పాల్గొని చర్చించనున్నారు. ఈ కార్యక్రమానికి హోం మంత్రి అనిత, మహిళా సంక్షేమ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి, బి.సి. సంక్షేమ శాఖ మంత్రి ఎస్. సవిత సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొనున్నారు.

# నెలాఖరులోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశాలు

### మంజూరు చేసిన ఇళ్లన్నీ గ్రౌండింగ్ కావాల్సిందే
### డబుల్‌బెడ్ ఇళ్లకు లబ్ధిదారులను గుర్తించండి
### జిల్లా హౌసింగ్ ప్రాజెక్ట్ డైరెక్టర్లతో మంత్రి పొంగులేటి వీడియో కాన్ఫరెన్స్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి,హైదరాబాద్,మార్చి7:** రాష్ట్రంలో ప్రతి పేదవాడి ఆత్మగౌరవానికి చిహ్నంగా నిలిచేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు చేస్తోందని, ఈ పథకం ఒక బెంచ్ మార్క్‌గా నిలవబోతోందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వెల్లడించారు. ఈ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటివరకు 3.60 లక్షల ఇండ్లను మంజూరు చేయగా ఇందులో లక్ష ఇండ్లకు ఈనెల 31వ తేదీలోగా గృహప్రవేశాలు జరుగనున్నాయని తెలిపారు.ఇందుకోసం త్వరలోనే గృహప్రవేశాలకు అనుకూలమైన తేదీలను అధికారికంగా తెలియజేస్తామని తెలిపారు. ఇండ్లు మంజూరు చేసిన తర్వాత కూడా కొన్ని గ్రామాల్లో ఇప్పటికీ పూరిగుడిసెలు కనిపిస్తున్నాయని, అటువంటి కుటుంబాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చి ఇళ్ల నిర్మాణంలో చేర్చాలని మంత్రి ఆదేశించారు.

# ఎస్సీ ఎస్టీ ఇతర వెనుకబడిన వర్గాలలో విద్య వ్యాప్తి , సంక్షేమ పథకాలు అమలు పై ప్రత్యేక దృష్టి సారించాలి..

### - బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పూర్తి చెయ్యాలి - అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై క్షేత్ర పరిశీలన చేపట్టాలి - జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, మార్చి7,ప్రభాతవార్త.** ఎస్సీ ఎస్టీ ఇతర వెనుకబడిన వర్గాలలో విద్య వ్యాప్తి ,సంక్షేమ పథకాలు అమలు పై ప్రత్యేక దృష్టి సారించాలని జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా అన్నారు.అలాగే బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ పూర్తి చెయ్యాలని అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పై క్షేత్ర పరిశీలన చేపట్టాలని ఆయన సూచించారు.
జాతీయ ఎస్సీ కమిషన్ ఛైర్మన్ కిషోర్ మక్వానా శనివారం రాజమహేంద్రవరం రిలయన్స్ ఓఎన్‌జీసీ గోదావరి భవన్ సమావేశ మందిరంలో ముఖ్య అతిథిగా హాజరై తూర్పు గోదావరి జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, కార్యక్రమాలపై జిల్లా అధికారులతో సమగ్ర సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులు తమ శాఖల పరిధిలో అమలు జరుగుతున్న కార్యక్రమాలు, లబ్ధిదారులకు అందుతున్న ప్రయోజనాలు, ఎదురవుతున్న సమస్యలు మరియు భవిష్యత్ కార్యాచరణపై వివరాలను సమర్పించారు.సమీక్షలో భాగంగా ఛైర్మన్ కిషోర్ మక్వానా మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల సమగ్ర అభివృద్ధి కోసం విద్య, ఉపాధి, సామాజిక సంక్షేమ రంగాల్లో మరింత సమర్థవంతమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. ముఖ్యంగా విద్య వ్యాప్తికి ప్రాధాన్యం ఇవ్వాలని, విద్యార్థులకు నాణ్యమైన విద్య అందేలా ప్రభుత్వ పథకాలను సమర్థంగా అమలు చేయాలని అన్నారు. ఆయా వర్గాలకు ప్రయోజనం చేకూరేలా ఖచ్చితమైన కార్యాచరణ ప్రణాళికలు రూపొందించి వాటిని సమర్థంగా అమలు చేయడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. డ్రాప్ అవుట్ లు లేకుండా ఆయా వర్గాలకు చెందిన వారు చదువుకునే విధంగా అవగాహన , చైతన్య పరచడం ముఖ్యం అన్నారు. సంక్షేమ వసతి గృహాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించాలని చైర్మన్ స్పష్టం చేశారు. విద్యార్థులకు అనుకూల వాతావరణం కల్పించేందుకు అవసరమైన సదుపాయాలు కల్పించడంతో పాటు వసతి గృహాల నిర్వహణలో నాణ్యతను పెంచాలని తెలిపారు. ఇందుకు అవసరమైన ఆర్థిక వనరులు మంజూరు కావడానికి కేంద్ర స్థాయిలో అవసరమైన చర్యలు తీసుకునేలా పరిశీలిస్తామని పేర్కొన్నారు. ఆమేరకు ప్రతిపాదనలు పంపాలని స్పష్టం చేశారు.అదేవిధంగా ప్రభుత్వ శాఖలలో ఎస్సీ, ఎస్టీ వర్గాలకు సంబంధించిన రిజర్వేషన్ అమలు, సంక్షేమ పథకాల అమలు పరిస్థితులు, లబ్ధిదారుల కు అందుతున్న సేవలపై కూడా విస్తృతంగా సమీక్ష నిర్వహించారు. ప్రజలకు అందుతున్న సేవల్లో పారదర్శకత, సమర్థత ఉండేలా అధికారులు కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేపట్టాలని ఛైర్మన్ కిశోర్ మక్వానా సూచించారు.జాతీయ ఎస్సీ కమిషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖల్లో ఎస్సీ వర్గాలకు సంబంధించిన బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీపై ప్రత్యేక చొరవ తీసుకోవాలని అధికారులను సూచించారు. రిజర్వేషన్ నిబంధనలు సక్రమంగా అమలవు తున్నాయా అనే అంశంపై కూడా శాఖల వారీగా వివరాలు తెలుసుకుని అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు.
ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ జిల్లాలో ఎస్సీ, ఎస్టీ వర్గాల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సమర్థంగా అమలు చేస్తున్నామని తెలిపారు. విద్య, ఉపాధి, సామాజిక భద్రత,గృహ నిర్మాణం వంటి రంగాల్లో ఆయా వర్గాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని, కమిషన్ సూచనల మేరకు మరింత మెరుగైన కార్యాచరణతో కార్యక్రమాలను ముందుకు తీసుకువెళ్తామని పేర్కొన్నారు. అక్షరాంధ్ర కార్యక్రమం లో భాగంగా విద్య వ్యాప్తి కోసం మెరుగైన చర్యలు చేపట్టడం జరుగుతోందని వెల్లడించారు. వసతి గృహాలలో బాలుర కంటే బాలికలు నమోదు ఎక్కువగా ఉన్నారని తెలియ చేశారు. ఓపెన్ కేటగిరీ లో విద్యను అభ్యసించే వారితో సమానంగా ఎస్సీ ఎస్టీ తదితర వెనుక బడిన వర్గాల వారు కూడా విద్య ను అభ్యసించే క్రమంలో చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎస్సీ ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టుల భర్తీ కోసం తగిన చర్యలు తీసుకుంటామని, శాఖల వారిగా ఖాళీలు భర్తీ చేస్తామని తెలిపారు. సంక్షేమ పథకాలు అమలు చేయడం కోసం అర్హత కలిగిన లబ్ధిదారులకు ఆయా పథకాలు అందించడం కోసం కమిషన్ సూచించిన మార్గదర్శకాలు సూచనలు క్షేత్ర స్థాయిలో అమలు చేస్తామని తెలియ చేశారు.
జిల్లా ఎస్పీ డి. నరసింహా కిషోర్ మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ వర్గాల ప్రజలకు రక్షణ భద్రత కల్పించే విషయంలో పోలీసు శాఖ ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.ఈ వర్గాలపై జరిగే అఘాయిత్యాలను అరికట్టేందుకు ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీస్ చట్టం కింద కేసులను వేగంగా నమోదు చేసి న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. అలాగే అవగాహన కార్యక్రమాల ద్వారా ప్రజల్లో చట్టంపై అవగాహన పెంపొందించే చర్యలు చేపడుతున్నామని వివరించారు.
ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ తదితర జిల్లా అధికారులు, వివిధ శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు.ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ వై మేఘా స్వరూప్, మునిసిపల్ కమిషనర్ రాహుల్ మీనా, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి ఎమ్.డి. గయాజుద్దీన్, ఇంచార్జి ఆర్డీవోలు కె భాస్కర్ రెడ్డి, ఎమ్ ఆర్ ఆర్ ప్రేమ్ కుమార్, ఉమ్మడి తూర్పు గోదావరి ఎస్సీ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జేసత్యవతి, జిల్లా అధికారులు బి నగేష్, కె తిలక్ కుమార్, ఎమ్. నాగ మహేశ్వర రావు, కె వాసు దేవరావు, వి. శాంతామణి, ఏంవివి రమణ, కె లక్ష్మీ నారాయణ, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రపంచస్థాయి ఎఐ ఆర్థిక ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్

### మంత్రి శ్రీధర్‌బాబు

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** కృత్రిమ మేధ (ఏఐ) ఆధారిత ఆర్థిక సాంకేతిక రంగంలో హైదరాబాద్ గ్లోబల్ హబ్‌గా ఎదుగుతుందని ఐటి, పరిశ్రమలు, వాణిజ్య శాఖల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. శనివారం బాచుపల్లిలోని విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్మెంట్‌లో ఫిక్కి నిర్వహించిన సిఎఫ్ఓల సదస్సులో మంత్రి కీలకోపన్యాసం చేసారు. ప్రపంచంలోని ప్రముఖ ఆర్థిక సంస్థలు నగరంలో తమ ఆవిష్కరణలు, ఇంజినీరింగ్ కేంద్రాలను స్థాపిస్తున్నాయని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. కృత్రిమ మేధ టెక్నాలజీ పాత్రను పూర్తిగా మార్చేసునందని, ఇప్పటివరకు కంపెనీ ఖర్చులను లెక్కించడానికి ఉపయోగపడిన టెక్నాలజీ, ప్రస్తుతం ఆవిష్కరణలు, మెరుగైన ఆర్థిక నిర్ణయాలకు సహాయపడుతుందన్నారు. హైదరాబాద్ ప్రపంచంలోనే అత్యంత బలమైన ఫైనాన్షియల్ టెక్నాలజీ ఎకోసిస్టమ్‌లలో ఒకటిగా అభివృద్ధి చెందిందన్నారు. వ్యాన్ గార్డ్, యుబిఎస్, వెల్స్ ఫార్గో, బ్యాంక్ ఆఫ్ అమెరికా, మాస్ మ్యూచువల్, ఫ్రాంక్లిన్ టెంపుల్టన్, జెపి మోర్గాన్ చేస్, గోల్డ్ మ్యాన్ శాక్స్, సిటి గ్రూప్ లాంటి ప్రఖ్యాత ఆర్థిక సంస్థలు నగరంలో భారీ టెక్నాలజీ, అనలిటిక్స్ కేంద్రాలను నిర్వహిస్తున్నాయి.నగరంలో ప్రస్తుతం 400 గ్లోబల్ కేపబిలిటీ సెంటర్లు మూడు లక్షల మందికి పైగా వృత్తి నిపుణులకు ఉపాధి కల్పిస్తున్నాయి. తెలంగాణ ఐటి రంగం ఎగుమతులు సంవత్సరానికి దాదాపుగా 40 బిలియన్ డాలర్లకు చేరుకున్నాయి. తదుపరి దశ విస్తరణ కోసం ఏఐ సిటి, ఫ్యూచర్ సిటి, ఏఐకేపీఎంలను ఏర్పాటు చేస్తున్నాం. వీటి ద్వారా ఏఐ ఎకోసిస్టమ్‌ను మరింత బలోపేతం చేయడం, డిజిటల్ మౌలిక వసతులను మెరుగుపర్చడం, ఏఐ ఆధారిత ఆర్థిక వ్యవస్థకు అవసరమైన నిపుణులను తయారు చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామన్నారు. డిజిటల్ యుగంలో సిఎఫ్ఓల పాత్ర మరింత కీలకంగా మారిందని అన్నారు. కృత్రిమ మేధ, డేటా ఆధారిత రంగాల్లో పెట్టుబడులకు మార్గనిర్దేశం చేయడంలో వారి సేవలు మరింత ప్రాధాన్యతను సంతరించుకున్నాయని శ్రీధర్ బాబు వివరించారు. ఈ సదస్సులో మాజీ చీఫ్ విజిలెన్స్ కమిషనర్ కె.వి.చౌదరి, ప్రముఖ నిర్మాత, విజ్ఞానజ్యోతి ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్ మెంట్ అధ్యక్షుడు దగ్గుబాటి సురేశ్ బాబు, ఫిక్కి సిఎఫ్ ఓ కౌన్సిల్ ఛైర్మన్ రజనీష్ జైన్, కో ఛైర్మన్ సుబ్బయ్య కుమార్, విజ్ఞాన జ్యోతి సంస్థల సిఇఓ, మాజీ డిజిపి అనురాధ తదితరులు పాల్గొన్నారు.

# వచ్చే యేడాది నుండి వ్యవసాయ యాంత్రీకరణ సబ్సిడీ నిధులు

### రైతుల ఖాతాలోకి బదలీ చేసేలా విధివిధానాలు తయారుచేయాలి
### అధికారులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశాలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, మార్చి 7:** వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి వ్యవసాయ యాంత్రీకరణకు సంబంధించిన సబ్సిడీ నిధులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లోకి బదిలీ చేసే విధానాన్ని అమలు చేసే అవకాశాలను పరిశీలించి, అవసరమైన విధివిధానాలను రూపొందించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ అధికారులకు రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదేశించారు. శనివారం వ్యవసాయ శాఖ ఉన్నతాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో రానున్న ఖరీఫ్ సీజన్‌కు సంబంధించి తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై మంత్రి అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రస్తుతం వ్యవసాయ యాంత్రికరణలో భాగంగా రైతులు కొనుగోళ్లు చేసిన పనిముట్లకు 40 శాతం సబ్సిడీ నిధులను సదరు కంపెనీలకు అందించే పద్ధతి ఉంది అలా కాక,వచ్చే ఆర్థిక సంవత్సరం నుండి సబ్సిడీ నిధులను నేరుగా రైతుల ఖాతాలోకి బదిలీ చేసే అవకాశాలను పరిశీలించి అందుకు తగ్గ విధివిదానాలను తయారు చేయాలన్నారు. రాష్ట్రంలో రైతులకు సబ్సిడీపై అందించే పచ్చిరొట్ట విత్తనాలను వచ్చే ఏప్రిల్ నెలాఖరు సిద్దంగా ఉంచుకోవాలని అందుకు తగ్గ ఏర్పాట్లు తీసుకోవాలని అధికారులను మంత్రి ఆదేశించారు. అదేవిధంగా రాష్ట్రవ్యాప్తంగా ఉన్న రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేందుకు ప్రణాళిక రూపొందించాలని, ఇందుకు రెడ్కో సంస్థ సహకారం తీసుకోవాలని అధికారులకు సూచిం చారు. మొదట ప్రయోగాత్మకంగా జంగారెడ్డిపల్లి, జనంపేట రైతు వేదికలలో సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసి వాటి పనితీరును పరిశీలించిన తరువాత మొదటి దశలో రాష్ట్రంలోని 1600 రైతు వేదికలలో రెడ్కో ద్వారా సోలార్ ప్యానెల్స్ ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు. రానున్న ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే తెప్పించి నిల్వ ఉంచేందుకు ఇప్పటి నుంచే చర్యలు ప్రారంభించాలని మంత్రి అధికారులకు సూచించారు. ఎరువుల సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తిన కూడ ఇబ్బందులు తలెత్తకుండా రాష్ట్రానికి అవసరమైన ఎరువులను ముందుగానే సమకూర్చుకోవాలని తెలిపారు. ఇందుకోసం కేంద్ర ప్రభుత్వ అధికారులతో నిరంతరం సంప్రదింపులు కొనసాగించాలని సూచించారు.ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రంలో వరి, పత్తి, మక్క వంటి ప్రధాన పంటల సాగు విస్తృతంగా జరుగుతుందని మంత్రి పేర్కొన్నారు. ముఖ్యంగా మక్క పంటకు వరి లేదా పత్తి పంటలతో పోలిస్తే యూరియా అవసరం దాదాపు మూడింతలు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఖరీఫ్-2026 సీజన్‌కు రాష్ట్రానికి 11.50 లక్షల మెట్రిక్ టన్నుల యూరియా కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరినట్లు మంత్రి తెలిపారు.

# ఎప్‌సెట్‌కు 1.12 లక్షల దరఖాస్తులు

### ఇంజినీరింగ్‌కు 75,089.. అగ్రికల్చర్, ఫార్మసీకి 37,372
### ఎప్‌సెట్ కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రభుత్వ, ప్రైవేటు కాలేజీల్లో 2026-27 విద్యా సంవత్సరానికి ఇంజనీరింగ్ కోర్సుల్లో చేరేందుకు నిర్వహించే ఈఏపి(ఎప్) సెట్-2026కి సంబంధించి ఇప్పటి వరకు 1,12,587 దరఖా స్తులు వచ్చాయి. ఫిబ్రవరి 19 నుంచి ఆన్‌లైన్‌లో ఎప్ సెట్ దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైన విషయం తెలిసిందే. శనివారం సాయంత్రం వరకు మొత్తం 1,12,587 దరఖాస్తులు వచ్చినట్టు ఎప్ సెట్-2026 కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ కె విజయ్‌కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్‌కి 75,089 దరఖాస్తులు రాగా, అగ్రికల్చర్, ఫార్మసీకి 37372 దరఖాస్తులు వచ్చినట్టు తెలిపారు. రెండింటికి కలిపి 126 దరఖాస్తులు వచ్చాయన్నారు. ఫిబ్రవరి 14న నోటిఫికేషన్ జారీ చేయగా.. ఫిబ్రవరి 19 నుంచి దరఖాస్తులను ఆన్‌లైన్‌లో స్వీకరించడం ప్రారంభించారు. ఏప్రిల్ 4 వరకు ఎటువంటి అపరాధ రుసుం లేకుండా దరఖాస్తులను స్వీకరించనున్నారు. అపరాధ రుసుం రూ. 10వేలతో పరీక్షకు రెండు రోజుల ముందు వరకు అనగా.. మే 2 వరకు దరఖాస్తులను స్వీకరిం చనున్నారు. పరీక్ష ఫీజు ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 500 కాగా.. ఇతరులకు రూ. 900గా నిర్ణయించారు. రెండు పరీక్షలకు హాజ రయ్యే ఎస్సీ, ఎస్టీ, పీహెచ్ అభ్యర్థులకు రూ. 1000 కాగా, ఇతరులకు రూ. 1800గా నిర్ణయించారు. ఎటువంటి అపరాధ రుసుం లేకుండా ఏప్రిల్ 4 వరకు దరఖాస్తులను స్వీకరించనున్నారు. రూ. 250 అపరాధ రుసుంతో ఏప్రిల్ 10 వరకు, రూ. 500తో ఏప్రిల్ 15 వరకు, రూ. 2500తో ఏప్రిల్ 20 వరకు, రూ. 5000 అపరాధ రుసుంతో ఏప్రిల్ 24 వరకు స్వీకరించనుండగా.. అపరాధ రుసుం రూ. 10వేలతో మే 2 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను స్వీకరించనున్నారు. అగ్రికల్చర్ పరీక్షలను మే 4, 5 తేదిల్లో నిర్వహించనుండగా.. మే 9 నుంచి 11 వరకు ఇంజినీరింగ్ పరీక్షలను నిర్వ హించనున్నారు.

# స్వాతంత్ర్య యోధుడు ఎంఎస్ ఆచార్య విగ్రహావిష్కరణ

### పాల్గొన్న మంత్రులు పొన్నం ప్రభాకర్, శ్రీధర్‌బాబు



**హైదరాబాద్ (గచ్చిబౌలి), మార్చి 7, ప్రభాతవార్త:** శేరిలింగంపల్లి మండల పరిధి లోని గోపన్‌పల్లి జర్నలిస్టుకాలనీ ఫేజ్-3లో శనివారం ప్రముఖ స్వాతంత్ర్య సమర యోధుడు, జర్నలిస్టు ఎంఎస్.ఆచార్య విగ్రహావిష్కరణ ఘనంగా నిర్వహించారు. రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఐటి శాఖ మంత్రి డి.శ్రీధర్‌బాబు ముఖ్య అతిధులుగా హాజరై ఎంఎస్.ఆచార్య విగ్రహాన్ని ఆవిష్కరించి, పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టు రామ చంద్రమూర్తి, మాజీ సమాచార కమిషనర్ మాడభూషి శ్రీధర్, బిసి స్టడీ సర్కిల్ డైరెక్టర్ మామిడి హరికృష్ణ పాల్గొన్నారు. ఎంఎస్.ఆచార్య విగ్రహాన్ని అందంగా తీర్చిదిద్దిన శిల్పి ఉపేందర్‌ను మంత్రులు ఘనంగా సత్కరించారు. అనంతరం ఎంఎస్.ఆచార్య ప్రారంభించి 30 యేళ్ల క్రితం నిలిచిపోయిన జనధర్మ పత్రికను మంత్రుల చేతుల మీదుగా పునఃప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ జనధర్మ పత్రిక సంపాదకుడిగా పత్రిక నిర్వ హణలో ఎంఎస్ ఆచార్య స్ఫూర్తిప్రదాతగా నిలిచారని అన్నారు. ఎంఎస్ ఆచార్య వారసత్వాన్ని పుణికిపుచ్చుకొని ఆయన కుమారుడు మాడభూషి శ్రీధర్ అనేక రంగాల్లో ప్రావీణ్యత సాధించారని అనా న్నరు. ప్రజా సమస్యలను ఎలుగెత్తి చాటుతూ నిష్పాక్షికమైన వార్తలను ప్రజలకు జనధర్మ పత్రిక ద్వారా ఎంఎస్ ఆచార్య అందించారని మంత్రి గుర్తు చేసుకున్నారు.

# పెంచిన ఇంజినీరింగ్ ఫీజులపై భగ్గుమంటున్న విద్యార్థి సంఘాలు

### తగ్గించకపోతే ఉద్యమం తప్పదని హెచ్చరిక

**హైదరాబాద్, మార్చి 7, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజినీరింగ్ కాలేజీల్లో ట్యూషన్ ఫీజులను పెంచుతూ ప్రభుత్వం జిఓఎంఎస్ నంబర్ 6ను జారీ చేయగా.. పెంచిన ఫీజులపై విద్యార్థి సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నాయి. పెంచిన ఫీజులను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని సంఘాలు డిమాండ్ చేశాయి. ఫీజులను తగ్గిస్తూ ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే ఉద్య మం తప్పదని విద్యార్థి సంఘాల నేతలు హెచ్చరించారు. రాష్ట్రంలోని ప్రైవేట్ ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కళాశాలల్లో ఫీజులను భారీగా పెంచేందుకు ప్రభుత్వం అనుమతి ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ తెలిపింది. ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కళాశాలల్లో ఫీజులను లక్షల రూపాయల వరకు పెంచడం విద్యను సామాన్య విద్యార్థులకు దూరం చేసే చర్య అని సంఘం రాష్ట్ర అధ్యక్షులు రజనీకాంత్, రాష్ట్ర కార్యదర్శి టి నాగరాజు మండిపడ్డారు. సీఎస్ఈ కోర్సుకు అత్యధికంగా రూ.1.83 లక్షల వరకు ఫీజు నిర్ణయించడం, కొన్ని కళాశాలల్లో గతంతో పోలిస్తే రూ.45 వేల వరకు పెంచడం విద్యార్థులపై భారీ ఆర్థిక భారం మోపే నిర్ణయమన్నారు. ఉన్నత విద్యారంగంలో ఇంజినీరింగ్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్ కోర్సుల ఫీజులను పెంచేందుకు ప్రభుత్వం నిర్ణయం చేయడం సరికాదని అఖిల భారత విద్యార్థి సమాఖ్య(ఏఐఎస్ఎఫ్) తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ విమర్శించింది. ఫీజులు పెంచడంపై ఉన్న శ్రద్ధ ప్రైవేట్ కళాశాలల్లో నాణ్యత ప్రమాణాలు అమలుపై లేదని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మణికంఠరెడ్డి, రాష్ట్ర కార్యదర్శి పుట్టా లక్ష్మణ్ విమర్శించారు. ప్రైవేట్ ఇంజి నీరింగ్, ఫార్మా కళాశాలలలో ఫీజుల పెంపును ప్రభుత్వం ఉపసం హరించుకోవాలని అఖిల భారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది.

08-03Pg5exHMNWJQE.qxd:08-03Pg5exHMNWJQE.qxd 1/1/02 6:02 AM Page 1



## విజయవాడ బస్టాండ్ నుంచి భవాని ఐలాండ్‌కు రోప్ వే ప్రాజెక్ట్

### పిపిపి పద్ధతిలో నిర్మించేందుకు ఎజిఐసిఎల్ టెండర్లు

**రాజంపేట, మార్చి 7 ప్రభాతవార్త:** విజయవాడ కనకదుర్గమ్మ ఆలయంలో మూడు రోజులపాటు జరుగుతున్న కుంభాభిషేకం నేపథ్యంలో భక్తులకు, పర్యాటకులకు శుభవార్త. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో కాలంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టాలని భావిస్తున్న విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, భవాని ఐలాండ్ రోప్ వే ప్రాజెక్టుకును పిపిపి పద్ధతిలో నిర్మించేందుకు నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు శుక్రవారం ఏపీ గ్రోత్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ (ఎజిఐసిఎల్) సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డిపిఆర్) రూపొందించేందుకు టెండర్లను పిలిచింది. విజయవాడ ఆర్టీసీ బస్టాండ్ నుంచి భవాని ఐలాండ్ కు కనకదుర్గమ్మ ఆలయాన్ని కలుపుతూ నిర్మిస్తారు. అలాగే పున్నమి ఘాట్ వరకు ఈ రోప్ వే ప్రాజెక్టు చేపడతారు. సుమారు అయిదు కిలోమీటర్ల దూరం రోప్ వే నిర్మించేందుకు ప్రభుత్వం టెండర్ల ప్రక్రియ ప్రారంభించింది. డిపిఆర్ రూపొందించేందుకు ఆర్ఎఫ్పి టెండర్లు జారీ అయ్యాయి. ఈ టెండర్లో పాల్గొనేందుకు ఈనెల 14 చివరి గడువుగా నిర్ణయించారు. ఈనెల 18న ఈ టెండర్లకు సంబంధించి టెక్నికల్ బిడ్ ను ఓపెన్ చేసి ఖరారు చేస్తారు.

## తిరుమలలో కేక్ కట్ చేయరాదని తెలియదు

### - తనూజ తప్పిదం ఏమీ లేదంటూ దువ్వాడ వివరణ

**తిరుమల,మార్చి 7 ప్రభాతవార్తప్రతినిధి :** తిరుమల పుణ్యక్షేత్రంలో పుట్టినరోజు వేడుకలు జరుపుకోరాదని, కేకకట్ చేయడం నిషేధమని మాకు తెలియదని, ఎగ్‌లెస్ కేక్ కట్‌చేశామని వైసిపి ఎంఎల్‌సి దువ్వాడ శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. ఇందులో తనూజ ప్రమేయం ఏమీ లేదని,, మాధునే ఎగ్‌లెస్ కేక్ కట్‌చేసిందని తెలిపారు. తిరుమలలో పుట్టినరోజు జరుపుకుని కేక్‌కట్ చేయడం వివాదాస్పదంగా మారడం, సామాజిక మాధ్యమాల్లో వీడియో వైరల్ కావడంతో టిటిడి అధికారులు పోలీసు కేసు నమోదు చేయించిన విషయం విదితమే. దీనిపై సామాజిక మాధ్యమంలో దువ్వాడ శ్రీనివాస్ కూడా వివరణ ఇచ్చారు. తిరుమలక్షేత్రంలో దివ్వెల మాధురి, తనూజ కేక్ కట్ చేయడం తప్పిదమైతే మాపై చర్యలు తీసుకోవచ్చని తెలిపారు. అంతేగాక ఈ ఘటనలో తనూజ ప్రమేయం లేదని కూడా వివరణ ఇచ్చారు. ఆలయ నియమాలకు వ్యతిరేకంగా ఇలాంటి చర్యలు చేయడం సరికాదని విమర్శలు వెల్లువెత్తాయి.

## విజయవాడ ప్రభుత్వాస్పత్రి ఎదుట సిపిఎం ధర్నా

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వాసుపత్రులను మెరుగుపరచాలని కోరుతూ శనివారం సిపిఎం విజయవాడ పశ్చిమ నగర కమిటీ ఆధ్వర్యంలో విజయవాడ ప్రభుత్వాసుపత్రి వద్ద నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ విజయవాడ ప్రభుత్వ అస్పత్రిలో వెంటిలేటర్స్ 135 ఉండగా 42 మాత్రమే పని చేస్తున్నాయని తెలిపారు. సెంట్రల్ ఆక్సిజన్ లీకేజీ, ఆపరేషన్ థియేటర్, ఐసియులలో ఎసి లు లేవు అని, ఉన్న చోట్ల ఎసి లు పనిచేయడం లేదు అని వెల్లడించారు. అత్యవసర టెక్నీషియన్ల కొరత ఉందని చెప్పారు. ఎఫ్ఎన్ఒ, ఎంఎన్ఒ లు 80 మంది అవసరం ఉండగా చాలా కొద్దిమంది మాత్రమే ఉన్నారని, వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## మూడేళ్ల చిన్నారి పట్ల టీచర్ దాష్టీకం

**విజయవాడ, మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** మూడేళ్ళ చిన్నారి పట్ల ఓ టీచర్ దాష్టీకంగా వ్యవహరించింది. పసితనం కుడా చూడకుండా యాసిడ్ పోసింది. ఆ పై అదో ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నం చేసింది. విజయవాడ విద్యాధరపురంలో దారుణం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్ళితే విద్యాధరపురంలో మూడేళ్ళ బాలికను ఆమె తల్లిదండ్రులు ప్లే స్కూల్ తరహా పాఠశాలకు పంపిస్తున్నారు. ఈ క్రమంలో ఉదయం స్కూల్ టీచర్ ఫోన్ చేసి మీబాత్‌రూంలో పడిపోయిందని బాలిక తల్లికి చెప్పింది. ఆమె హుటాహుటిన అక్కడికి చేరుకునే లోపలే బాలికను .ఆస్పత్రిలో చేర్పించారు. అక్కడి వెళ్ళిన తరువాత వాస్తవం వెలుగులోకి వచ్చింది. దాంతో బాలిక తల్లిదండ్రులు పాఠశాల యాజమాన్యంపై తిరగబడగా వైద్య ఖర్చు చెల్లించి తప్పుకున్నారు. అయితే బాలిక కోలుకోవాలంటే అవి సరిపోవు. దాంతో తల్లిదండ్రులు యాజమాన్యాన్ని నిలదీయడంతో టీచరదే బాధ్యతని వారితో వాగ్వాదానికి దిగారు. దీంతో బాలిక తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు.



## ఇసిజి పరీక్షలకు ప్రత్యేక గది

### - మెరుగైన వైద్యసేవలందించాలి

### - తిరుమల అశ్వినీలో జెఇఒ డాక్టర్ శరత్

**తిరుమల,మార్చి 7 ప్రభాతవార్తప్రతినిధి :** శ్రీవారి దర్శనార్థం విచ్చేస్తున్న యాత్రికులకు, స్థానికులకు, టిటిడి ఉద్యోగులకు మెరుగైన వైద్య సేవలందించే దిశగా అశ్వినీ ఆస్పత్రి వైద్యులు కృషి చేయాలని టిటిడి జెఇఒ డాక్టర్ ఎ.శరత్ సూచించారు. ఆసుపత్రిలో ఇసిజి పరీక్షలు చేయించుకునే రోగుల కోసం ప్రత్యేక గదిని ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జిఎన్‌సి టేల్‌గేట్ వద్ద భక్తుల కోసం ప్రథమ చికిత్సా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని తెలిపారు. రోగుల నమోదు వివరాలను కేస్ షీట్‌లో వ్యాధి నిర్ధారణను స్పష్టంగా నమోదు చేయాలని వైద్య సిబ్బందికి సూచించారు. శనివారం ఉదయం తిరుమలలోని టిటిడి అశ్వినీ ఆస్పత్రిని జెఇఒ డాక్టర్ ఎ.శరత్ తనిఖీ చేశారు. అశ్విని ఆసుపత్రిలో వైద్యసేవలు, డిస్పెన్సరీల్లో సేవలను ఆయన తనిఖీ చేశారు. వైద్య సేవల నిర్వహణ, భక్తులకు అందుతున్న సౌకర్యాలపై సమీక్ష నిర్వహించి పలు కీలక సూచనలు చేశారు. ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలను భక్తులకు స్పష్టంగా తెలియజేసేలా తగిన సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. రక్తదానానికి సంబంధించిన వివరాలను ఒపి నమోదు రిజిస్టర్‌లో కాకుండా ప్రత్యేక రిజిస్టర్‌లో నమోదు చేయాలని వైద్యులకు సూచించారు. భక్తులకు నిరంతర వైద్య సేవలు అందించేందుకు పిఎసి 5 ఉచిత డిస్పెన్సరీలో ఒక వైద్యుడిని నియమించాలని డాక్టర్ శరత్ ఆదేశించారు. సిఎంఒ డాక్టర్ కుసుమ కుమారి, అశ్విని ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సుబ్బారెడ్డి, అధి కారులు, వైద్యులు పాల్గొన్నారు.

## విద్యతోనే కీలక సమయాల్లో సాహసోపేత నిర్ణయాలు

### - గౌరవ డాక్టరేట్ అందుకున్న శాస్త్రవేత్త శశికళ సిన్హా



**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** మహిళ జీవితంలో విద్య ఎంతో కీలక పాత్ర పోషిస్తుందని, విద్య వల్లే తాను ప్రపంచాన్ని విస్తృతంగా చూడగలిగానని డిఆర్‌డిఒ విశ్రాంత శాస్త్రవేత్త శశికళ సిన్హా తెలిపారు. జీవితంలో కీలక సమయాల్లో ధైర్యంగా నిర్ణయాలు తీసుకునే శక్తి లభించిందని అభిప్రాయం వెల్లడించారు. తిరుపతి పద్మావతి మహిళ విశ్వవిద్యాలయం 22వ స్నాతకోత్సవంలో గౌరవడాక్టరేట్ అందుకున్న ఆమె మాట్లాడారు. ఇంటి వద్ద పిల్లలకు విలువలు నేర్పే తల్లిగా, తరగతి గదుల్లో భవిష్యత్తును నిర్మించే ఉపాధ్యాయురాలిగా, సమాజపు అంచనాలను దాటుకుని పెద్ద కలలు కనడానికి ధైర్యం ఉండాలని అన్నారు. ఈ అంశంలో మహిళలు ఇంకా సవాళ్లను ఎదుర్కొంటున్నారని, మహిళలు తమ అభిప్రాయాలను ధైర్యంగా వ్యక్తపరచాలని ఆమె తెలిపారు. ప్రపంచంలో ఇంకా మహిళలపై వివక్ష కొనసాగుతోందని, అనేక సందర్భాల్లో మహిళలు పురుషుల కంటే రెండింతలు కష్టపడాల్సి వస్తుందని ఆమె అన్నారు. అయినప్పటికీ ప్రతి మహిళ పుట్టుకతోనే ఆలోచించే, కలలు కనే, సృష్టించే నాయకత్వం వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని పేర్కొన్నారు. పట్టుదలతో ముందుకు సాగి తన లక్ష్యాలను సాధించగలిగానని ఆమె విశ్వాసం వెలిబుచ్చారు. విద్యార్థులు ఎప్పటికప్పుడు తమకు తాము లక్ష్యాలను నిర్దేశించుకోవాలని సూచించారు. ప్రతి వ్యక్తి తనకు అన్ని తెలుసు అని అనుకునే క్షణం నుంచే తన అభివృద్ధి ఆగిపోతుందని, నేర్చుకోవడం అలవాటుగా మారాలన్నారు. పుస్తకాలలో నేర్చుకోలేని అనేక విషయాలను జీవితం నేర్పుతుందని సిన్హా తెలిపారు. క్యాంపస్‌ను విడిచిపోతున్న విద్యార్థులు కేవలం ఒక సర్టిఫికెట్ మాత్రమే కాకుండా విలువలు, అనుభవాలు, సంబంధాలు , బాధ్యతలను కూడా తీసుకెళ్తున్నారని ఆమ అభిప్రాయం వ్యక్తం చేశారు.

## మూడోరోజు సునీల్ నాయక్ విచారణ

### విచారించిన ఎస్పీ దామోదర్ బృందం

### ముందే సిద్ధం చేసిన ప్రశ్నావళితో 7 గంటలపాటు విచారణ

### కేసుకు సంబంధించి ముఖ్య సమాచారం రాబట్టే ప్రయత్నం

**గుంటూరు మార్చి 7 ప్రభాత వార్త ప్రతినిధి :** గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రఘురామ కృష్ణం రాజు దాఖలు చేసిన కస్టోడియల్ టార్చర్ కేసులో మూడోరోజు విచారణకు ఐపీఎస్ అధికారి సునీల్ నాయక్ హాజరయ్యారు. గుంటూరు సీసీఎస్ పోలీసు స్టేషన్ లో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు దర్యాప్తు అధికారి దామోదర్ నేతృత్వంలోని పోలీసు బృందం విచారణ చేపట్టారు. ముందే సిద్ధం చేసిన ప్రశ్నావళితో సునీల్ నుండి సమాధానాలు రాబట్టే ప్రయత్నం చేశారు. గత రెండు రోజులగా రఘురామ పై కేసు నమోదు, బిహార్ క్యాడర్ నుంచి ఏపీకి డిప్యుటేషన్ కు రావడం పై ఎవరు సహకరించారు , కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే తిరిగి బీహార్ కు ఎందుకు వెళ్లారు వంటి ప్రశ్నలు సంధించిన పోలీసులు మూడో రోజు రఘురామ ను గుంటూరు సిఐడి కార్యాలయానికి తీసుకువచ్చిన రాత్రి ఏమైంది, అనధికార వ్యక్తులను లోపలికి ఎలా అనుమతించారు వంటి ప్రశ్నలు వేసినట్లు పోలీసు వర్గాలు చెబుతున్నాయి. అయితే సిట్ బృందం అడిగే ప్రశ్నలకు ఆయన పొడి పొడిగా సమాధానాలు ఇస్తున్నట్లు సమాచారం. సునీల్ ను ఈ నెల 9 వ తేదీ వరకు హై కోర్టు ఆదేశాల మేరకు విచారించనున్నారు. సునీల్ విచారణ తీవ్ర ఉత్కంఠ రేపుతోంది.

## చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారంపై డిసిఎం పవన్ హర్షం

**విజయవాడ.మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గద్దర్ ఫిల్మ్ అవార్డులను(2025) ప్రకటించింది. ఈ అవార్డుల్లో అత్యున్నతమైన ఎన్టీఆర్ జాతీయ పురస్కారం మెగాస్టార్ చిరంజీవి ప్రకటించారు. చిరంజీవికి ఎన్టీఆర్ జాతీయ పురస్కారం రావడంపై జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆనందం వ్యక్తం చేశారు. చిరంజీవికి అభినందనలు తెలియజేశారు. తెలుగు సినీ పరిశ్రమలో చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకమని డిప్యూటీ సీఎం పవన్ పేర్కొన్నారు. అన్నయ్య, అగ్రశ్రేణి కథానాయకులు చిరంజీవికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ జాతీయ పురస్కారాన్ని ప్రకటించడం సంతోషాన్ని కలిగించింది. ఈ సందర్భంగా చిరంజీవికి హృదయపూర్వక అభినందనలు. తెలుగు సినీ పరిశ్రమలో అన్నయ్య చిరంజీవి ప్రస్థానం ప్రతి ఒక్కరికీ స్ఫూర్తిదాయకం అని పేర్కొన్నారు. పైడి జైరాజ్ అవార్డుకు కమల్ హాసన్, బి.ఎన్. రెడ్డి అవార్డుకు సింగీతం శ్రీనివాస రావు, నాగిరెడ్డిచక్రపాణి అవార్డుకు అశ్వినీ దత్, రఘుపతి వెంకయ్య అవార్డుకు రమేష్ ప్రసాద్, కాంతారావు అవార్డుకు ఆర్. నారాయణమూర్తి, సి. నారాయణరెడ్డి (సినారె) అవార్డుకు సుద్దాల అశోక్ తేజ, అక్కినేని నాగేశ్వరరావు (ఏఎన్ఆర్) అవార్డుకు జయసుధ ఎంపికయ్యారు. వీరందరికీ పవన్ అభినందనలు తెలియజేశారు. తెలుగు చిత్ర పరిశ్రమకు వారు అందించిన సేవలు విలువైనవన్నారు. గద్దర్ పురస్కారాలకు ఎంపికైనవారికి డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అభినందనలు తెలియజేశారు.

## ప్రభుత్వం అసెంబ్లీలో కాకి లెక్కలు చెబుతోంది: వైసిపి ఎమ్మెల్యే తాటిపర్తి

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** అసెంబ్లీలో కూటమి ప్రభుత్వం వాస్తవ విరుద్ధమైన కాకి లెక్కలు చెబుతూ కాలయాపన చేస్తోందని వైసీపీ ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ మండిపడ్డారు. వైసీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ... ఎన్నికల సమయంలో ఇచ్చిన ఖిసూపర్ సిక్స్‌ఖి హామీలను అమలు చేయమంటే, కూటమి నేతలు సూపర్ స్కామ్‌లకు పాల్పడుతున్నారని ఆరోపించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై కాగ్ నివేదిక ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టిందని పేర్కొన్నారు. అసెంబ్లీలో అధికార పార్టీ సభ్యులు మత విద్వేషాలను రెచ్చగొట్టేలా మాట్లాడటం దురదృష్టకరమని, అటు మండలి చైర్మన్‌ను మతం పేరుతో అవమానించడం అత్యంత హేయమైన చర్య అని ధ్వజమెత్తారు. లడ్డూ ప్రసాదంపై చర్చ జరిగితే తమ తప్పులు బయటపడతాయనే భయంతోనే ప్రభుత్వం విష ప్రచారం చేస్తోందని విమర్శించారు. తిరుమల పవిత్రతను రాజకీయాల కోసం వాడుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జాబ్ క్యాలెండర్ గురించి అడిగితే మంత్రి లోకేశ్ కేవలం తేదీలు మారుస్తూ యువతను వంచిస్తున్నారని, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలను తుంగలో తొక్కారని విమర్శించారు.

## వైభవోపేతంగా ప్రసన్న వెంకటేశ్వర స్వామి చక్రస్నానం

### - ముఖ్య అతిథులుగా పాల్గొన్న వేమిరెడ్డి దంపతులు - ఆధ్యాత్మిక శోభతో పులకించిన కొండ బిట్రగుంట

**బిట్రగుంట (నెల్లూరు), మార్చి 7, ప్రభాతవార్త :** కలియుగ దైవం శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి చక్రస్నాన ఉభయం స్వామివారి అనుగ్రహంతోనే సాధ్యమైందని నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి , కోవూరు ఎమ్మెల్యే శ్రీమతి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి దంపతులు అన్నారు. కొండ బిట్రగుంట శ్రీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాల్లో చివరి రోజు శనివారం ఉదయం స్వామివారికి అంగరంగ వైభవంగా స్నపన తిరుమంజనం, చక్రస్నానం జరిగాయి. ముందుగా స్వామి వారి కోనేరు వద్దకు చేరుకున్న వేమిరెడ్డి దంపతులకు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణా రెడ్డి, ఆలయ అర్చకులు స్వాగతం పలికారు. అనంతరం వేమిరెడ్డి దంపతులు అర్చకులతో కలిసి చక్రతాళ్వారుకు కోనేరులో చక్ర స్నానం చేశారు. గోవింద నామ స్మరణల మధ్య కోనేరు ప్రాంగనం మార్మోగిపోయింది. అనంతరం కొండపై స్వామివార్లను వేమిరెడ్డి దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అర్చకులు వేదాశీర్వాదం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వెంకటేశ్వర స్వామి వార్లకు చక్ర స్నానం మా చేతులమీదుగా నిర్వహించడం అదృష్టమన్నారు. ఇక ప్రతి బ్రహ్మోత్సవాల్లో చక్ర స్నానం ఉభయం తాము నిర్వహిస్తామన్నారు. చోళుల కాలం నాటి కోనేరును బాగు చేసి నిర్మించడం గొప్ప వరమని చెప్పారు. ఇది మాకు స్వామి వారి అనుగ్రహమని చెప్పారు. ప్రసన్న వెంకటేశ్వర స్వామి వారి ఆశీస్సులతో రాష్ట్రం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో ఆలయ ధర్మకర్తలిమండలి చైర్మన్ శ్రీరామ్ మాల్యాద్రి, ఈఓ ఆరవ. రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## లస్కర్లకు రోజువారి వేతనాల పెంపు

**విజయవాడ, మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. జలవనరుల శాఖలో అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్న లస్కర్లకు శుభవార్త చెప్పింది. వారి రోజువారీ వేతనాలను గణనీయంగా పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ నిర్ణయంతో వారి వేతనం రూ. 350 నుంచి రూ. 550కి పెరగనుంది. లస్కర్లు చాలాకాలంగా తమ వేతనాలు పెంచాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. వారి వినతిని పరిగణనలోకి తీసుకున్న ప్రభుత్వం, వేతనాల పెంపు ప్రతిపాదనలకు ఆమోదం తెలిపింది. ఈ మేరకు జలవనరుల శాఖ పరిధిలోని సీఏడీఏ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేసింది. పెంచిన వేతనాలను తక్షణమే అమలు చేయాలని ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జి. సాయిప్రసాద్ స్పష్టం చేశారు. ఈ వేతనాల పెంపుతో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులకు ప్రోత్సాహం అందించడంతో పాటు వారి జీవన ప్రమాణాలను మెరుగుపరచాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వ ఆదేశాలను వెంటనే అమలు చేయడానికి అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## తప్పుడు లెక్కలు తప్పించి, చంద్రబాబు చేసిందేమీ లేదు : మాజీ మంత్రి పేర్నినాని

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీ సీఎం చంద్రబాబు రాష్ట్ర ప్రజలకు గత 20 నెలల పాలనలో, తప్పుడు లెక్కలు చెప్పడం తప్పించి, చేసిందేమీ లేదని మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీలో ప్రభుత్వం ప్రవేశపెట్టిన గణాంకాలు, బడ్జెట్ వివరాలపై పేర్ని నాని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యమంత్రి చంద్రబాబు సభ సాక్షిగా అప్పుల విషయంలో తప్పుడు లెక్కలు చెప్పారని ఆయన ఆరోపించారు. గతేడాది సుమారు రూ. 1.03 లక్షల కోట్ల అప్పు చేసిన ప్రభుత్వం, ఈ ఏడాది రూ. 97 వేల కోట్లు తీసుకుంటామని బడ్జెట్‌లో పేర్కొన్నప్పటికీ, కార్పొరేషన్ల ద్వారా పొందుతున్న రుణాలను మాత్రం దాచిపెడుతోందని విమర్శించారు. కేవలం రెండు నెలల్లోనే రూ. 57 వేల కోట్ల ఆదాయం వస్తుందని ప్రభుత్వం చెప్పడం వాస్తవానికి విరుద్ధమని, రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని మండి పడ్డారు. ముఖ్యమంత్రి నివసిస్తున్న కరకట్ట నివాసం యాజమాన్యంపై ప్రభుత్వం స్పష్టత నివ్వాలని నాని డిమాండ్ చేశారు. అది లింగమనేని రమేష్ దా? సీఆర్డీయేదా? లేక చంద్రబాబుదా? అన్నది వెల్లడించాలని ప్రశ్నించారు.

# తిరుమల సమాచారం

## ఆధ్యాత్మికనగరంలో హరినామసంకీర్తన



**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** ఆధ్యాత్మిక నగరం, శ్రీవారు కొలువైన తిరుపతిలో శనివారం ఉదయం పురవీధులు గోవింద నామాలతో మార్మోగుతున్నాయి. తిరుపతి క్షేత్రంలో అడుగడుగునా భక్తి భావం పెంపొందించాలన్న సంకల్పంతో స్థానిక భజన మండలి కళాకారులు,రాయలసీమ రంగస్థలం కళాకారులు శ్రీవారికి ఎంతో ఇష్టమైన శనివారం రోజున నగర సంకీర్తన చేస్తున్నారు. వందమందికి పైగా భజన మండలి కళాకారులు ప్రతి శనివారం ఉదయం ఐదు గంటలకి సాంప్రదాయ దుస్తులు ధరించి, నుదుటిన తిరునామంతో భజనలు చేస్తున్నారు. యాత్రికులేగాక నగరవాసులు ఆధ్యాత్మికభావనతో నామసంకీర్తన చేస్తున్నారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.

## గోవిందుని సన్నిధిలో శ్రీరామనవమి ఆస్థానం



**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** త్రేతాయుగంలో సాక్షాత్తు శ్రీరామచంద్రమూర్తి కలియుగంలో శ్రీవేంకటేశ్వరునిగా ఆవిర్భవించారనే పురాణగ్రంథాల ఆధారంగా తిరుమలలో శ్రీరామనవమి ఆస్థానం శాస్త్రోక్తంగా జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. తెలుగు నూతన సంవత్సరం ఉగాది పర్వదినం తరువాత సరిగ్గా వారంరోజులకు శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది. ఇదే సాంప్రదాయాన్ని తిరుమల తిరుపతి దేవస్థానం పాటిస్తూ 26వతేదీ గురువారం వెంకన్న ఆలయంలో శ్రీరామనవమి ఆస్థానం, 27న శుక్రవారం శ్రీరామ పట్టాభిషేకం మహోత్సవాలు వేడుకగా నిర్వహించనున్నారు. రంగనాయకుల మండపంలో శ్రీసీతాలక్ష్మణ ఆంజనేయ సమేత శ్రీరామచంద్రమూర్తి ఉత్సవర్లకు స్నపన తిరుమంజనం జరిపిస్తారు. శ్రీరామనవమిపర్వదినాన హనుమంతవాహనసేవ తిరుమలలో వైభవంగా జరగనుంది. ఆ తరువాత 26వతేదీ రాత్రి 9గంటల నుంచి 10గంటలవరకు బంగారువాకిలిలో శ్రీరామనవమి ఆస్థానం జరుగుతుంది.

## చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదం : షర్మిల

**విజయవాడ.మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** చంద్రబాబు పాపులేషన్ పాలసీ హాస్యాస్పదమని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల వ్యాఖ్యానించారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు జనాభా నియంత్రణ ఎత్తివేత, ఎక్కువ మంది పిల్లలను కనడంపై అసెంబ్లీలో చేసిన ప్రకటన పట్ల ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల "ఎక్స్" వేదికగా వ్యంగ్యంగా స్పందించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న యువతకు సరైన ఉపాధి అవకాశాలు లేక ఇబ్బంది పడుతుంటే, ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనమని చెప్పడం ఎంతవరకు సమంజసమని ఆమె ప్రశ్నించారు. ఉన్న బిడ్డలకే దిక్కులేదు... ఇప్పుడు ముగ్గురు పిల్లలను కనాలా? మీరిచ్చే బోడి 25 వేల కోసం మూడో బిడ్డను కనమంటారా? ఉద్యోగాలు లేక నిరుద్యోగులు ఆటోలు తోలుకుంటూ, ట్యాక్సీ డ్రైవర్లుగా బ్రతుకుతున్నారు. రాష్ట్రంలో మీరిచ్చిన హామీలు అమలు కాలేదు. మీరు, జగన్ గారు కలిసి రాష్ట్రాన్ని 12 లక్షల కోట్ల అప్పుల కుప్ప చేశారు. సంక్షేమ పథకాలకు నిధులు లేవు. ఉద్యోగుల జీతాలు ఇచ్చే పరిస్థితి లేదు. ఆరోగ్య శ్రీ పథకానికి 3 వేల కోట్లు, ఫీజు రీయింబర్స్ పథకానికి 6 వేల కోట్లు బకాయిలు పెట్టారు. కూటమి ప్రభుత్వం రెండేళ్ల కాలంలో 15 వేల కోట్ల విద్యుత్ చార్జీల భారం మోపారు. మాఫియాలు చేసుకుంటూ, రాష్ట్రాన్ని దోచుకుంటూ... బిడ్డలను కనమని చెబితే ఎలా చంద్రబాబు గారూ?" అంటూ షర్మిల ధ్వజమెత్తారు.

## పేదల ప్రాణాలు నిలుపుతున్న ఎస్వీ ప్రాణదానట్రస్ట్

**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** ధార్మికసంస్థ టిటిడి నడుపుతున్న ట్రస్ట్‌లలో ఎస్వీ ప్రాణదానట్రస్ట్ ప్రధానం. ఈ ట్రస్ట్ ద్వారా దాతల విరాళాలతో పేదలప్రాణాలను నిలబెడుతున్న ఈ ప్రాణదాన ట్రస్ట్ టిటిడి నిర్వహిస్తోంది. స్విమ్స్ ఆధ్వర్యంలో ప్రాణదానం ట్రస్ట్ పేద వర్గాల ప్రాణాలకు వరంగా నిలుస్తోంది. రాయలసీమ జిల్లాలలో గుండె, మూత్రపిండాలు, క్యాన్సర్, న్యూరో సంబంధిత ప్రాణాంతక వ్యాధుల బారిన పడిన ఆర్థికంగా వెనుకబడిన ప్రజలకు ఖరీదైన వైద్య చికిత్సలను ఉచితంగా అందించాలనే సంకల్పంతో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 2001 అక్టోబర్ 01న ఈ ట్రస్ట్‌ను ప్రారంభించారు. దీర్ఘకాలిక మూత్రపిండాల వైఫల్యం, హీమోఫిలియా, థలసేమియా, క్యాన్సర్, గుండె జబ్బులు, నాడీ సంబంధిత వ్యాధులు, అటాక్సియా, కొరియా, హెమిబాలిస్మస్, అఫాసియా వంటి న్యూరోలాజికల్ తదితర వ్యాధులతో బాధపడుతున్న పేద రోగులకు ఉపశమనం కలిగేలా ప్రణాళికాబద్ధ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. పేద రోగులకు వైద్య ఖర్చులు, శస్త్రచికిత్సలు, కృత్రిమ అవయవాలు, ఇంప్లాంట్లు, బ్లడ్ బ్యాంక్ లాంటి వైద్య సేవలను ఎలాంటి వివక్ష లేకుండా అందిస్తున్నారు. పేద రోగులకు వైద్య సేవలు అందించేందుకు ఎస్వీ ప్రాణదాన ట్రస్ట్ నుండి వివిధ దశల్లో నిధులను పెంచుతూ వచ్చారు .

దారిద్ర్య రేఖకు దిగువనున్న రోగులను ఎస్వీ ప్రాణదాన ఎంపిక కమిటీ పరిశీలించి ఉచిత చికిత్సకు ఎంపిక చేస్తుంది. సంబంధిత వైద్యుడు ప్రాథమిక పరీక్ష నిర్వహిస్తారు.

ఆరోగ్య కార్డులు, అధికార రికార్డులు పరిశీలిస్తారు. చికిత్స ఖర్చు అంచనా వేసి ఆమోదం పొందిన తర్వాత వైద్య సేవలు అందిస్తారు. స్విమ్స్ డైరెక్టర్ ద్వారా పంపిన కేసులను డాక్టర్ ఎన్.టి.ఆర్. వైద్య సేవా ట్రస్ట్ పోర్టల్‌లో తనిఖీ చేసి నమోదు చేస్తారు. అత్యవసర కేసుల్లో తక్షణ ధృవీకరణతో చికిత్స అందిస్తారు.

## మాజీమంత్రి కారుమూరి, కుటుంబ సభ్యుల ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వు - లిక్కర్ కుంభకోణం కేసు

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** లిక్కరు స్కామ్‌లో మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్, కోడలు వల్లూరు కీర్తి ముందస్తుబెయిల్‌పై తీర్పు రిజర్వు హైకోర్ట రిజర్వు చేసింది. ముందస్తు బెయిల్ పిటిషన్‌పై విచారణ హైకోర్టు చేపట్టింది. మద్యం రవాణాకు సంబంధించిన సబ్ కాంట్రాక్ట్ మాజీమంత్రి కారుమూరి నాగేశ్వరరావు కుమారుడు సునీల్ కార్యాలయంలో జరిగినట్లు సీఐడీ హైకోర్టుకు తెలిపింది. వచ్చిన లాభాల్లో 85 శాతం సొమ్ము సునీల్, ఆయన భార్య ఖాతాల్లోకి వెళ్లినట్లు న్యాయవాది సిద్ధార్థ అగర్వాల్ న్యాయస్థానంలో వాదనలు వినిపించారు. సునీల్ భార్య కీర్తి బ్యాంక్ ఖాతాలో రూ.9.4 కోట్లు వచ్చి చేరినట్లు గుర్తించామన్నారు. ఎప్పుడు, ఎంత సొమ్ము వారి ఖాతాలకు చేరిందో ఆధారాలు లభించాయన్నారు. పిటిషనర్లను కస్టడీలోకి తీసుకొని విచారించాల్సి ఉన్నందున ముందస్తు బెయిల్ పిటిషన్ కొట్టేయాలని సిట్ కోరింది. ఇరువైపులా వాదనలు విన్న న్యాయస్థానం ఈ నెల 18న నిర్ణయం వెల్లడిస్తామని తెలిపింది. డిపోల నుంచి ప్రభుత్వ దుకాణాలకు మద్యం రవాణా చేసే ప్రధాన కాంట్రాక్ట్‌ను సిగ్మా సంస్థలకు అప్పగించడంలోనే అక్రమాలు చోటు చేసుకున్నాయని న్యాయవాది సిద్ధార్థ అగర్వాల్ వాదనలు వినిపించారు. సిగ్మా సంస్థకు కాంట్రాక్ట్ దక్కేలా నిబంధనలను రూపొందించారని తెలిపారు. సిగ్మా సంస్థ నుంచి వైఎస్సార్సీపీ నేతలు, వారి కుటుంబ సభ్యులు సబ్ కాంట్రాక్ట్ పొందారన్నారు. ఒప్పంద కాలం ఏడాదయితే దానిని మరో రెండేళ్లు పొడిగించుకున్నారు. డిపోల నుంచి దుకాణాలకు మద్యం రవాణా కాంట్రాక్టుల్లో రూ.200 కోట్లకు పైగా ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లినట్లు విజిలెన్స్ నివేదిక ఇచ్చిందని గుర్తుచేశారు. సీఐడీ తరఫు న్యాయవాది సిద్ధార్థ అగర్వాల్ హైకోర్టుకు తెలిపారు. బెయిలు కోసం దిగువ కోర్టును ఆశ్రయించకుండా నేరుగా హైకోర్టుకు రావడం సరికాదన్నారు. ముందస్తు బెయిలు పిటిషన్లను కొట్టేయండి అని కోర్టును కోరారు. ఇరువైపు న్యాయవాదుల వాదనలు ముగియడంతో ముందస్తు బెయిలు కోసం వైఎస్సార్సీపీ మాజీ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు, ఆయన కుమారుడు సునీల్, కోడలు వల్లూరు కీర్తి దాఖలు చేసిన పిటిషన్‌పై కోర్టు తీర్పు రిజర్వు అయ్యింది.

## బాలల భద్రత.. సమాజ బాధ్యత!

### కేంద్ర మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్




**గుంటూరు మార్చి 7 ప్రభాత వార్త ప్రతినిధి :** బాలల హక్కుల పరిరక్షణ, బాలల పై జరిగే నేరాల నివారణపై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో కేంద్ర సహాయ మంత్రి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాలల భద్రత, చట్టాల అవగాహన పై డా. పెమ్మసాని మాట్లాడుతూ బాల బాలికల పై జరిగే నేరాల విషయంలో అవగాహన పెంచడం అత్యంత అవసరమని తెలిపారు. 2023 సంవత్సర డేటా ప్రకారం దేశవ్యాప్తంగా దాదాపు 1.70 లక్షల కేసులు చిన్నపిల్లలపై నమోదయ్యాయని పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ప్రతిరోజు సగటున 192 కేసులు బాలల పై లైంగిక నేరాలకు సంబంధించినవి నమోదవుతున్నాయని వెల్లడించారు. బాలలపై జరిగే నేరాల్లో 96 శాతం కేసుల్లో నేరస్తులు పిల్లలకు తెలిసిన వ్యక్తులే ఉంటారని చెప్పారు. చాలా సందర్భాల్లో బాధితులు భయం , సామాజిక ఒత్తిడి కారణంగా ఫిర్యాదు చేయరని స్పష్టం చేశారు. దేశవ్యాప్తంగా నమోదయ్యే కేసుల్లో కేవలం 3 శాతం మాత్రమే అధికారికంగా రిపోర్ట్ అవుతున్నాయని తెలిపారు. ఉత్తరప్రదేశ్, బీహార్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ , ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో 55 శాతం బాల కార్మికులు ఉన్నారని చెప్పారు. బాలలపై జరిగే నేరాలు వారి జీవితంపై దీర్ఘకాలిక మానసిక ప్రభావాలు చూపుతాయని పేర్కొన్నారు. శిక్షలు పడే రేటు కేవలం 32 శాతం మాత్రమే ఉండటం ఆందోళనకరమని తెలిపారు. చైల్డ్ లేబర్ వల్ల పిల్లల విద్య, ఆరోగ్యం, భవిష్యత్తును దెబ్బతీస్తుందని తెలిపారు. బాలల పై నేరాలు జరిగినా ఫిర్యాదు చేయకపోవడం కూడా చట్టపరంగా నేరమేనని స్పష్టం చేశారు. స్కూల్ స్థాయిలో యూనివర్సల్ స్క్రీనింగ్, హోమ్ విజిట్స్, అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం అవసరమని చెప్పారు. పిల్లలు సానుభూతి కోరుకోవడం కాదు, రక్షణ కోరుకుంటున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ మంత్రి గుమ్మడి సంధ్యారాణి , ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ , ఎమ్మెల్యేలు గల్లా మాధవి, నసీర్ అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

8-3Pg6exHMNWJQE.qxd:8-3Pg6exHMNWJQE.qxd 1/1/02 6:39 AM Page 1



# భవానీ ద్వీపంలో జెట్టీ నిర్మాణంలోనూ నిర్లక్ష్యం: కాగ్ నివేదికలో వెల్లడి

**విజయవాడ మార్చి 07 ప్రభాతవార్త ప్రతినిధి:** జల రవాణాను ప్రోత్సహించే క్రమంలో విజయవాడ భవానీ ద్వీపంలో జెట్టీ నిర్మాణం ప్రాజెక్టు పనులో అవినీతి జరిగినట్లు కాగ్ నివేదిక ఆరోపించింది. వైకాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యం కారణంగా అసంపూర్తిగా నిలిచిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వ వాటా నిధులు ఇవ్వని కారణంగా అప్పటివరకు రూ.4.79 కోట్లతో చేసిన పనులు నిరుపయోగమయ్యాయి. రాష్ట్రంలో తొమ్మిది చోట్ల జట్టీల నిర్మాణానికి సాగరమాల ప్రాజెక్టులో కేంద్రం నిధులు కేటాయించింది. రూ.491.52 కోట్ల అంచనా వ్యయంలో 50శాతం భరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2017 లో అంగీకరించింది. ఇందులో భాగంగా భవానీ ద్వీపంలో రూ.21.98 కోట్లతో జెట్టీ నిర్మాణ పనులు ప్రారంభించారు. కేంద్రం ప్రభుత్వం మంజూరు చేసిన రూ.10 కోట్లలో మొదటి విడతగా 2017 జూన్‌లో రూ.5 కోట్లు విడుదల చేసింది. వైకాపా ప్రభుత్వం తన వాటా నిధులు ఇవ్వని కారణంగా 2019 డిసెంబరులో పనులు నిలిచిపోయాయని కాగ్ తప్పుపట్టింది.

అప్పటివరకు కేంద్రంఇచ్చిన నిధుల్లో రూ.4.79 కోట్లు ఖర్చు చేశారు. 8 చోట్ల పనులే మొదలు కాలేదు: భవానీ ద్వీపంతోపాటు మరో ఎనిమిది చోట్ల ప్రతి పాదించిన జెట్టీల నిర్మాణ పనులు గత ప్రభుత్వ నిర్వాకంతో మొదలే కాలేదు. వీటి నిర్మాణానికి 50 శాతం నిధులు ఇచ్చేందుకు కేంద్రం సమ్మతించినా తన వాటా నిధులు సమకూర్చడంలో వైకాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైంది. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన స్వదేశ్ దర్శన్ పథకంలో రూ.33.68 కోట్లతో ఎనిమిది చోట్ల చేపట్టిన వివిధ పర్యాటక ప్రాజెక్టులు గత ప్రభుత్వ అసమర్థత కారణంగా నిరుపయోగమై ప్రజాధనం దుర్వినియోగమైంది.

కొత్తకోడూరులో పర్యాటకుల స్వాగత కేంద్రం, రామతీర్థంలో పర్యాటకుల సౌకర్యాల కేంద్రం, ఎస్. యానాంలో స్వాగత కేంద్రం, కాకినాడలోని హౌస్ ఐలాండ్ వద్ద జెట్టీ వీటిలో ఉన్నాయి. 2018-2021 మధ్య చేపట్టిన పనులు 2023 మార్చి నాటికి వాడుకలోకి తీసుకురాని విషయాన్ని కాగ్ గుర్తించింది. నిబంధనల ప్రకారం వీటి నిర్వహణను ప్రైవేట్ సంస్థలకు అప్పగించాలి.

స్పందన రానప్పుడు పర్యాటకాభివృద్ధి సంస్థ ఆ బాధ్యతలు తీసుకోవాలి. ప్రస్తుతం కూడా వీటి నిర్వహణ అంతం మాత్రంగానే ఉంది.

# ఉయ్యూరులో విద్యార్థులకు చెప్పుల దండ వేసిన స్కూల్ ప్రిన్సిపాల్

**విజయవాడ,మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:**కృష్ణాజిల్లా పెనమలూరు నియోజకవర్గం ఉయ్యూరులోని ఓ ప్రైవేటు పాఠశాల్లో దారుణం చోటు చేసుకుంది. విద్యార్థులు పాఠశాలకు బూట్లు వేసుకు రాలేదని విద్యార్థులు వేసుకువచ్చిన చెప్పులను దండగా చేసి వారి మెడలో వేసుకోవాలని పాఠశాల యాజమాన్యం వారికి దండన విధించింది. ప్రైవేటు పాఠశాలకు 10 మంది విద్యార్థులు శుక్రవారం బూట్లు వేసుకురాలేదు. దాంతో ఆ విద్యార్థులు క్రమశిక్షణ పాటించడం లేదని ఆగ్రహం వ్యక్తం చేసిన స్కూల్ యాజమాన్యం విద్యార్థుల మెడలో చెప్పుల దండ వేసి అందరి ముందు అగౌరవపరచి నిలబెట్టారు. విద్యార్థులు ఇంటికి వెళ్లి జరిగిన సంగతిని తల్లిదండ్రులకు చెప్పడంతో పాఠశాల తీరుపై వారు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. విషయాన్ని తల్లి దండ్రులు విద్యాశాఖాధికారులు, పోలీసులకు శనివారం సమాచారం అందించారు. దాంతో సదరు పాఠశాలలో చెప్పుల దండ వివాదంపై విద్యాశాఖ అధికారులు విచారణ చేపట్టారు. ఉయ్యూరు డివిజన్ ఉప విద్యాశాఖ అధికారి పద్మారాణి స్కూల్ ప్రిన్సిపాల్, డైరెక్టర్ ను విచారిస్తున్నారు. ఈ ఘటనపై సమగ్ర విచారణ చేస్తున్నామని, పూర్తి వివరాలను జిల్లా విద్యాశాఖ అధికారికి అందిస్తామని పద్మారాణి ఈ సందర్భంగా తెలిపారు. తమతో పాటు 10 మంది చెప్పులు దండ వేశారని విద్యార్థులు వాపోతున్నారు. దీనిపై తల్లిదండ్రులు తీవ్ర ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఘటనపై ఉపాధ్యాయులను ప్రశ్నించగా పిల్లలకు క్రమశిక్షణ అలవడాలనే ఉద్దేశంతోనే అలా చేశామని వారు బదులిస్తున్నారు. ఇందులో తప్పేమిటన్నట్లుగా వారు మాట్లాడుతున్నారు, విద్యార్థులకు ఇటువంటి చెప్పుల దండను వేస్తే మా పిల్లలు అవమాన భారంతో ఏమైనా అఘాయిత్యానికి పాల్పడితే ఎవరు బాధ్యత వహిస్తారని స్కూల్‌కు వచ్చిన తల్లిదండ్రులు అధ్యాపకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రైవేటు పాఠశాలలో విద్యార్థులు బూట్లను ధరించడం లేదని అధ్యాపకులు చెప్పులను దండగా వేశారనే సమాచారం తమ దృష్టికి వచ్చిందని డివైఇవో పద్మారాణి తెలిపారు. స్థానిక ప్రైవేటు పాఠశాలకు వచ్చి విచారణను చేపట్టాం. విచారణ అనంతరం దీనిపై సమగ్ర నివేదికను జిల్లా విద్యాశాఖ అధికారికి సమర్పిసామని తెలిపారు. పాఠశాల కరస్పాండెంట్ సైతం విద్యార్థుల మెడలో దండలు వేయడాన్ని తప్పుపడుతున్నారు. ఇది దారుణమైన చర్యగా ఆయన వ్యాఖ్యానించారు. కచ్చితంగా బాధ్యులపై చర్యలు తీసుకుంటామని స్పష్టం చేసారు.

# చోరీ కేసులో ముద్దాయిలు అరెస్టు

## - 153 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 63 వేలు నగదు రికవరీ




**నెల్లూరు క్రైమ్, మార్చి 7, ప్రభాతవార్త:** నెల్లూరు నగరం నడిబొడ్డున సంచలనం రేపిన దొంగతనం కేసులో ముద్దాయిలను చిన్న బజారు పోలీసులు అరెస్టు చేసి చోరీ సొత్తును రికవరీ చేయగలిగారు. చోరీ జరిగిన వారం రోజుల లోపల ముద్దాయిలను పట్టుకుని సొత్తును రికవరీ చేయడంతో చిన్న బజారు పోలీసులపై ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి. ఈ సంఘటనపై శనివారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నగర ఏఎస్పీ దీక్ష వివరాలను వెల్లడించారు. ఆమె తెలిపిన సమాచారం మేరకు ఆటంబాకు నాగరత్న అనే ఒంటరి మహిళ స్థానిక విఆర్‌సి కూడలి సమీపంలో టిఫిన్ దుకాణం నిర్వహిస్తుంటారు. గత నెల 28వ తేదీ అర్ధరాత్రి ముసుగు ధరించిన ఇద్దరు వ్యక్తులు ఇంటి వెనుక వైపు నుండి లోనికి ప్రవేశించి నాగరత్నమ్మను బెదిరించి, తాళ్లతో కట్టేసి ఇంట్లోని బీరువాలో ఉంచిన 160 గ్రాములు బంగారు ఆభరణాలు, రూ. 1,50,000 నగదు దోచుకుని వెళ్లారు. బాధిత మహిళ ఫిర్యాదుతో చిన్న బజారు పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకుని ఆధారాలు సేకరించారు. అనంతరం జిల్లా ఎస్పీ అజిత వేజెండ్ల ఆదేశాలతో, నగర ఏఎస్పీ దీక్ష పర్యవేక్షణలో చిన్న బజారు సీఐ చిట్టెం కోటేశ్వరరావు తన సిబ్బందితో కలిసి అన్ని కోణాల్లో దర్యాప్తు ప్రారంభించి నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టారు. పశ్చిమగోదావరి జిల్లా ఎలమంచిలి మండలం, మట్లపాలెం కు చెందిన తోటకూర రామకృష్ణ రాజు అలియాస్ రాజేష్, బిట్రగుంటకు చెందిన మారుబైన మాల్యాద్రి అలియాస్ మాలి, అలియాస్ బిట్రగుంట బాబాయ్ అనే ఇద్దరు వ్యక్తులు ఈ చోరీకి పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నాగరత్న ఒంటరిగా ఉంటుండం, తన వద్ద బంగారు ఆభరణాలు ఉండడాన్ని గమనించిన స్థానికుడైన ఒక వ్యక్తి ముద్దాయిలకు సమాచారం ఇచ్చి దొంగతనానికి ప్రేరేపించినట్లు కూడా పోలీసులు గుర్తించారు. ఈ క్రమంలో చోరీచేసిన సొత్తుతో పారిపోయేందుకు సిద్ధంగా ఉన్న ఇద్దరు నిందితులను స్థానిక వెంకటేశ్వరపురం ఫ్లైఓవర్ వంతెన సమీపంలో చిన్న బజారు సీఐ కోటేశ్వరరావు, సిబ్బంది అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుండి చోరీచేసిన సొత్తులో 153.4 గ్రాముల బంగారు ఆభరణాలు, రూ. 63వేలు నగదు రికవరీ చేశారు. ఈ కేసులో ప్రతిభ కనపరిచిన సీఐ కోటేశ్వరరావు, ఎస్సై కిషోర్ బాబు, హెడ్ కానిస్టేబుళ్లు సురేష్ బాబు, నజ్మల్ హుస్సేన్, కానిస్టేబుళ్లు శ్యాంప్రసాద్, సుబ్బారావు, వర్ధన్, షేక్ మొహమ్మద్, హోంగార్డు రామాంజనేయులు, పిసిఆర్ సిబ్బంది శ్రీకాంత్, షేక్ వలీలను ఎస్పీ అజిత వేజెండ్ల, నగర ఏఎస్పీ దీక్ష ప్రత్యేకంగా అభినందించారు.

# న్యాయస్థానాల్లో పిపిలదే కీలక పాత్ర

## - బాధితులకు న్యాయం జరిగేలా చూడాలి - న్యాయసదస్సులో జడ్జి రామగోపాల్




**తిరుపతి,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** న్యాయస్థానాల్లో బాధితులకు న్యాయం జరిగేలా పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వారి వాక్ పటిమ చూపించాలని తిరుపతి జిల్లా ఫ్యామిలీ కోర్టు న్యాయమూర్తి రామగోపాల్ అన్నారు. ముద్దాయిలకు శిక్ష పడేలాగా , నష్ట పరిహారం అందేలా చూడాలని కోరారు. తిరుపతిలోని ఓ హోటల్‌లో శనివారం సాయంత్రం వరకు అంతర్జాతీయ న్యాయ మిషన్ ఆధ్వర్యంలో ఆరు జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్లు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్లతో ఒక రోజు సదస్సు నిర్వహించారు. ముఖ్యంగా మానవ అక్రమరవాణా, మహిళలు,చిన్నపిల్లల భద్రతపై పలు అంశాలు చర్చించారు. ఈ సదస్సుకు ముఖ్యఅతిథిగా తిరుపతి ఐదవ అదనపు జిల్లా జడ్జి జస్టిస్ రామ గోపాల్ ,తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు,,ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ బైరా రామకోటేశ్వరావు ఇతర పోలీస్ అదికారులు, న్యాయవ్యవస్థ ప్రతినిధులు హాజరయ్యారు. ఉమ్మడి చిత్తూరు జిల్లా, అనంతపురం ,నెల్లూరు కర్నూలు, కడప,ప్రకాశం జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. చెన్నైకి చెందిన న్యాయవాది డేవిడ్ సుందర్ ప్రసంగించారు. కార్యక్రమంలో డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ ప్రసాద్, జాయింట్ డైరెక్టర్ రాజేంద్రప్రసాద్, విజయ ఆరు జిల్లాల పబ్లిక్ ప్రాసిక్యూటర్లు పాల్గొన్నారు. బాధితులకు సహాయం కింద 30 వేల రూపాయలు అందించడం జరుగుతుందని తెలిపారు. జడ్జి రామకోటేశ్వరరావు మాట్లాడుతూ కోర్టులో నేరం నిరూపణజరిగి ముద్దాయిలకు శిక్ష పడ్డ కేసుల్లో బాధితులకు నష్టపరిహారం మూడు లక్షల వరకు ఉంటుందని తెలిపారు.

# వస్తువుల కొనుగోలు ప్రక్రియ మరింత పారదర్శకం

## - టిటిడి అదనపు ఇఓ వెంకయ్యచౌదరి



**తిరుమల,మార్చి 7ప్రభాతవార్తప్రతినిధి:** ఇకపై టిటిడిలో వస్తువుల కొనుగోలు ప్రక్రియను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు డిజిటల్ ప్రోక్యూర్‌మెంట్ , టెండర్ పోర్టల్ అభివృద్ధిపై టిటిడి అదనపు ఇఓ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి సమీక్షించారు. శనివారం సాయంత్రం తిరుమల పద్మావతి అతిథి గృహంలోని సుధర్మ సమావేశ మందిరంలో అదనపు ఎఫ్ఏసిఎఒ రవి ప్రసాదు, చీఫ్ ఆడిట్ ఆఫీసర్ వెంకట రమణ, టీటీడీ ప్రోక్యూర్ మెంట్ జీఎం పద్మావతి, సిపిఆర్ఒ డాక్టర్ తలారి రవితో కలసి సమావేశం నిర్వహించారు. ఈ పోర్టల్ ద్వారా కొనుగోలు ,టెండర్ ప్రక్రియను పూర్తిగా డిజిటల్ విధానంలో నిర్వహించేందుకు పలు ఆధునిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకు రావాలన్నారు. ఇందుకోసం రేడియంట్ ఇన్ఫోనెట్ ప్రైవేట్ లిమిటెడ్ సంస్థ రూపొందించిన వెబ్ సైట్ ప్రోటోటైప్, డిజైన్ పై అధికారులతో కలిసి చర్చించారు. టెండర్ ప్రక్రియలో పాల్గొనదలిచిన సరఫరాదారులు ముందుగా పోర్టల్‌లో ఆన్‌లైన్ ద్వారా నమోదు కావాలి. నమోదైన సరఫరాదారుల వివరాలు, అర్హతలు నేపథ్యాన్ని పూర్తిగా పరిశీలించి అర్హత కలిగిన సరఫరాదారులకు మాత్రమే అవకాశం కల్పిస్తారు. భవిష్యత్ కొనుగోలు ప్రక్రియలకు ఉపయోగపడే విధంగా ధ్రువీకరించిన సరఫరాదారుల విశ్వసనీయ సమగ్రసమాచారం రూపొందించ బడుతుంది. ఈ వ్యవస్థ ద్వారా నకిలీ సరఫరాదారులు, మధ్యవర్తులను గుర్తించి తొలగించడం సాధ్యమవుతుంది. దీంతో టెండర్లలో నిజమైన సరఫరాదారులకు సమాన అవకాశాలు కల్పించబడతాయి. మార్కెట్ ధోరణులు, ధరల మార్పులు, సరఫరా పరిస్థితులను విశ్లేషించేందుకు ఏఐ సాంకేతికతను ఉపయోగించి మెరుగైన కొనుగోలు నిర్ణయాలు తీసుకునే అవకాశం కలుగుతుంది. టెండర్ ప్రక్రియ, సరఫరా నిర్వహణ, చెల్లింపుల వ్యవస్థలను ఒకే వేదికపై సమగ్రంగా అనుసంధానమవుతాయి. డిజిటల్ విధానంలో చెల్లింపులు వేగంగా జరిగేలా ఈ వ్యవస్థ సహకరిస్తుంది. దీని ద్వారా సరఫరాదారుల్లో విశ్వాసం పెరుగుతుంది. పారదర్శక వ్యవస్థ కారణంగా ఎక్కువ మంది అర్హత కలిగిన సరఫరాదారులు టెండర్లలో పాల్గొనే అవకాశం ఉంటుంది. ఈ పోర్టల్ ద్వారా కొనుగోలు ప్రక్రియ మరింత పారదర్శకంగా, వేగంగా, సమర్థవంతంగా నిర్వహించబడుతుందని అదనపు ఇఒ వెంకయ్యచౌదరి స్పష్టం చేశారు.

# ప్రకృతి సాగుతో ఆదాయం, ఆరోగ్యం : మంత్రి సవిత



ప్రకృతి వ్యవసాయంపై వర్క్ షాప్‌ను జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభిస్తున్న మంత్రి సవిత

**విజయవాడ,మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రకృతి వ్యవసాయంతో ఆదాయంతో పాటు ఆరోగ్యం కూడా లభిస్తుందని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్ సవిత తెలిపారు. వ్యవసాయం భారం కాకుండా లాభసాటి కావాలంటే ప్రకృతి సాగే సరైన విధానమని స్పష్టం చేశారు. విజయవాడలోని ఓ హోటల్లో శనివారం ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల కోసం నిర్వహించిన ప్రకృతి వ్యవసాయంపై వర్క్ షాప్‌ను మంత్రి జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం ఈ సభలో ప్రసంగిస్తూ ప్రకృతి సాగుపై వర్క్ షాప్ నిర్వహించడం అభినందనీయమన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారిని ఆర్థికంగా బలోపేతం చేయడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈడబ్ల్యూఎస్ వర్గాల అభ్యున్నతికి ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే... మరో వైపు స్వయం సమృద్ధి కోసం ఇటువంటి కార్యక్రమాలను సీఎం చంద్రబాబునాయుడు నిర్వహిస్తున్నారన్నారు. దేశంలోనే అత్యధిక మంది జీవనాధారం వ్యవసాయమన్నారు. ప్రస్తుతం ఎరువులు, పురుగు మందుల ధరలు పెరుగుతుండడంతో, వ్యవసాయ పెట్టుబడి భారంగా మారిందన్నారు. వ్యవసాయంలో ఖర్చును తగ్గిస్తూ, లాభాలు పెంచడానికి ప్రకృతి సాగు ఎంతో దోహదపడుతుందన్నారు. రసాయనాలపై ఆధారపడకుండా సహజ వనరులతో వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చొచ్చునన్నారు. అటు ఆరోగ్యం, ఇటు ఆదాయం ప్రకృతి వ్యవసాయం వల్లే సాధ్యమవుతుందన్నారు. అందుకే కూటమి ప్రభుత్వం ఆర్గానిక్ వ్యవసాయం ఆవశ్యకత గురించి పెద్దఎత్తున ప్రచారం చేస్తోందన్నారు. జీవామృతం, ఘన జీవామృతం వంటి సహజ వనరుల వినియోగంతో నేల సారం పెరుగుతుందన్నారు. కరోనా నుంచి ప్రజల ఆహారపు అలవాట్లు మారాయని, ఆరోగ్యంపై శ్రద్ధ పెరిగిందని అన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులు కొనుగోలుకు ఆసక్తి చూపుతున్నారన్నారు. ఆర్గానిక్ ఉత్పత్తులను ఆహారంగా తీసుకోవడం ద్వారా క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండొచ్చునన్నారు. ప్రకృతి సాగు ఉత్పత్తులకు అధిక ధరతో పాటు డిమాండ్ కూడా ఎక్కువేనన్నారు. ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గీయుల్లో ఉన్న రైతులు ప్రకృతి సాగుపై దృష్టి సారించి, అధిక లాభాలు సాధించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయితో పాటు జిల్లా స్థాయిలోనూ ఇటువంటి వర్క్ షాపులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటామన్నారు. వర్చువల్ గా ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఏపీ రైతు సాధికార సమితి వైస్ ఛైర్మన్ టి.విజయ్ కుమార్ మాట్లాడుతూ, రాష్ట్రంలో ప్రకృతి వ్యవసాయం చేసే రైతుల సంఖ్య 60 లక్షలకు చేర్చాలన్నది ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రకృతి వ్యవసాయంతో ఆరోగ్యంతో పాటు పర్యావరణ పరిరక్షణ కూడా సాధ్యమవుతుందన్నారు. రాష్ట్ర ఈడబ్ల్యూఎస్ సంక్షేమ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి కె.సునీత మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంపై ఆర్థిక వెనుకబడిన వర్గీయులను మొగ్గుచూపేలా అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామన్నారు. అంతకుముందు సేంద్రీయ ఎరువులతో సాగుచేసిన కూరగాయలు, అపరాలు, ఇతర వ్యవసాయ ఉత్పత్తులతో ఏర్పాటు చేసిన స్టాళ్లను మంత్రి సవిత పరిశీలించారు. ఏయే సహజ వనరులు వినియోగించి ప్రకృతి సాగు చేశారో అడిగి తెలుసుకుని, రైతులను అభినందించారు. అనంతరం వర్క్ షాప్ ను మంత్రి సవిత జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వివిధ కార్పొరేషన్ ఛైర్మన్లు బుచ్చి రాంప్రసాద్, బ్రహ్మం చౌదరి, దూండీ రాకేశ్, ఈడబ్ల్యూఎస్ అధికారులు, రాష్ట్రంలో వివిధ ప్రాంతాలకు చెందిన ఈడబ్ల్యూఎస్ సామాజిక వర్గానికి చెందిన రైతులు పాల్గొన్నారు.

# హుస్సేన్ హత్య కేసును ఛేధించిన నాయుడుపేట పోలీసులు



**నాయుడుపేట, మార్చి 7 ప్రభాతవార్త** తిరుపతి జిల్లా నాయుడుపేట పట్టణానికి చెందిన హుస్సేన్ అనే వ్యక్తిని అతి కిరాతకంగా కొట్టి హత్య చేసి మృతదేహాన్ని ఏడు మంది హిజ్రాలు రైల్వే పట్టాలపై పడవేసినట్లుగా విచారణలో వెల్లడైనట్లు నాయుడుపేట డీఎస్పీ చెంచుబాబు పేర్కొన్నారు. పట్టణంలోని పోలీస్ సబ్ డివిజనల్ కార్యాలయంలో శనివారం అర్బన్ సీఐ సీ వెంకటేశ్వర్లు, ఎస్ఐ బ్రహ్మనాయుడుతో కలిసి డీఎస్పీ చెంచుబాబు మీడియా సమావేశం నిర్వహించి వివరాలను వెల్లడించారు. పట్టణంలోని ముస్లీం వీధికి చెందిన షేక్ హుస్సేన్‌ను పట్టణానికి చెందిన కొంతమంది హిజ్రాలు కిడ్నాప్ చేసి తీసుకువెళ్లారని ఈ నెల 26వ తేదీన అతని సోదరుడు ఉస్మాన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కిడ్నాప్ కేసు నమోదు చేశామన్నారు. అయితే గూడూరు రైల్వే పోలీసులు పండ్లూరు సమీపంలో రైలు పట్టాలపై గుర్తుతెలియని మృతదేహం లభించడంతో హుస్సేన్ కుటుంబ సభ్యులు గూడూరు వెళ్లి హుస్సేన్ మృతదేహంగా గుర్తించారు. అయితే రైల్వే పోలీసుల నుంచి ఈ కేసును నాయుడుపేట పోలీసులు బదలాయించి హత్యకేసుగా నమోదు చేశారు. ఈ క్రమంలో హుస్సేన్‌ను బంగారు గొలుసు కోసమే పట్టణంలోని విన్నమాల నివాసం ఉంటున్న రాయపు భాను, భావన, సద, అశ్విని, గంగ, మైన, భవనీలు ఓ ఇంట్లో నిర్బంధించి తీవ్రంగా దాడిచేయడంతో హుస్సేన్ మృత్యువాత పడడం జరిగిందన్నారు. ఈ క్రమంలో మృతదేహాన్ని రైలు పట్టాలపై పడవేసి ఆత్మహత్యగా చిత్రీకరించాలని కుట్రలు పన్నడం జరిగిందన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి పోలీసులు దర్యాప్తులో ఏడుమంది హిజ్రాలు కలిసి హుస్సేన్‌ను హత్యచేసి రైల్వేట్రాక్‌పై పడవేసినట్లుగా విచారణలో వెల్లడైందన్నారు. హుస్సేన్ హత్యచేసిన ఏడుమంది హిజ్రాలను విన్నమాల సచివాలయం వద్ద అరెస్టు చేసి కోర్టుకు హాజరుపరిచినట్లు వివరించారు.

హత్యకేసును ఛేధించడంలో చాకచక్యంగా వ్యవహరించిన డీఎస్పీ చెంచుబాబుతో పాటు సీఐ వెంకటేశ్వర్లును ఎస్పీ ఎల్ సుబ్బరాయుడు అభినందించినట్లు తెలిపారు.

## ఎపిజెఏసి అమరావతి ఆధ్వర్యంలో ఘనంగా మహిళాదినోత్సవం




వేదికపై మాట్లాడుతున్న బొప్పరాజు వెంకటేశ్వరరావు

**విజయవాడ, మార్చి 7, ప్రభాతవార్త :** ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర మహిళా విభాగం ఆధ్వర్యంలో శనివారం విజయవాడలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ కార్యక్రమం స్టేట్ చైర్ పర్సన్ పారే లక్ష్మి, సెక్రటరీ జెనరల్ పొన్నూరు విజయలక్ష్మి సారధ్యంలో అంగరంగ వైభవంగా జరిగింది. ముఖ్య అతిథి రాష్ట్ర శిశు సంక్షేమశాఖప్రధాన కార్యదర్శి ఏ.సూర్యకుమారి, ఎన్టీఆర్ జిల్లా జాయింటు కలెక్టర్ ఇలక్కియ, ఏపీ జెఏసి అమరావతి చైర్మన్ బొప్పరాజు, విశిష్ఠ అతిధులుగా పంచాయతీ రాజ్ ఇంజినీర్ ఇన్ చీఫ్ కె విజయకుమారి,జాయింట్ డైరెక్టర్ ఎకనామిక్స్ అండ్ స్టాటస్టిక్స్ బి అనుపమ పాల్గొని మాట్లాడుతూ సమాజ అభివృద్ధి, కుటుంబ పురోగతి మరియు దేశ ప్రగతిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో కుమారులు కలిగిన ప్రతి మహిళా కుమారులకు కూడా వంట నేర్పించాలని తద్వారా ఉద్యోగాల్లో భార్యాభర్తలు ఉద్యోగాలు చేసుకొనే వారు అన్నింటా బాధ్యతలు పంచుకోవడానికి పనిచేస్తుందని, ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తూ ముందుకు సాగుతున్నారని, ప్రభుత్వ సేవల్లో కూడా మహిళల భాగస్వామ్యం నేడు పెరగడం చాలా శుభపరిణామమని అన్నారు. మహిళల భద్రత, హక్కులు, నాయకత్వం కోసం మనం చేసే ప్రతి ప్రయత్నం సమానత్వంతో కూడిన శక్తివంతమైన సమాజాన్ని నిర్మిస్తుందన్నారు. బొప్పరాజు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి శ్రీ.నారా చంద్రబాబునాయుడు గారు మహిళలకు పెద్దపీట వేస్తున్నారని,అందులో బాగంగానే మహిళలు ఆర్దికంగా బలోపేతం చేయడం కోసం,పేదవర్గాల మహిళలకు ప్రతిరోజు ప్రయోజనం కలిగేలా ఆర్టీసి బస్సుల్లో స్త్రీశక్తి పథకాన్ని ప్రవేశ పెట్టారని, మహిళా ఉద్యోగులకు దీపావళికానుకగా చైల్డుకేర్ లీవ్‌కు ఉన్న ఏజ్ లిమిట్ 18 సంవత్సరాలు క్యాప్ ను ఎత్తివేసి ఉద్యోగిణి రిటైర్ అయ్యేలోపు ఎప్పుడైనా వాడుకొనేలా ఇచ్చేందుకు వెంటనే అంగీకరించి వెంటనే జిఓ నెం॥ 70 విడుదల చేసి నారా చంద్రబాబు నాయుడు మహిళా పక్షపాతిగా నిరూపించుకొన్నారని తెలియచేశారు. కె విజయకుమారి, బి అనుపమ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. కార్యక్రమంలో ఏపిజేఏసి అమరావతి స్టేట్ అసోసియేట్ చైర్మన్ టి.వి.ఫణిపేర్రాజు, కోశాధికారి తిమ్మసర్తి నాగేశ్వరరావు గారు, ఆర్గనైజింగ్ సెక్రటరీ బి.కిషోర్ కుమార్,కో చైర్మన్ సంసాని శ్రీనివాస్, వైస్ చైర్మన్ బ్ర. మల్లేశ్వర రావు, వి.ఆర్లయ్య, సిటీ యూనిట్ చైర్మన్ రవి ప్రసాద్, జనరల్ సెక్రెటరీ మందపాటి శంకర రావు, తిశిరితిది అమరావతి విగిళి జిల్లా చైర్మన్ బత్తిన రామక్రిష్ణ, జనరల్ సెక్రెటరీ వై. ఎస్.రావు తదితరులు. ఏపిజేఏసి అమరావతి రాష్ట్ర నాయకులు, ఉమెన్ కమిటీ ప్రతినిధులు, వివిధ శాఖలకు చెందిన మహిళా ఉద్యోగులు, పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# అమరావతిలో పెట్టుబడులకు రాజీవ్‌సింగ్ ఆసక్తి

## సైబరాబాద్ విషయంలో చేసిన తప్పు కానివ్వనని వెల్లడి

**విజయవాడ.మార్చి7,ప్రభాతవార్తప్రతినిధి:** ముప్పయి ఏళ్ల క్రితం ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సలహా పాటించక హైదరాబాద్‌లో ఓ కీలక పెట్టుబడి అవకాశాన్ని, గొప్ప ఆదాయాన్ని కోల్పోయామని ప్రముఖ రియల్ ఎస్టేట్, హౌసింగ్ సంస్థ డీఎల్ఎఫ్ ఛైర్మన్ రాజీవ్ సింగ్ వ్యాఖ్యానించారు. హైదరాబాద్‌లోని రాయదుర్గం ప్రాంతంలో భూములపై పెట్టుబడులు పెట్టాల్సిందిగా చంద్రబాబు సూచించినా... భవిష్యత్‌ను సరిగ్గా అంచనా వేయలేక పెట్టుబడులు పెట్టలేదని రాజీవ్ సింగ్ అన్నారు. ఢిల్లీలోని రైసినా డైలాగ్ వేదిక వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబుతో డీఎల్ఎఫ్ ఛైర్మన్ రాజీవ్ సింగ్ కొద్దిసేపు భేటీ అయ్యారు. వారి భేటీలో నాటి అంశాలు ప్రస్తావనకు వచ్చాయి. సీఎం చంద్రబాబు దార్శనికత, సైబరాబాద్ నిర్మాణంతో రాయదుర్గం ప్రాంతం హైదరాబాద్‌లో ప్రముఖ ఐటీ కేంద్రంగా ఎదిగిందని అన్నారు.

నాడు భూములపై పెట్టుబడి పెట్టకుండా అవకాశం కోల్పోయానని... ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా నిర్మితం అవుతున్న రాజధాని అమరావతిలో ఆ తప్పు పునరావృతం కానివ్వనని అన్నారు. అమరావతిలో పెట్టుబడులకు రాజీవ్ సింగ్ ఆసక్తి వ్యక్తం చేశారు. త్వరలో అమరావతిని సందర్శించి పెట్టుబడి అవకాశాలను పరిశీలిస్తానని ముఖ్యమంత్రికి తెలిపారు. అమరావతితో పాటు విశాఖపట్నం అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని డీఎల్ఎఫ్‌ను ముఖ్యమంత్రి ఆహ్వానించారు. అత్యుత్తమ మౌలిక సదుపాయాలు, ప్రపంచ స్థాయి ప్రమాణాలతో ఈ రెండు నగరాలను అభివృద్ధి చేయటమే తమ లక్ష్యమని సీఎం స్పష్టం చేశారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వ పాలసీలను, పెట్టుబడులకు గల అవకాశాలను ముఖ్యమంత్రి వివరించారు.

## రైల్వే కోడూరు ఎమ్మెల్యే పై నమోదుచేసిన కేసులో ఎఎస్పి ఎదుట హాజరైన హార్షవీ

**రాజంపేట,మార్చి 7 ప్రభాతవార్త** రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ పై జాతీయ ఎస్సీ, ఎస్టీ కమిషన్కు ఫిర్యాదు చేసిన హర్ష వీణ ఈ కేసుకు సంబంధించి రాజంపేట ఏఎస్పీ మనోజ్ రామ్నాథ్ హెగ్డే ఎదుట విచారణకు హాజరయ్యారు. శనివారం హర్ష వీణ ఎఎస్పీ కార్యాలయానికి న్యాయవాది సాయి కృష్ణ ఆజాద్ తో కలిసి వచ్చారు. జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్కు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏఎస్పీ ఆమెను విచారించారు. రైల్వే కోడూరు గ్రామపంచాయతీలో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న హార్షవీణకు తాము ఇచ్చిన నోటీసు మేరకు విచారణకు హాజరయ్యారని ఎఎస్పీ తెలిపారు. కేసు విచారణలో వెల్లడయ్యే అంశాలను ఎస్సీ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకుపోతామని ఎఎస్పీ తెలిపారు. రైల్వేకోడూరు ఎమ్మెల్యే పై ఆమె ఫిర్యాదు చేశారని వెల్లడించారు. విచారణ అనంతరం హార్షవీణ కేసును వాదిస్తున్న న్యాయవాది సాయి కృష్ణ ఆజాద్ మీడియాతో మాట్లాడుతూ తాముచ్చిన ఫిర్యాదుకు నమోదు చేసిన కేసుకు ఎలాంటి సంబంధం లేదన్నారు. ఒక సాధారణ కేసును మాత్రమే నమోదు చేసి చేతులు దులుపుకున్నారని ఆరోపించారు. రైల్వే కోడూరు ఎమ్మెల్యే పెళ్లి చేసుకుంటారని నమ్మించి హార్షవీణాను మోసం చేశారని, అలాగే అత్యాచారం చేశారని ఫిర్యాదు చేసామన్నారు. సెక్షన్ 63, 64, 69కింద కేసు నమోదు చేయాల్సి ఉండగా కేవలం సాధారణ శిక్షలతో కేసు నమోదు చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. అదే హర్ష వీణ పై మాత్రం పదేళ్ల శిక్ష పడే 308 కింద కేసు నమోదు చేశారని వివరించారు. విచారణలో ఈ విషయాన్ని కూడా తాము ఎఎస్పీకి తెలియజేశామన్నారు. దీనిపై హైకోర్టులో పోరాడుతామన్నారు. ఇక్కడ రాజకీయ ప్రభావంతో న్యాయం జరగదని జాతీయ ఎస్సీ ఎస్టీ కమిషన్ను ఆశ్రయించినట్లు న్యాయవాది పేర్కొన్నారు.

# మండలి బుద్ధప్రసాద్‌కు కలకత్తా ఆంధ్ర సంఘం ఉగాది విశిష్ట పురస్కారం

## - 29 న ప్రదానం డాక్టర్ నల్లాని రాజేశ్వరి హర్షం



మండలి బుద్దప్రసాద్, నల్లాని రాజేశ్వరి

**విజయవాడ, మార్చి 7,ప్రభాతవార్తప్రతినిధి:** కలకత్తా ఆంధ్ర సంఘం వారి ఉగాది విశిష్ట పురస్కారానికి అవనిగడ్డ ఎమ్మెల్యే, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ఉగాది పురస్కారాల చైర్మన్, రాష్ట్ర అసెంబ్లీ నైతిక విలువల కమిటీ చైర్మన్ డాక్టర్ మండలి బుద్ధప్రసాద్ ఎంపికయ్యారు. కలకత్తా ఆంధ్ర సంఘం 90 వసంతాల తెలుగు వెలుగులు కార్యక్రమం ఈ నెల 29వ తేదీ ఆదివారం ఉదయం 10:00 గంటలకు ఏర్పాటు చేశారు. ఈ వేడుకలను పురస్కరించుకొని బుద్ధప్రసాద్ గారికి "ఉగాది విశిష్ట పురస్కారం" ప్రదానం చేయనున్నారు.

తెలుగు జాతి గర్వించదగ్గ వ్యక్తులలో ఒకరిగా, విద్యా, సాంస్కృతిక రంగాలలో చేస్తున్న నిరంతర కృషి, తెలుగు భాష వికాసానికి అందిస్తున్న తోడ్పాటుకు గుర్తింపుగా ఈ పురస్కారం అందించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. కాగా మండలికి అవార్డు రావడం పట్ల ప్రముఖ సామాజికవేత్త, రచయిత్రి, ఎన్.ఆర్.ఐ. ఫౌండేషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ నల్లాని రాజేశ్వరి హర్షం వ్యక్తం చేశారు.

విశాఖపట్నం
అనకాపల్లి
అల్లూరి సీతారామరాజు
26
వార్త
ఆదివారం 8, మార్చి 2026



8లో

## విశాఖ అంతటా భద్రత, సమాజ అవగాహన బలోపేతం

**వివిధ పరిశ్రమ, వాణిజ్య సంఘాల నాయకులతో సమావేశమైన నగర భద్రతా మండలి**

## నీతి ఆయోగ్ ప్రాంతీయ సెమినార్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

**ఏర్పాట్లపై సమీక్షలో అధికారులను ఆదేశించిన జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ -09న ఏ1 గ్రాండ్ వేదికగా జరగనున్న సెమినార్, హాజరుకానున్న దక్షిణాది రాష్ట్రాల ప్రతినిధులు**



8లో

# శరవేగంగా 'వీఎంఆర్డీఏ' రోడ్ల నిర్మాణ పనులు

**భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానంచేందుకు 7 ప్రధాన రోడ్లు -మూడు నెలల్లో అందుబాటులోకి తీసుకొనివచ్చేందుకు వీఎంఆర్డీఏ యత్నం -ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తున్న మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ్ భరత్**



8లో







## బ్యాంక్ బ్రాంచ్ ఆడిట్‌పై సీపీఈ సదస్సు

**విలువైన సూచనలు అందించిన సీనియర్ చార్టర్డ్ అకౌంటెంట్లు**



విశాఖపట్నం, మార్చి 7 ప్రభాతవార్త

ఇన్స్టిట్యూట్ ఆఫ్ చార్టర్డ్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా, దక్షిణ భారత ప్రాంతీయ మండలి పరిధిలోని విశాఖపట్నం శాఖ బ్యాంక్ బ్రాంచ్ ఆడిట్పై సెమినార్ నిర్వహించింది. మద్దిలపాలెంలోని ఐసీఏఐ భవన్‌లో జరిగిన ఈ సదస్సులో అనుభవజ్ఞులైన ఎందరో చార్టర్ట్ అకౌంటెంట్లు పాల్గొని విలువైన సూచనలు చేశారు. సీనియర్ సభ్యులు, బ్రాంచ్ గత చైర్మన్లు ఉత్సాహంగా పాల్గొని ఈ సెమినార్ను 8వ పేజీలో

## కుటుంబ సహకారం ఉంటే మహిళలు ఏ రంగంలోనైనా విశేషంగా రాణిస్తారు : రోషిణి అపరంజి

విశాఖపట్నం - ప్రభాతవార్త

రోషిణి అపరంజి కొరాటి, ఐఏఎస్, డిప్యూటీ చైర్‌పర్సన్, విశాఖపట్నం పోర్టు అథారిటీ ఈ ఇంట్రడక్షన్ చాలు రోషిణి అవరంజీ గురించి మాట్లాడటానికి. 92 ఏళ్ళ ఘన చరిత్ర కలిగిన విశాఖపట్నం పోర్టు అథారిటీకి మొట్టమొదటి మహిళా ఐఏఎస్ అధికారిణిగా బాధ్యతలు చేపట్టి సరికొత్త చరిత్రను లిఖించారు. సరుకు రవాణాలో ఏటికేడాది సరికొత్త రికార్డులు నెలకొల్పుతూ దేశంలోనే అత్యున్నత పోర్టులలో ఒకటిగా ఉన్న విశాఖపట్నం పోర్టుకు 8వ పేజీలో



## గీతం న్యాయకళాశాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



## నూతన ప్రాంగణంలోకి విశాఖపట్నం ఎల్.ఐ.సి. హౌసింగ్ ఫైనాన్స్ కార్యాలయం



8లో

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా ఉచిత హోమియో వైద్య శిబిరం

8లో

# ఘనంగా మగువోత్సవం కార్యక్రమం



విశాఖపట్నం-ప్రభాతవార్త

బిందు సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఉడా చిల్డ్రన్ థియేటర్‌లో నిర్వహించిన మగువోత్సవం కార్యక్రమానికి విఎంఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు కుటుంబానికి మాత్రమే కాదు, సమాజం మరియు దేశ అభివృద్ధికి ప్రధాన శక్తిగా అభివర్ణించారు. విద్య, ఉద్యోగం, వ్యాపారం, నాయకత్వం వంటి ప్రతి రంగంలో మహిళలు తమ ప్రతిభను నిరూపిస్తూ ముందంజలో నిలుస్తున్నారన్నారు. మహిళల భద్రత, గౌరవం, సమాన అవకాశాలు కల్పించడం ప్రతి సమాజం బాధ్యత అని పేర్కొన్నారు. మహిళలు సాధికారత సాధించినప్పుడే దేశ అభివృద్ధి మరింత వేగంగా ముందుకు సాగుతుందన్నారు. విఎంఆర్‌డిఎ ఆధ్వర్యంలో మహిళలకు అనుకూలమైన పార్కులు, వాకింగ్ ట్రాక్స్, సురక్షిత వాతావరణం వంటి మౌలిక వసతులు అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. మహిళలు రాజకీయాలు, పరిపాలన వంటి నిర్ణయాత్మక రంగాల్లోకి ఎక్కువగా రావాలని, అప్పుడే సమాజం మరింత సమతుల్యంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా పలు రంగాల్లో ప్రతిభ కనపరిచిన మహిళలకు అవార్డులు అందజేశారు. అనంతరం వి ఎం ఆర్‌డిఎ చైర్మన్ ఎంవి ప్రణవ్ గోపాల్‌ని నిర్వాహకులు సత్కరించారు..

## సమాజ ప్రగతికి శక్తి మహిళలే..

**నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం**

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

మహిళలే సమాజ ప్రగతికి శక్తి.. మహిళా సాధికారతను కార్యరూపంలో నిలపాల్సిన అవసరముంది. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ప్రతీ ఏడాది మార్చి 8న జరుపుతారు. ఆదివారం ఘనంగా ఈ దినోత్సవాన్ని నిర్వహించేందుకు ప్రతి చోటా ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ దినోత్సవాన్ని మొదట అంతర్జాతీయ మహిళా శ్రామిక దినోత్సవంగా పిలిచేవారు. వివిధ ప్రాంతాలలో ఈ ఆచరణ మహిళలకు గౌరవం, గుర్తింపు నిస్తోంది. ప్రేమల గురించిన సాధారణ ఉత్సవం నుంచి మహిళల ఆర్థిక, రాజకీయ, సామాజిక సాధనల ఉత్సవంగా వుంటుంది. సామ్యవాద రాజకీయ ఘటనగా ప్రారంభమై, వివిధ దేశాల్లో, ముఖ్యంగా తూర్పు ఐరోపా, రష్యా, పూర్వ సోవియట్ సమూహపు దేశాల సంస్కృతుల్లో భాగమైంది. ఇంకొన్ని ప్రాంతాలలో ఐక్యరాజ్యసమితి ఉద్దేశించిన విధంగా రాజకీయ, మానవీయ హక్కులు బలంగా వుండి ప్రపంచవ్యాప్తంగా మహిళల రాజకీయ, సామాజికహక్కుల పోరాటంపై జాగృతి పెంచే విధంగా జరుపుతారు. ఈ రోజున కొంతమంది వంకాయ రంగు రిబ్బనులు ధరిస్తారు. ప్రారంభంలో మహిళా

## గ్యాస్ మంట

**డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌పై రూ.60 -వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.115 పెంపు**



8లో

## క్షేత్రస్థాయిలో భక్తుల సౌకర్యాల పరిశీలన

**భక్తులతో మాట్లాడి సౌకర్యాలను తెలుసుకున్న ఈవో**



8లో

## శాస్త్రీయతకు పట్టం...' కోరమాండల్' మెగా సైన్స్ ఫేయిర్ అద్భుతం!

**విద్యార్థులు పరిశోధనా దృక్పథాన్ని అలవర్చుకోవాలి -"కోరోమండల్" ప్రతినిధి శ్రీనివాసరావు**



8లో

## గ్యాస్ మంట

విశాఖపట్నం, మార్చి 7 ప్రభాతవార్త

భారీగా పెరిగిన వంట గ్యాస్ ధరలు. డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్‌పై రూ.60 పెంపు. వాణిజ్య గ్యాస్ సిలిండర్‌పై రూ.115 పెంపు. పెరిగిన గ్యాస్ ధరలు తక్షణమే అమలులోకి వచ్చాయి. పెరిగిన ధరలు శనివారం నుండే అమల్లోకి వచ్చాయి. దీంతో ఎల్పీజీ సిలిండర్ ధర రూ.921కి చేరింది. ఉజ్వల్ పథకం ద్వారా అందించే సిలిండర్ ధరల్లో మార్పు లేదని చమురు సంస్థలు స్పష్టం చేశాయి. పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలోనే ధరలు పెరిగినట్లు తెలుస్తోంది. ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలు, మధ్యప్రాచ్యంలో కొనసాగుతున్న వివాదం ఇప్పుడు సామాన్య ప్రజల జేబులను ప్రభావితం చేస్తున్నాయి. చమురు కంపెనీలు గృహ, వాణిజ్య గ్యాస్ సిలిండర్ల ధరలను పెంచాయి.

## క్షేత్రస్థాయిలో భక్తుల సౌకర్యాల పరిశీలన

సింహాచలం, ఫిబ్రవరి 7, ప్రభాతవార్త

శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారి దేవస్థానంలో శనివారం భక్తుల రద్దీ గణనీయంగా పెరిగింది. ఈ నేపథ్యంలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ కార్యనిర్వహణాధికారి స్వయంగా క్షేత్రస్థాయిలో పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు. ఉదయం నుండే సహాయ కార్యనిర్వహణ అధికారి కె. తిరుమలేశ్వరరావు, రమణమూర్తి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ బండారు రాంబాబు, డిప్యూటీ ఇంజనీర్ రామరాజు మరియు పర్యవేక్షణ అధికారి కంచి మూర్తి బృందంతో కలిసి ఈఓ ఆలయ పరిసరాలను పరిశీలించారు. స్వామి వారి దర్శనం అనంతరము బయటికి వచ్చిన భక్తులతో ఈఓ నేరుగా మాట్లాడారు. దర్శనం, ఉచిత ప్రసాద వితరణపై వారి అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది లేదా వాలంటీర్లు ఎవరైనా భక్తుల పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారా అని ఆరా తీశారు. భక్తులు సంతృప్తి వ్యక్తం చేయడంతో అధికారులు హర్షం వ్యక్తం చేశారు. 'జల ప్రసాదం' కేంద్రాల వద్ద నీటి శుద్ధతను ఈఓ స్వయంగా నీటిని తాగి పరీక్షించారు. క్యూ లైన్లలో ఉన్న భక్తులకు వాలంటీర్ల ద్వారా మజ్జిగ, తాగునీరు అందుతున్నాయా లేదా అని పర్యవేక్షించారు. వేసవి కాలం సమీపిస్తున్న తరుణంలో భక్తులు ఎండ దెబ్బకు గురికాకుండా ఆలయ ప్రాంగణం, కళ్యాణ మండపం వద్ద, ఉచిత ప్రసాదాలు వద్ద చలువ పందిళ్లు వేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. చైతన్య ఎడ్యుకేషన్ వారి ఆర్థిక సహకారంతో నిర్మిస్తున్న 'టెన్సిల్ మెంబరేన్ షెల్టర్' పనులను ఈఓ పరిశీలించారు. భక్తుల సౌకర్యార్థం ఫ్లోరింగ్ పనులు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని దాతలను కోరారు. భక్తుల సేవలో ఎటువంటి అలసత్వం వహించరాదని, ప్రతి ఒక్కరికీ స్వామి వారి దర్శనం ప్రశాంతంగా లభించేలా చూడాలని ఈ సందర్భంగా సిబ్బందిని ఈఓ ఆదేశించారు.

## శాస్త్రీయతకు పట్టం...' కోరమాండల్' ..

గాజువాక,మార్చి 7,ప్రభాతవార్త

పిన్న వయసులోనే పెద్ద ఆలోచనలు.. సామాజిక సమస్యలకు సైన్స్ పరిష్కారాలు.. వెరసి కోరమాండల్ ఇంటర్నేషనల్ లిమిటెడ్ వేదికగా జరిగిన 'మెగా సైన్స్ ఫెయిర్' అట్టహాసంగా ముగిసింది. విశాఖ పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 58వ వార్డు పరిధిలోని కంపెనీ ప్రాంగణంలో ప్రతి ఏటా నిర్వహించే ఈ ప్రతిష్టాత్మక ప్రదర్శనను శనివారం ఘనంగా నిర్వహించారు.

### వడపోత తర్వాతే తుది పోరు....

ఈ సైన్స్ ఫెయిర్ కోసం కోరమాండల్ కెమికల్ ఇంజనీర్స్ బృందం ముందుగానే 27 పాఠశాలల్లో 'ఇంట్రా స్కూల్' పోటీలు నిర్వహించింది. అక్కడ ప్రతిభ చాటిన సుమారు 155 ప్రాజెక్టులను తుది పోటీలకు ఎంపిక చేశారు. ప్రతి పాఠశాల నుంచి టాప్-5 ఉత్తమ ప్రాజెక్టులు కంపెనీ ఆవరణలో కొలువుదీరి సందర్శకులను మంత్రముగ్ధులను చేశాయి.

### విజేతల వివరాలు...

కంపెనీ జ్యూరీ సభ్యుల నిశిత పరిశీలన అనంతరం విజేతలను ప్రకటించారు. ప్రథమ బహుమతి.. హైస్కూల్ (గంగవరం)- వీరి రూపొందించిన 'కూల్ హెల్మెట్' ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ద్వితీయ బహుమతి.. మరియదాస్ స్కూల్ (శ్రీహరిపురం)- 'కార్బన్ ప్యూరిఫైయర్' ప్రాజెక్టుకు దక్కింది. తృతీయ బహుమతి.. సాయి చైతన్య స్కూల్ (నక్కవానిపాలెం) - 'గ్రీన్ ఎనర్జీ' నమూనాకు లభించింది.

### శాస్త్ర సాంకేతికతతోనే అభివృద్ధి...

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కోరమాండల్ యూనిట్ హెడ్ (మాన్యుఫ్యాక్చరింగ్) సిహెచ్ శ్రీనివాసరావు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు పాఠశాల స్థాయి నుంచే పరిశోధనా దృక్పథాన్ని అలవర్చుకోవాలని, సైన్స్ రంగంలో నిరంతరం అభివృద్ధి చెందాలని పిలుపునిచ్చారు. అనంతరం, కోరమాండల్ హెచ్ ఆర్ హెడ్ కె వి వి వై ఏస్. నారాయణతో కలిసి విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థుల ఉత్సాహం నడుమ ఈ సైన్స్ ఫెయిర్ స్ఫూర్తిదాయకంగా సాగింది. ఈ కార్యక్రమంలో విద్యార్థులు పాఠశాల ఉపాధ్యాయులు, సంస్థ ప్రతినిధులు తదితరులు హాజరయ్యారు.

## కుటుంబ సహకారం ఉంటే మహిళలు ..

7వ పేజీ తరువాయి ..

మహిళా అధికారి ఉన్నత హోదాలో ఉండటం నిజంగా గర్వకారణం.

### తల్లిదండ్రులు

రోషిణి తండ్రి సుభాకర రావు, పోర్టు హైస్కూల్‌ను సింగిల్ టీచర్‌గా ప్రారంభించి అదే స్కూల్ హెడ్ మాస్టర్‌గా పదవీ విరమణ చేశారు. ఇక తల్లి హేమలతా కేజీహెచ్‌లో హెడ్ నర్సుగా పని చేశారు. తండ్రి పని చేసిన సంస్థలోకే కుమార్తె అత్యున్నత పదవిలోకి రావడం అరుదైన ఘటన.

### రోషిణి అపరంజి విద్యాభ్యాసం

రోషిణి అపరంజి పుట్టి పెరిగింది అంతా విశాఖపట్నం లోనే. టింపనీ స్కూల్, బుల్లయ్య కాలేజ్, ఆంధ్రా యూనివర్శిటీలలో ఆమె విద్యాభ్యాసం కొనసాగింది. డిగ్రీలో బిఎస్సీ బయోటెక్నాలజీ చేసిన ఆమె పిజి మాత్రం జర్నలిజంలో చేశారు. అంతే కాకుండా జర్నలిజంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఒక్కతే కుమార్తె అని గారాబం చేసినా రోషిణి మాత్రం విద్యాను ఏప్పుడూ నిర్లక్ష్యం చేయలేదు.

### సివిల్ సర్వీసెస్ వైపు అడుగులు

అందరిలా కాకుండా రోషిణి సివిల్ సర్వీసెస్ ఆలోచనకు ఆరో తరగతిలో ఉన్నప్పుడే పునాది పడింది. తండ్రి స్కూల్ టీచర్ తల్లి హెడ్ నర్స్ కావడంతో ఇంట్లో ఇంగ్లీష్ న్యూస్ పేపర్లతో పాటు ప్రముఖ ఇంగ్లీష్ మాగజైన్‌లు ఉండేవి. వాటిని చదరువుతున్నప్పుడు అనేక సమస్యలకు పరిష్కారం చూపుతున్న జిల్లా కలెక్టర్ పదవి ఆమెను అమితంగా ఆకట్టుకునేది. అప్పుడే ఆమె కలెక్టర్ కావాలనే ఆలచనకు అంకురార్పణ జరిగింది. అలాగే న్యూస్ చదువుతున్నప్పుడు జర్నలిజంపై ఆశక్త కలగడంతో డిగ్రీ బయోటెక్నాలజీలో చేసినా...పీజీ మాత్రం జర్నలిజం అండ్ మాస్ కమ్యూనికేషన్‌లో చేశారు. తాను జర్నలిజం చదువుతాను అనగానే నాన్నగారు మారు మాట్లాడకుండా అంగీకరించారని అమె అంటారు. అలాగే పీజీ పూర్తి చేసిన తరువాత సివిల్స్ సన్నద్ధత కోసం హైదరాబాద్ వెళ్లడం చిన్నప్పటి నుంచి పెరిగిన విశాఖను విడిచిపెట్టడం కొంచెం బాధ అనిపించినా తన కలలను నెరవేర్చుకోవడం కోసం విశాఖను వీడటం తప్పలేదని అంటారు.

### అస్సాం మేఘాలయా క్యాడర్

2007లో పిజి పూర్తి చేసిన రోషిణి అపరంజీ 2011 బ్యాచ్ అస్సాం మేఘాలయా కాడర్ ఆఫీసర్ గా ఐఏఎస్ కు ఎంపికయ్యారు. అక్కడ జోర్హాట్ జిల్లా కలెక్టర్ గా అదే జిల్లాలో అదనపు డిప్యూటీ కమీషనర్ గా ధేమాజీ జిల్లా కలెక్టర్ గా అస్సాం ప్రభుత్వంలో ప్రాధమిక విద్య సెక్రెటరిగా, సర్వ శిక్షా అభియాన్ మిషన్ డైరెక్టర్ గా అరియాస్ సొసైటి ప్రాజెక్ట్ డైరెక్టర్ , వ్యవసాయ విభాగం సెక్రెటరీగా విధులు నిర్వహించారు. అనంతరం సెంట్రల్ డిప్యూటేషన్ పై తాను పుట్టి పెరిగిన విశాఖ నగరానికి బదిలీపై వచ్చారు. ఇక్కడ విశాఖ స్పెషల్ ఎకనమిక్ జోన్ జాయింట్ డెవలప్ మెంట్ కమీషన్ గా బాధ్యతలు నిర్వర్తించారు.2018లో పబ్లిగ్ అడ్మినిస్ట్రేషన్‌లో విశేష ప్రతిభ కనబరిచినందుకు ప్రధానమంత్రి నుంచి అవార్డును స్వీకరించారు.

### కుటుంబం

రోషిణి అపరంజి భర్త కీర్తి కిరిటీ చెబ్రోలు, సీఐఎస్ఎఫ్ లో అత్యున్నత హోదాలో ఉన్నారు. ఇటీవలె ఆయన బదిలీపై విశాఖ నుంచి రాజస్తాన్ వెళ్లారు. ఆమెకు ఇద్దరు మగపిల్లలు.

### మహిళలకు సందేశం

మహిళలలు ఆర్ధిక స్వాతంత్రం కలిగి ఉండాలని రోషిణి బలంగా విశ్వసిస్తారు. అంతే కాదు తామ సంపా దనను వివిధ రకాలుగా పెట్టుబడులు పెట్టేలా మహిళల ఆలోచన ఉండాలని అంటారు. ఉద్యోగం చేసే మహి ళకు ఇరువైపులా కుటుంబ సభ్యులు సహకారం ఉండాలని అంటారు. కుటుంబంలో ఏ ఇబ్బంది వచ్చినా అది మహిళ ఉద్యోగంపై ప్రాభావం చుపుతుందని ఆ పరిస్థితులు మారాలని ఆమె అంటారు. మహిళ ఎంత ఉన్నత ఉద్యోగంలో ఉన్న కుటుంబ బాధ్యతలు పిల్లల పెంపకం వంటి విషయాలలో అమెదే కీలక పాత్ర.

### చిన్నారులకు యువతులకు సందేశం

సోషల్ మీడియా పట్ల అప్రమంత్తంగా ఉండాల్సిందేనని పేర్టటంట్స్ ఈ విషయంలో పిల్లలను గమనిస్తూ ఉం డాలని ఆమె సూచిస్తున్నారు. కరోనా తరువాత చదువులు కూడా మొబైల్ ఫోన్ల ద్వారానే జరుగుతున్నాయి కావున వాటిని పూర్తిగా పక్కన పెట్టలేమని జాగ్రత్తగా ఉండాలని అంటున్నారు. పిల్లలకు తప్పని సరిగా తల్లిదండ్రులు సమయాన్ని కేటాయించాలని దాని వల్ల పిల్లలు భరోసాగా ఉంటారని రోషిణి నమ్మకం. ఏదైనా సమస్య వస్తే బయటి వారికి కాకుండా పిల్లలు తల్లిదండ్రులతో పంచుకునే వాతావరణం ఉండాలని ఆమె అంటున్నారు.

## గీతం న్యాయకళాశాల ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

విశాఖపట్నం-ప్రభాతవార్త

అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ లా ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వక్తల ప్రసంగాలు మరియు విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్కూల్ ఆఫ్ లా డీన్, ప్రొఫెసర్ డా.ఎ.రాజేంద్ర ప్రసాద్ సభను ఉద్దేశించి ప్రసంగిస్తూ.. అంతర్జాతీయ మహిళా దినోత్సవం యొక్క పరిణామక్రమాన్ని వివరించారు. సమాజంలోని అన్ని వ్యవస్థల్లో మహిళలకు గౌరవాన్ని పెంపొందించాల్సిన అవసరం ఎంతో ఉందని ఆయన నొక్కి చెప్పారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం విశ్రాంత ప్రొఫెసర్ డాక్టర్ ఎన్. నిర్మల తన ప్రసంగంలో సమాజంలో మహిళల స్థానంపై చారిత్రక విశ్లేషణ చేశారు. ప్రాచీన సమసమాజాల నుండి, భూ యాజమాన్యం వల్ల లింగ వివక్ష మొదలైన పూర్వ-ఆధునిక వ్యవసాయ యుగం వరకు, వేద కాలం నుండి నేటి ప్రపంచ సాధికారత ఉద్యమాల వరకు ఆమె సమగ్రంగా వివరించారు. పాశ్చాత్య దేశాలలో మరియు భారతదేశంలో జరిగిన ప్రగతిశీల ఉద్యమాలను గుర్తు చేస్తూ, మహిళల రక్షణ కోసం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ చట్రాన్ని ఆమె కొనియాడారు. భారత నౌకాదళం (తూర్పు నౌకాదళ కమాండ్) డెప్యూటీ జడ్జి అడ్వొకేట్ జనరల్, లెఫ్టినెంట్ కమాండర్ చిప్పీ కె. దవాసియా సాయుధ దళాలలో తన ప్రయాణాన్ని విద్యార్థులతో పంచుకున్నారు. మిలిటరీ కోర్టులు మరియు సివిల్ కోర్టుల మధ్య ఉండే వ్యత్యాసాలపై ఆమె ఆసక్తికరమైన అంశాలను తెలియజేశారు. సాధికారత అనేది ఒక్కొక్కరికి ఒక్కో అర్థాన్ని ఇస్తుందని, సాయుధ దళాలు ఎలాంటి వివక్ష లేకుండా లింగ సమానత్వాన్ని ఎలా పాటిస్తాయో ఆమె వివరించారు. కార్యక్రమం చివరలో విద్యార్థులు అతిథులతో ముఖాముఖి నిర్వహించి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.అనంతరం న్యాయశాస్త్ర విద్యార్థులు ప్రదర్శించిన సాంప్రదాయ నృత్యాలు, నాటికలు మరియు సంగీత కచేరీలు అలరించాయి.

## మీబాధ్యతను శక్తి వంచన లేకుండా నెరవేర్చి పార్టీ భలోపేతానికి కృషిచేయండి - కె.కె రాజు



విశాఖపట్నం, మార్చి 7 ప్రభాతవార్త

వై.యస్.ఆర్ కాంగ్రెస్ పార్టీ అరుకు నియోజకవర్గం పరిశీలుకులుగా జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు చీపురుపల్లి నియోజకవర్గ పరిశీలకురాలుగా విశాఖ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పెడదా రమణి కుమారి, విశాఖ జిల్లా పార్టీ మున్సిపల్ విభాగం అధ్యక్షురాలుగా కోడిగుడ్ల పూర్ణిమ, శ్రీధర్, అనకాపల్లి జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శిగా గొండి సిద్దు నూతనంగా నియమితులైన సందర్భంగా విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు కె.కె రాజుని జిల్లా పార్టీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా కె.కె రాజు మాట్లాడుతూ పార్టీలో పదువులు పొందిన ప్రతి ఒక్కరూ పార్టీ బలోపేతానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ తూర్పు నియోజకవర్గ సమన్వయ కర్త మొల్లి అప్పారావు, 14వ వార్డు కార్పొరేటర్ అనిల్ కుమార్ రాజు,యువజన విభాగం జోనల్ అధ్యక్షుడు అంబటి శైలేష్, పి.నారాయణ,పుల్లేటి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## గంజాయి నేరాలపై మహారాణిపేట పోలీసుల ఉక్కుపాదం

### కొరపుట్‌లో ఏడాదిన్నరగా పరారీలో ఉన్న నేరస్తుడి పట్టివేత - సీఐ దివాకర్ యాదవ్ బృందం ప్రతిభకు సీపీ ప్రశంసలు

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



గంజాయి నేరాలపై మహారాణిపేట పోలీసులు ఉక్కుపాదం మోపుతున్నారు. ఏడాదిన్నర కాలంగా గంజాయి కేసులో తప్పించుకుని తిరుగుతున్న నేరస్తుడు మను మాహనాద్య (52) ను మహారాణిపేట పోలీసులు శనివారం ఒడిశా రాష్ట్రంలోని కొరపుట్ జిల్లాలో పట్టుకున్నారు. మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ నేతృత్వంలోని పోలీసు బృందం సమన్వయంతో చేసిన దర్యాప్తు, ముందస్తు ప్రణాళిక ఫలితంగా ఈ అరెస్టు సాధ్యమైంది. ఎన్డీపీఎస్ కేసులో చాలా కాలంగా తప్పించుకుని తిరుగుతున్న నేరస్తుడిని గుర్తించి పట్టుకోవడంలో పోలీసులు చాకచక్యాన్ని ప్రదర్శించారు.

### ఏడాదిన్నర తర్వాత నేరస్తుడి అరెస్టు

గంజాయి కేసులో నమోదైన ఎన్డీపీఎస్ కేసు తర్వాత మను మాహనాద్య పోలీసులకు చిక్కకుండా తప్పించుకుని తిరుగుతున్నాడు. అతని కదలికలపై ప్రత్యేక నిఘా పెట్టిన మహారాణిపేట పోలీసులు చివరకు కొరపుట్‌లో అతన్ని గుర్తించి అదుపులోకి తీసుకున్నారు.

### సీఐ దివాకర్ యాదవ్ ప్రతిభకు ప్రశంసలు

ఎన్డీపీఎస్ కేసుల్లో ఎప్పటినుంచో తప్పించుకుని తిరుగుతున్న నేరస్తులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరుస్తున్న మహారాణిపేట సీఐ దివాకర్ యాదవ్ పనితీరును అధికారులు అభినందించారు. నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి, డీసీపీ మణికంఠ, ఈస్ట్ ఏసీపీ లక్షణామూర్తిలు సీఐతో పాటు పోలీసు సిబ్బందిని అభినందించారు.

### గంజాయి రవాణా, విక్రయాలపై కఠిన చర్యలు

గంజాయి రవాణా, విక్రయాలపై మహారాణిపేట పోలీసులు కఠిన చర్యలు తీసుకుంటూ నేరస్తులపై ఉక్కుపాదం మోపుతున్నారు. ఎక్కడైనా గంజాయి అక్రమ రవాణా లేదా విక్రయాలు జరుగుతున్నాయనే సమాచారం అందిన వెంటనే కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మార్ పేట సిఐ దివాకర్ యాదవ్ హెచ్చరించారు. గంజాయి మాఫియాను అణిచివేయడంలో మహారాణిపేట పోలీసులు చూపుతున్న కట్టుదిట్టమైన చర్యలు ప్రజల్లో విశ్వాసాన్ని పెంచుతున్నాయని స్థానికులు అభిప్రాయపడుతున్నారు.

## ఇద్దరు పిల్లలతో మహిళ అదృశ్యం





(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

భర్తతో గొడవపడిన భార్య, ఇద్దరు పిల్లలతో ఇంటి నుండి బయటికి వెళ్లి అదృ శ్యం అయింది. శనివారం పోలీసులు తెలిపిన వివరాల మేరకు, కంచరపాలెం, రామ్మూర్తి పంతులుపేటలో నివాసముంటున్న దాసరి శ్రీనివాస్‌కు భార్య డి గౌరీ, ఇద్దరు పిల్లలు ఉన్నారు. భర్త శ్రీనివాస్ ఆటో నడుపుతూ కుటుంబాన్ని నెట్టుకు వస్తుండగా, భార్య గౌరీ ఈవెంట్ కార్యక్రమాలను నిర్వహిస్తూ ఉంటుంది. గత నెల 28న భార్యాభర్తకు మధ్య చిన్నపాటి గొడవ జరిగింది. అనంతరం భర్త శ్రీనివాస్, ఆటోతో బయటకు వెళ్లి, రాత్రి ఇంటికి చేరుకోగా ఇంటికి తాళం వేసి ఉండడాన్ని గుర్తించారు. దీంతో భార్య పిల్లల కోసం చుట్టుపక్కల ప్రాంతాల్లో, బంధువుల ఇళ్ల వద్ద వెతికిన ఫలితం లేకపోవడంతో స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సిఐ కె రవికుమార్ నేతృతంలో కంచరపాలెం ఏఎస్ఐ సుబేదా బేగం కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం..

విశాఖపట్నం-ప్రభాతవార్త

ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హోమియోపతిక్ ఫిజీషియన్స్ - విశాఖ జిల్లా శాఖ నందలి హోమియో వైద్యులు రేపటి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళల కొరకు ప్రత్యేకంగా మెగా ఉచిత హోమియో వైద్య శిబిరాన్ని రేపు ఆదివారం 8న, 9 గంటలకు నగరంలోని గోపాలపట్నం చేరువలో కోట నరవ గ్రామంలో రామాలయం యొక్క కమ్యూనిటీ హాల్ నందు నిర్వహించనున్నారు. విశాఖ శాఖ జిల్లాకు చెందిన మహిళా హోమియో వైద్యులు పాల్గొని స్త్రీల సమస్యలైన ఫైబ్రాయిడ్, పీ.సి.ఓ.డి, క్యాన్సర్లు, రుతు సంబంధ వ్యాదులు, అధిక రక్త స్రావాలు, రొమ్ములో వచ్చేగడ్డలు, మెనోపాజ్ సమస్యలు మరియు శారీరక, మానసిక వ్యాదులకు చికిత్సలు జరిపి ఒక నెలకు సరిపడా హోమియో మందులు పంపిణీ చేయుదురు. ఈ శిబిరంలో మహిళలకు అవసరమైన ప్రత్యేకంగా బోన్ డెన్సిటీ (శరీరం ఎముకల బలం)పరీక్షలు జరుపుతారు. సంస్థకు చెందిన మహిళా విభాగపు కన్వీనర్ డాక్టర్ జగధాత్రి, మరియు కార్య నిర్వాహక కార్యదర్శి డాక్టర్ సునీత వాకా ల ఆధ్వర్యంలో జరుగనున్న ఉచిత వైద్య సేవలను పొందాలని మహిళలకు తెలిపారు. వైద్య శిబిరం లో డాక్టర్ షీతల్ మదన్, డాక్టర్ మౌనిక, డాక్టర్ టి.యమున లు మహిళల గైనిక్ కేసులను, డాక్టర్ జి.రాజేంద్ర ప్రసాద్, డాక్టర్ పి.రాఘవేంద్రరావు లు మహిళల జనరల్ కేసులకు వైద్య సేవలందిస్తారని కార్యనిర్వహక కార్యదర్శి డాక్టర్ సునీత వాకా ఒక ప్రకటనలో తెలిపారు.

## విశాఖ అంతటా భద్రత, సమాజ అవగాహన బలోపేతం

(ప్రభాతవార్త-విశాఖపట్నం)

విశాఖ అంతటా భద్రత, సమాజ అవగాహనను బలోపేతం చేయడంతో పాటు సహకార ప్రయత్నాలను చర్చించేందుకు వివిధ పరిశ్రమ, వాణిజ్య సంఘాల నాయకులతో ఫలవంతమైన విశాఖపట్నం నగర భద్రతా మండలి (వీసీఎస్సీ) శనివారం సమావేశాన్ని చేపట్టింది. ఈ సమావేశం పోలీసు కమిషనర్, వీసీఎస్సీ ఛైర్మన్ డాక్టర్ శంకరబ్రత బాగ్చి, వీసీఎస్సీ డైరెక్టర్ డాక్టర్ గడగొట్టు సాంబశివరావు, వీసీఎస్సీ కోశాధికారి శ్రీనివాసరావు వయెట్ల, వీసీఎస్సీ కార్యదర్శి డాక్టర్ సజ్జ పాండురంగ ప్రసాద్ నాయకత్వ బృందం ఆధ్వర్యంలో జరిగింది. వ్యూహాత్మక దృష్టి, ముందుకు సాగే మార్గంపై ప్రెజెంటేషన్‌తో అసోసియేట్ డైరెక్టర్ సీమా సిక్రీ సమావేశాన్ని ప్రారంభించారు, భద్రత, సమాజ నిశ్చితార్థాన్ని ప్రోత్సహించేందుకు వివిధ రంగాలలో వీసీఎస్సీ ఇప్పటివరకు చేపట్టిన కీలక కార్యక్రమాలు, అవగాహన కార్యక్రమాలను హైలైట్ చేశారు. ఫోరమ్‌లలో సభ్యుల్లో యాంటీ-నార్కోటిక్స్ ఫోరం జాయింట్ సెక్రటరీ పవన్ కార్తీక్, సైబర్ సెక్యూరిటీ ఫోరం జాయింట్ సెక్రటరీ కిషోర్ దాసరి, రోడ్ సేఫ్టీ ఫోరం జాయింట్ సెక్రట సి. బాలసతీష్ పాల్గొన్నారు. ఈ సమావేశంలో సీఐఐ వైజాగ్ చాప్టర్, విశాఖపట్నం చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ, విశాఖ హోటల్ మర్చంట్ అసోసియేషన్, ఫార్మా అసోసియేషన్, లారీ అసోసియేషన్, అచ్యుతాపురం ఇండస్ట్రీస్ అసోసియేషన్, జెఎన్‌పీసీ పరవాడ, అదానీ గంగవరం పోర్ట్ తదితర అనేక సంఘాలు, పరిశ్రమల ప్రతినిధులు పాల్గొన్నారు. పోలీస్ కమిషనర్ డాక్టర్ శంకరత బాగ్చి నగర భద్రత, అభివృద్ధి కోసం చేపడుతున్న కీలక కార్యక్రమాలను హైలైట్ చేశారు. ట్రాఫిక్ నిర్వహణ వ్యవస్థ, మౌలిక సదుపాయాల విస్తరణ, మహిళల భద్రతా కార్యక్రమాలు, సైబర్ నేరాల అవగాహన, విపత్తు ప్రతిస్పందన సంసిద్ధతపై ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమాలను బలోపేతం చేయడంలో పరిశ్రమ సంఘాల మద్దతు, సహకారంపై ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. ఎసీఎస్సీ కార్యదర్శి డాక్టర్ సజ్జా పాండురంగ ప్రసాద్ సభ్యులను ఉద్దేశించి ప్రసంగించారు. వైజాగ్ అంతటా పౌర బాధ్యత, సామాజిక అవగాహన యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెప్పారు. రోడ్డు భద్రత, సైబర్ భద్రత మరియు యాంటీ-మాదకద్రవ్యాలపై అవగాహన సమావేశాలను చురుకుగా నిర్వహిస్తున్నందుకు ఫోరమ్‌ల జాయింట్ సెక్రటరీల కృషిని ఆయన ప్రశంసించారు. యాంటీ-మాదకద్రవ్యాల ఫోరమ్ జాయింట్ సెక్రటరీ శ్రీ పవన్ కార్తీక్, కళాశాలల్లో నిర్వహిస్తున్న మాదకద్రవ్యాల దుర్వినియోగ అవగాహన కార్యక్రమాల ప్రాముఖ్యత గురించి మాట్లాడారు మరియు విదేశీ ఉద్యోగ ఇంటర్వ్యూలను నిర్వహించే కన్సల్టెన్సీల కోసం కమిషనర్ కార్యాలయం నుండి చీా?పు పొందడం, పౌరులు మోసపూరిత ఉద్యోగ ఆఫర్ల బారిన పడకుండా నిరోధించడం గురించి హైలైట్ చేశారు. వైజాగ్ పారిశ్రామిక మరియు ఓడరేవు నగరంగా వేగంగా అభివృద్ధి చెందుతున్నందున రోడ్డు మౌలిక సదుపాయాలను మెరుగుపరచడం, ట్రాఫిక్ క్రమశిక్షణను బలోపేతం చేయవలసిన అవసరాన్ని వీసీఎస్సీ డైరెక్టర్ డాక్టర్ గడగొట్టు సాంబశివ రావు హైలైట్ చేశారు. ఈ సమావేశంలో ప్రాజెక్ట్ మేనేజర్ నవీన్ కుమార్ జె, బహుళ పరిశ్రమ, అసోసియేషన్ సంస్థల ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## నీతి ఆయోగ్ ప్రాంతీయ సెమినార్ ఏర్పాట్లు పకడ్బందీగా ఉండాలి

విశాఖపట్నం, మార్చి 07, ప్రభాతవార్త

ఆకాంక్షిత జిల్లాలు కార్యక్రమంలో భాగంగా మార్చి 9న విశాఖపట్నంలో నిర్వహించనున్న నితి ఆయోగ్ రీజినల్ బెస్ట్ ప్రాక్టీసెస్ సెమినార్ (సౌత్) ఏర్పాట్లను పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడుతూ సెమినార్‌కు ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, తెలంగాణ, అండమాన్ అండ్ నికోబార్ దీవుల రాష్ట్రాలు/కేంద్రపాలిత ప్రాంతాల నుంచి అధికారులు, ప్రతినిధులు హాజరుకానున్నందున అన్ని ఏర్పాట్లు సమన్వయంతో నిర్వహించాలని సూచించారు. మార్చి 9న రుషి కొండలోని ఏ1 గ్రాండ్ ది కన్వెన్షన్ వద్ద జరిగే ఈ సెమినార్‌కు దేశంలోని పలు రాష్ట్రాల నుంచి అధికారులు మార్చి 8న విశాఖపట్నం చేరుకొని, మార్చి 10న క్షేత్రస్థాయి పర్యటనల అనంతరం తిరిగి ప్రయాణం కానున్నారని తెలిపారు. వారికి రుషికొండ ప్రాంతంలోని హోటళ్లలో వసతి ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. విమానాశ్రయంలో ప్రతినిధుల స్వాగతానికి ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేయాలని, వారికి రవాణా సౌకర్యాలు సమయానికి అందుబాటులో ఉండేలా చూడాలని కలెక్టర్ ఆదేశిం చారు. అలాగే సెమినార్ వేదిక వద్ద శుభ్రత, భద్రత, ప్రథమ చికిత్స, నిరంతర విద్యుత్ సరఫరా వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. కార్యక్రమ నిర్వహణకు సంబంధించి చీఫ్ ప్లానింగ్ ఆఫీసర్ నోడల్ అధికారిగా వ్యవహరిస్తారని, సెమినార్ ఏర్పాట్ల కోసం భీమిలి ఆర్డీవోను ఏ1 గ్రాండ్ ది కన్వెన్షన్ వేదిక ఏర్పాట్ల ఇన్‌చార్జ్‌గా నియమించినట్లు తెలిపారు. వసతి, రవాణా, స్వాగతం, భద్రత, సమావేశ ఏర్పాట్లు తదితర అన్ని అంశాలను సమన్వయం చేయాలని ఆదేశించారు. లైజన్ అధికారులంతా తమ బాధ్యతలను జాగ్రత్తగా నిర్వ ర్తించాలని చెప్పారు. డయాస్, పబ్లిక్ అడ్రెస్ సిస్టమ్, ఎల్ఈడి స్క్రీన్లు, అలంకరణలు తదితర వేదిక ఏర్పాట్లను సమర్థంగా నిర్వహించాలన్నారు. నెట్‌వర్కింగ్ సౌకర్యాలను సంబంధిత అధికారులు సమ న్వయం చేయాల న్నారు. కార్యక్రమం సందర్భంగా ఏర్పాటు చేసే కంట్రోల్ రూమ్ అధికారులు ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అతిథులకు విశాఖపట్నంలోని వీఎంఆర్‌డీఏ అభివృద్ధి చేసిన ప్రదే శాలు, పార్కులు, ఆలయాలు ప్రదేశాలను సందర్శించేలా ప్రత్యేక సైట్ సీయింగ్ ఏర్పాట్లు చేయాలని కూడా అధికారులకు కలెక్టర్ సూచించారు. సమావేశంలో ఇన్చార్జి డీఆర్వో శేషశైలజ, ఆర్డీవోలు సుధాసాగర్, సంగీత్ మాథుర్, స్పెషల్ బ్రాంచ్ ఏడీసీపీ శ్రీనివాసరావు, సీపీవో శ్రీనివాసరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బ్యాంక్ బ్రాంచ్ ఆడిట్‌పై సీపీఈ సదస్సు

7వ పేజీ తరువాయి ..

విజయవంతం చేశారు. ఈ కార్యక్రమాన్ని బ్రాంచ్ చైర్మన్ సీఏ పట్నాల లోకేష్, సెక్రెటరీ సీఏ ఉజ్వల ఎంఎల్డీ, వైస్ చైర్మన్ సీఏ ఎన్.రామ్ నాయుడు, ట్రెజరర్ సీఏ పి. గురుమూర్తి, మేనేజింగ్ కమిటీ సభ్యులతో కలిసి నిర్వహించారు. అనుభవజ్ఞులు పాల్గొన్న అద్భుతమైన వేదిక సాంకేతిక సెషన్లలో చెన్నై నుంచి వచ్చిన అత్యంత అనుభవజ్ఞులైన సీఏ ఆర్.సుందరరాజన్, సీఏ ఎస్.రమేష్ ప్రసంగించారు. బ్యాంక్ ఆడిట్ అవలోకనం, అడ్వాన్సుల ధృవీకరణ, ఐఆర్ఏసీ నిబంధనలు, డాక్యుమెంటేషన్, ఎల్ఎఫ్ఎఆర్, సర్టిఫికేషన్లతో సహా బ్యాంక్ బ్రాంచ్ ఆడిట్‌ని ముఖ్యమైన అంశాలపై వారు లోతైన పరిశీలనతో సమీక్ష జరిపారు. వారి అనుభవాలను పంచుకున్నారు. సభ్యులు తమ వృత్తిపరమైన జ్ఞానాన్ని పెంపొందించుకునేం దుకు, రాబోయే బ్యాంక్ బ్రాంచ్ ఆడిట్ అసైన్మెంట్ల కోసం సిద్ధమయ్యేందుకు ఈ సెమినార్ అద్భుతమైన వేదికను అందించింది. ఈ సెమినార్లో చురుగ్గా పాల్గొని విజయవంతం చేసినందుకు ముఖ్య అతిథులు, వక్తలకు విశాఖపట్నం బ్రాంచ్ కృతజ్ఞతలు తెలిపింది.

## శరవేగంగా 'వీఎంఆర్డీఏ' రోడ్ల నిర్మాణ పనులు

విశాఖపట్నం-ప్రభాతవార్త

వీఎంఆర్డీఏ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానించే ప్రధాన రోడ్ల నిర్మాణ పనులు శరవేగంగా సాగుతున్నాయి. మరో మూడు నెలల్లో ఏడు రోడ్లను పూర్తిచేయాలనే లక్ష్యంతో యంత్రాంగం నిర్ణయించింది. భోగాపురం ఎయిర్‌పోర్టుకు అనుసంధానించే అడవివరం-శొంఠ్యాం రోడ్డు, బోయపాలెం రోడ్డు (పరదేశిపాలెం జంక్షన్-మంగమపేట), తాళ్ళవలస-కతివాడ రోడ్డు, శివ శక్తి రోడ్డు(హరిత ప్రాజెక్టు), గంభీరం రోడ్డు-1, గంభీరం రోడ్డు-2, చిప్పాడ(దివీస్) రోడ్డు నిర్మాణ పనులు 30 నుంచి 70 శాతం మేర పురోగతిలో వున్నాయి. ఈ రోడ్ల నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసేందుకు వీఎంఆర్డీఏ మెట్రోపాలిటన్ కమిషనర్ తేజ భరత్ ఎప్పటికప్పుడే ఇంజనీరింగ్ అధికారులను అప్రమత్తం చేస్తున్నారు. కొన్ని రోడ్లు నెలన్నర కాలంలో పూర్తి అయ్యే అవకాశముండగా.. మరికొన్ని రోడ్లు మాత్రం మూడు నెలలు సమయం పట్టే అవకాశమున్నట్టు తెలుస్తోంది. భూ సేకరణ, ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్, అటవీ క్లియిరెన్స్, జంగిల్ క్లియిరెన్స్ తదితరులు చేయాల్సి వుంది. ఇందులో భూ సేకరణ చేయడంలో జాప్యం జరిగే అవకాశమున్నట్టు తెలుస్తోంది. ఇప్పటికే రోడ్లకు అవసరమైన అత్యధిక భూమిని సేకరించారు. ఒక రోడ్డుకు మాత్రం భూ సేకరణకు నెలన్నర రోజులు సమయం పట్టే అవకాశమున్నట్టు చెబుతున్నారు. కాగా, ఈ రోడ్డు ప్రాజెక్టుల టెండర్లు 2025లో ఫైనల్ చేసి పనులు ప్రారంభించారు.

### అడవివరం-శొంఠ్యాం రోడ్డు 32 శాతం మేర పూర్తి

అడవివరం-శొంఠ్యాం రోడ్డును 8.02 కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్నారు. ఆరు లేన్లుతో వంద అడుగుల వెడల్పుతో ఈ రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. ఇప్పటికే 32 శాతం మేర రోడ్డు పనులు పూర్తయ్యాయి. ఈ ఏడాది మే 29వ తేదీ నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంగా పనులను శరవేగంగా చేపడుతున్నారు. 0.83 కిలోమీటర్ల మేర అటవీ క్లియరెన్స్ రావాల్సి వుండగా.. ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ కూడా చేపట్టాల్సి వుంది. ఈ కారణంగా కాస్త జాప్యం జరుగుతున్నట్టు తెలుస్తోంది.

### బోయపాలెం రోడ్డు పనులు 60 శాతం పూర్తి

బోయపాలెం రోడ్డు(పరదేశిపాలెం జంక్షన్-మంగమపేట) నిర్మాణ పనులు 3.10 కిలోమీటర్ల మేర పొడవున చేపడుతున్నారు. 80 అడుగుల వెడల్పుతో నాలుగు లేన్ల రోడ్డును నిర్మిస్తున్నారు. ఇప్పటికే 60 శాతం పూర్తి అయింది. వచ్చే నెల 30వ తేదీనాటికి పూర్తిచేయాలనే లక్ష్యంగా వీఎంఆర్డీఏ యంత్రాంగం వుంది. అయితే.. ఈ రోడ్డు నిర్మాణ పనులు మరింత త్వరితగతిని జరగాలంటే.. ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్‌ను త్వరగా చేపట్టాల్సి వుంది.

### తాళ్ళవలస-కతివాడ రోడ్డు పనులు 52 శాతం పూర్తి

తాళ్ళవలస-కతివాడ రోడ్డు నిర్మాణ పనులు 3.89 కిలోమీటర్ల మేర పొడవున చేపడుతున్నారు. 80 అడుగుల వెడల్పుతో నాలుగు లేన్ల రోడ్డును నిర్మిస్తున్నారు. ఇప్పటికే 52 శాతం పూర్తి అయినట్టు తెలుస్తోంది. ఈ ఏడాది మే 22వ తేదీ నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అయితే.. ఈ రోడ్డు నిర్మాణ పనులు మరింత త్వరితగతిని జరగాలంటే.. ప్రభుత్వ పాఠశాల భవనం షిఫ్టింగ్‌తో పాటు ఎలక్ట్రికల్ పోల్స్‌ను షిఫ్టింగ్ చేయాల్సి వుంది.

### శివ శక్తి రోడ్డు 46 శాతం పూర్తి

శివ శక్తి రోడ్డు(హరిత ప్రాజెక్టు) నిర్మాణ పనులు 1.67 కిలోమీటర్ల మేర పొడవున చేపడతున్నారు. 80/60 అడుగుల వెడల్పుతో నాలుగు లేన్ల రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది మే 15వ తేదీ నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంగా పనులు జోరుగా సాగుతుండగా, ఇప్పటికే 46 శాతం పనులు పూర్తి అయ్యాయి. మూడు ప్రాంతాల్లో టీడీఆర్ సమస్యలను తొలగించాల్సి వుందని తెలుస్తోంది. వీటితో పాటు ఎలక్ట్రికల్ పోల్స్‌ను షిఫ్టింగ్ చేయాల్సి వుంది.

### గంభీరం రోడ్డు-1 పనులు 66 శాతం పూర్తి

గంభీరం రోడ్డు-1 నిర్మాణ పనులు 1.46 కిలోమీటర్ల మేర పొడవున చేపడతున్నారు. 60 అడుగుల వెడల్పుతో రెండు లేన్ల రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. ఈ వచ్చే నెల 30వ తేదీ నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంగా పనులు జోరుగా సాగుతుండగా, ఇప్పటికే 66 శాతం పనులు పూర్తి అయ్యాయి. డీబీఎం అండ్ బీసీ లేయర్లు వేయాల్సి వుంది.

### గంభీరం రోడ్డు-2 పనులు 15 శాతం పూర్తి

గంభీరం రోడ్డు-2 నిర్మాణ పనులు 2.18 కిలోమీటర్ల మేర పొడవున చేపడతున్నారు. 60 అడుగుల వెడల్పుతో రెండు లేన్ల రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది మే 30వ తేదీ నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంగా పనులు జోరుగా సాగుతుండగా, ఇప్పటికే 15 శాతం మేర మాత్రమే పనులు పూర్తయ్యాయి. కొత్తగా మార్చిన ఎలక్ట్రికల్ పోల్స్ షిఫ్టింగ్ చేయాల్సి వుంది.

### ప్రగతిలో చిప్పాడ(దివీస్) రోడ్డు

చిప్పాడ(దివీస్) రోడ్డు నిర్మాణ పనులు 6.45 కిలోమీటర్ల మేర పొడవున చేపడతున్నారు. 80 అడుగుల వెడల్పుతో నాలుగు లేన్ల రోడ్డును ఏర్పాటు చేస్తున్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 30వ తేదీ నాటికి పూర్తిచేయాలనే లక్ష్యంగా పనులు చేపడతున్నారు. 2.80 కి.మీ వరకు 60 అడుగుల వెడల్పు రోడ్డు కోసం జంగిల్ క్లియరెన్స్ జరుగుతోంది. ఈ రోడ్డు ఏర్పాటుకు కొంత సమయం పట్టే అవకాశమున్నట్టు తెలుస్తోంది. నిర్ణయించిన సమయానికి పూర్తిచేయాలనే యోచనతో వీఎంఆర్డీఏ యంత్రాంగం వున్నట్టు తెలుస్తోంది.

## నూతన ప్రాంగణంలోకి విశాఖపట్నం..

7వ పేజీ తరువాయి ..

ఎల్.ఐ.సి.హౌసింగ్ ఫైనాన్స్ సంస్థ విశాఖపట్నం ఏరియా ఆఫీస్ కార్యాలయం ద్వారకా నగర్ మెయిన్ రోడ్ ఇస్నార్ ప్లాజా నుండి మొదటి అంతస్తు, జీవన్ సమృద్ధి, లెఫ్ట్ వింగ్, తిక్కన రోడ్ విశాఖపట్నం కు మారిన సందర్భంగా సౌత్ ఈస్టర్న్ రీజియన్ రీజియనల్ మేనేజర్ శ్రీ పి.సూర్యనారాయణ రావు గారు జ్యోతి ప్రజ్వలన చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ శుభ సందర్భంలో ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా 530 కోట్ల లక్ష్యంతో ఈ శాఖ పనిచేస్తోందన్నారు. దీనిని మరింతగా అభివృద్ధి చేయడానికి కృషి చేయాలన్నారు, ఏరియా మేనేజర్ శ్రీ వినయ్ వైభవ్ మాట్లాడుతూ వ్యాపార బృందాలు నగరంలో పర్యటించి ఇళ్ల వద్దకే సేవలు అందించేలా కృషి చేస్తున్నామన్నారు. మరియు ఈ కార్యక్రమంలో ఎల్.ఐ.సి .అఫ్ ఇండియా డివిజనల్ ఆఫీస్ విశాఖపట్నం యొక్క సీనియర్ డివిజనల్ మేనేజర్ శ్రీ శారద ప్రసాద్ దాస్, మరియు మార్కెటింగ్ మేనేజర్ శ్రీ వి.దివాకర రావు, ఎల్.ఐ.సి హౌసింగ్ ఫైనాన్స్ అసిస్టెంట్ రీజినల్ మేనేజర్ శ్రీ ఎం ర్. దినేష్, విశాఖపట్నం క్లస్టర్ హెడ్ శ్రీ సి.అరుణ్, విశాఖపట్నం మేనేజర్ ఆపరేషన్స్ శ్రీ పి.హరినారాయణ తదితర సిబ్బంది పాల్గొన్నారు

## సమాజ ప్రగతికి శక్తి మహిళలే..

7వ పేజీ తరువాయి ..

దినోత్సవం వేరు వేరు తేదీలలో ఆచరించబడింది. చికాగోలో 1908 మే 3, న్యూయార్క్లో 1909 ఫిబ్రవరి 28న జరిగాయి. 1910 ఫిబ్రవరి 27న రెండవ అంతర్జాతీయ సామ్యవాద సమావేశానికి ముందుగా 1910 ఆగస్టులో అంతర్జాతీయ మహిళా సమావేశం కోపెనహాగెన్ లో జరిగింది. అమెరికా సామ్యవాదులచే ఉత్తేజితులై, జర్మన్ సామ్యవాది లూయిస్ జియట్జ్ వార్షిక అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరపాలని ప్రతిపాదించగా సహ జర్మన్ సామ్యవాది క్లారా జెట్కిన్ సమర్ధించారు.౹6౭౹7౭ 17 దేశాలనుండి వచ్చిన 100 మహిళలు మహిళలకు ఓటుహక్కుతో పాటు సమానహక్కులు సాధించడానికి సరియైన వ్యూహమని అంగీకరించారు౹8౭ తదుపరి సంవత్సరం 1911 మార్చి 19న పదిలక్షలమంది పైగా ఆస్ట్రియా, డెన్మార్క్, జర్మనీ, స్విట్జర్లాండ్ దేశాలలో 1911 మార్చి 19 న మహిళా దినోత్సవం ఆచరించారు. ఆస్ట్రో-హంగేరియన్ రాజ్యంలో 300 పైగా ప్రదర్శనలు జరిగినవి. వియన్నాలో రింగ్ స్ట్రాసెలో ప్రదర్శన చేశారు. మహిళలు ఓటుహక్కు, ప్రభుత్వ పదవుల హక్కు అడిగారు. ఉపాధిలో లింగ విచక్షణ పద్ధతులను ప్రతిఘటించారు. అమెరికాలో ఫిబ్రవరి చివరి ఆదివారం మహిళా దినోత్సవం జరుపుకుంటూనే ఉన్నారు.

## విల్లా రామ్మోహన్ కుమార్‌కు ఘన సన్మానం



గాజువాక,మార్చి 7,ప్రభాతవార్త

మినిమం వేజెస్ బోర్డ్ మెంబర్‌గా నియమితులైన విల్లా రామ్మోహన్ కుమార్‌ను శనివారం గాజువాక టిడిపి కార్యాలయంలో విశాఖ పార్లమెంట్ టి.ఎన్.టి.యు.సి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన అభినందన సభలో టి.ఎన్.టి.యు.సి నేతలు నక్క లక్ష్మణరావు, కొర్రాయి నాగార్జునరావు, ప్రసాదుల శ్రీనివాసరావు మాట్లాడుతూ.. గత 40 ఏళ్లుగా కార్మిక శ్రేయస్సు కోసం, పార్టీ అభివృద్ధి కోసం రామ్మోహన్ కుమార్ చేసిన కృషికి ఈ పదవి తగిన గుర్తింపు అని కొనియాడారు. రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు కృషితో విశాఖకు అధిక సంఖ్యలో నామినేటెడ్ పోస్టులు రావడం శుభపరిణామన్నారు. సన్మాన గ్రహీత రామ్మోహన్ కుమార్ మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో ఇచ్చిన ఈ బాధ్యతను అసంఘటిత రంగ కార్మికుల కనీస వేతనాల అమలు, సమస్యల పరిష్కారానికి వేదికగా ఉపయోగిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి బలిరెడ్డి సత్యనారాయణతో పాటు డాక్‌యార్డ్, షిప్‌యార్డ్, హెచ్‌పీసీఎల్ తదితర సంస్థల కార్మిక నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## గాజువాక గ్రంథాలయంలో మహిళా దినోత్సవం

గాజువాక, మార్చి 7,ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గాజువాక శాఖ గ్రంథాలయంలో గ్రంథాలయ అధికారిణి బి.సూర్యకళ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. టైమ్స్ ఐకాన్, హెల్త్--26 కేర్ అవార్డు గ్రహీత డా.పూడి మానస ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మహిళలు మానసిక ఒత్తిడి లేకుండా చదవాలంటే మధ్యలో విరామం తీసుకుంటూ చదవడం మంచిదని ఆమె సూచించారు. ఈ సందర్భంగా ఎస్ఎస్ సిజిడి ద్వారా బోర్డర్ సెక్యూరిటీ ఫోర్స్ ఉద్యోగం సాధించిన ఇల్లాపు పూర్ణ గణేశ్వరిని సన్మానించారు. కార్యక్రమంలో మహిళలు, గ్రంథాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మౌలిక సదుపాయాలు కల్పించండి..

### -వార్డు కార్పొరేటర్‌కు రైల్వే ట్రాక్ సమీప నివాసితుల విన్నపం



గాజువాక,మార్చి 7,ప్రభాతవార్త

తమ ప్రాంతంలో ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించి, కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని 69వ వార్డు పరిధిలోని రైల్వే ట్రాక్ సమీప ప్రాంత ప్రజలు వార్డు కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డిని కోరారు. శనివారం కార్పొరేటర్ కార్యాలయంలో ఆయనను కలిసి తమ విన్నపాలను వివరించారు. వేసవి దృష్ట్యా తమ ప్రాంతంలో మంచినీటి సమస్య తీవ్రంగా ఉందని, తక్షణమే మంచినీటి సరఫరాను మెరుగు పరచాలని విజ్ఞప్తి చేశారు. ఏళ్ల తరబడి అద్దె ఇళ్లలోనే మగ్గిపోతున్నామని, ప్రభుత్వం స్పందించి ఇళ్ల నిర్మాణం లేదా పట్టాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని కోరారు. రైల్వే ట్రాక్ పరిసరాల్లో కనీస డ్రైనేజీ వ్యవస్థ లేక మురుగునీరు రోడ్లపైకి వస్తోందని, సిమెంట్ రోడ్లు వీధి దీపాలను ఏర్పాటు చేయాలని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ కాకి గోవిందరెడ్డి సానుకూలంగా స్పందిస్తూ.. సమస్యలను తక్షణమే జీవీఎంసీ అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని స్థానిక ప్రజలకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు ముఖ్య నాయకులు స్థానిక నివాసితులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ వజ్రప్రహార్..!

### రాష్ట్ర వ్యాప్తంగా మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ విజయవంతం

(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)



రాష్ట్రంలోని అన్ని పోలీస్ కమిషనరేట్, జిల్లాలలో ప్రత్యేక మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా మాదకద్రవ్యాల వినియోగం, అక్రమ రవాణా, సంబంధిత నేరాలను అరికట్టే లక్ష్యంతో డిజిపి హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, ఈగల్ చీఫ్ ఆకే రవి కృష్ణ, విశాఖపట్నం నగర పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆధ్వర్యంలో శనివారం ప్రత్యేక ఆపరేషన్‌ను విజయవంతంగా నిర్వహించారు.

### సౌత్ సబ్ డివిజన్ ఆధ్వర్యంలో విస్తృత తనిఖీలు

విశాఖపట్నం సిటీ సౌత్ సబ్ ఏసిపి వై. శ్రీనివాసరావు నేతృత్వంలో దువ్వాడ, స్టీల్ ప్లాంట్, గాజువాక ప్రాంతాల్లో ప్రత్యేక తనిఖీలు జరిగాయి. మాదకద్రవ్యాల వినియోగం అనుమానాస్పదమైన అద్దె ఇళ్లు, చిన్న ఖాళీ భవనాలు, హాట్‌స్పాట్ ప్రాంతాలలో సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో సౌత్ ఏసీపీ, దువ్వాడ, గాజువాక, స్టీల్ ప్లాంట్ సీఐలు, ఈగల్ టీమ్, నార్కోటిక్ డాగ్ స్క్వాడ్‌లతో సహా మొత్తం 40 మంది పోలీసు సిబ్బంది పాల్గొని విస్తృత తనిఖీలు చేపట్టారు.. ఈ ప్రత్యేక ఆపరేషన్లో 400 మంది వ్యక్తులు, 63 వాహనాలు, 20 ఇళ్ళు, 4 పాత ఎన్డిపిఎస్ నేరస్తుల ఇళ్ళు, 2 కన్స్యూమర్ల ఇళ్ళను విస్తృతంగా తనిఖీలు చేసి సరైన పత్రాలు లేని నాలుగు వాహనాలను స్వాధీనం చేసుకున్నారు..

### అవగాహన.. కౌన్సెలింగ్

రౌడీ షీటర్లు, సస్పెక్ట్ వ్యక్తులకు కౌన్సెలింగ్ నిర్వహించి, మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే ఆరోగ్య, సామాజిక, చట్టపరమైన దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. ప్రజలను డ్రగ్స్ రహిత సమాజం వైపు ప్రేరేపించడం ముఖ్య లక్ష్యంగా ఈ ఆపరేషన్ చేపట్టినట్టు పోలీసులు తెలిపారు. ఇందులో భాగంగా పోలీసు అధికారులు ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞతో మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా ప్రతిజ్ఞ చేయించగా, ప్రజల సహకారం ద్వారా సమాజాన్ని డ్రగ్స్ రహితంగా మార్చడంలో కీలక పాత్ర వహించగలమని పేర్కొన్నారు. డ్రగ్స్ గురించి ఏవైనా సమాచారం ఉంటే వెంటనే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972కి తెలియచేయాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఆపరేషన్ విజయవంతమైన తర్వాత, రాష్ట్రవ్యాప్తంగా మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు ఇదే విధమైన ప్రత్యేక చర్యలు నిరంతరం కొనసాగుతాయని సౌత్ ఏసిపి వై.శ్రీనివాసరావు తెలిపారు. వీటితో, ఆంధ్రప్రదేశ్ ప్రజల భద్రత, యువత రక్షణ కోసం ఆపరేషన్ వజ్రప్రహార్ విజయవంతంగా అమలులో ఉంది.

## మంగళపాలెం జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో ఆకస్మిక తనిఖీలు



దువ్వాడ, మార్చి 7, ప్రభాతవార్త

దువ్వాడ సమీపంలోని మంగళపాలెం జేఎన్ఎన్ ఎయుఆర్ఎం కాలనీలో శనివారం ఉదయం పోలీ సులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. సౌత్ సబ్ డివిజన్ ఏసీపీ శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీజీపీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న 'ఆపరేషన్ వజ్రం ప్రహార్' కార్యక్రమంలో భాగంగా ఈ తనిఖీలు చేపట్టారు. మత్తు పదార్థాల వినియోగం, అమ్మకాలు జరుగుతున్న ప్రాంతాలను గుర్తించడంతో పాటు గంజాయి హాట్స్పాట్ ప్రాంతాలపై ప్రత్యేకంగా పరిశీలించారు. కాలనీవాసులతో సమావేశమై మాదకద్రవ్యాలకు దూరంగా ఉండా లని ప్రతిజ్ఞ చేయించారు. అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అధికారులు సూచించారు. ఏసీపీ వెంట గాజువాక సిఐ పార్థసారధి పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## స్టేట్ బ్యాంకులో మహిళా దినోత్సవ వేడుకలు

విశాఖపట్నం, మార్చి 7 ప్రభాతవార్త



ఎక్కడ మహిళలు పూజించబడతారో అక్కడ దేవతలు ఉంటారని హెచ్.ఎల్.సి 2 ఏజీఎం కే. మల్లికార్జునరావు అన్నారు. శనివారం స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా హెచ్ ఎల్ సి 2 లో మహిళా దినోత్సవ వేడుకలు తెలంగాణ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిప్యూటీ కలెక్టర్ జే మాధవి పాల్గొన్నారు. ముందుగా డిప్యూటీ కలెక్టర్ మాధవి ఎస్బిఐ మహిళా ఉద్యోగులతో కలిసి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా ఉద్యోగులు తాము ఏ విధంగా విజయం సాధించి ఉద్యోగంలో స్థిరపడి పనిచేస్తున్నారు అనే విషయంపై మాట్లాడారు. ఇటు ఉద్యోగం అటు కుటుంబం నెట్టుకు రావడంపై వారు అభిప్రాయాలు తెలియజేశారు. అనంతరం ఏజీఎం కే మల్లికార్జున్ రావు మాట్లాడుతూ ప్రతి మహిళ తండ్రికి కూతురుగా, అన్నదమ్ములకు సోదరిగా, భర్తకు భార్యగా, పిల్లలకు తల్లిగా తమ ప్రతిభ చూపిస్తున్నారని చెప్పారు. తనకు ఎంత బాధ ఉన్నా అందరికీ సేవ చేస్తూ కుటుంబ విజయానికి దోహదపడుతున్నట్లు చెప్పారు. ముఖ్య అతిథి డిప్యూటీ కలెక్టర్ జై మాధవి మాట్లాడుతూ ప్రతి మహిళ తన కాలుపై తాను నిలబడేటట్టు ఉండాలని ఆమె పిలుపునిచ్చారు. అదేవిధంగా కుటుంబ గౌరవాన్ని కాపాడే విధంగా ప్రతి మహిళ పిల్లలను ఉన్నదిగా దిద్దాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ బసవ శ్రీనివాసరావు తోపాటు ఎస్బిఐ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మత్తు రహిత సమాజాన్ని నిర్మిద్దాం

### ఈస్ట్ ఏసీపీ కె.లక్ష్మణమూర్తి -విశాఖ ఈస్ట్ సబ్ డివిజన్‌లో మెగా కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్



(విశాఖ క్రైమ్ - ప్రభాతవార్త)

రాష్ట్రంలో మాదకద్రవ్యాల వ్యాప్తిని అరికట్టేందుకు కొనసాగుతున్న ఆపరేషన్ వజ్రప్రహార్ కింద, విశాఖ ఈస్ట్ సబ్ డివిజన్‌లో శనివారం ఉదయం టూటౌన్, కొబ్బరితోట, బౌదరారోడ్డు తదితర ప్రాంతాల్లో విస్తృత కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించబడింది. ఈ ఆపరేషన్‌ను డీసీపీ 01 మణికంఠ చందోలు నేతృత్వంలో, పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చి ఆదేశాల మేరకు, ఈగల్ టీమ్ విజయవంతంగా అమలు చేసింది. టూటౌన్ సీఐ వీ.వీ.సీ.ఎం. ఎర్రం నాయుడు, ఈగల్ సీఐ టీ.కళ్యాణి నేతృత్వంలో అనుమానాస్పద వ్యక్తుల ఇళ్లలోనూ,రౌడీ షీటర్ల ఇళ్లలోను,హోటళ్లు, లాడ్జిలు, దుకాణాలను విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.. ఈ ఆపరేషన్లో రెండు గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా ఈస్ట్ ఏసీపీ లక్ష్మణమూర్తి మాట్లాడుతూ, ప్రతి వర్గానికి చెందిన ప్రజలు గంజాయి, ఇతర మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే వ్యక్తిగత, కుటుంబ, సామాజిక నష్టాలు గురించి అవగాహన పొందాలని, వాటిని నిర్మూలించేందుకు కృషి చేయాలని సూచించారు. మాదకద్రవ్యాల విక్రయాలు లేదా వినియోగంపై సమాచారం ఉంటే ఏపీ టోల్ ఫ్రీ నంబర్ 1972కి తెలియజేయాలని కోరారు. ఇచ్చే సమాచారాన్ని పూర్తి గోప్యంగా ఉంచుతారని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు మన్మధరావు, అప్పలనాయుడు, శ్రీలక్ష్మి, బాలకృష్ణ, అశ్విని, కిరణ్ కుమార్, గణేష్, ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఏసీపీ లక్ష్మణమూర్తి, సీఐలు ప్రజలతో "మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా" ప్రతిజ్ఞ చేయించారు. సమాజాన్ని డ్రగ్ రహితంగా మార్చడంలో ప్రజల సహకారం అత్యంత కీలకం అని అధికారులు సూచించారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

గాజువాక, మార్చి7,ప్రభాతవార్త



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా బీసీ రోడ్డులోని అగ్నికుల క్షత్రియ కల్యాణ మండపంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గాజువాక నియోజకవర్గ మహిళా విభాగం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక నియోజకవర్గ సమన్వయకర్త తిప్పల శ్రీనివాస దేవన్ రెడ్డి, తిప్పల ఎమిలీ జ్వాల దంపతులు, జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు పేడాడ రమణి కుమారి హాజరై మహిళలను అభినందించారు. మహిళలు సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తున్నారని వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో పల్లా చినతల్లి, జమునా రాణి, ఎల్లిపోగుల వరలక్ష్మి, కొయ్య భారతి, రామలక్ష్మి, తిప్పల స్వాతిరెడ్డి, నేలపాటి సత్యవతి, ఒమ్మి ఈశ్వరి, కనకలక్ష్మి, జుత్తు లక్ష్మి తదితరులు పాల్గొని మహిళా దినోత్సవాన్ని ఉత్సాహంగా జరుపుకున్నారు.

## తునివలస బంగారమ్మ తల్లి ఉత్సవాలకు చురుగ్గా ఏర్పాట్లు



పద్మనాభం, మార్చి 7,ప్రభాతవార్త

మండలంలో తునివలస గ్రామలో విజయనగరం, సింహాచలం రోడ్డ వద్ద కొలువు దీరిన బంగారమ్మ తల్లి ఉత్సవాలకు అవసరమైన ఏర్పాట్లును గ్రామ పెద్దలు చురుగ్గా నిర్వహిస్తున్నారు. ఈ నెల 9న తొలేళ్లు, 10న అనుపోత్సవానికి మూడు జిల్లాల నుండి భక్తులు రానున్న సందర్భంగా ఏర్పాటు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా బారికేడ్లు, వాహనాలకు పార్కింగ్ స్థలాలను గుడి పరిసర ప్రాంతాలలో శుభ్రం చేసారు. అలాగే గుడికి సున్నాలు, రంగులు వేసి అందంగా తయారు చేసారు. రెండు రోజులలో బారీ సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్లు గ్రామ పెద్దలు అల్లు అప్పలరాజు, అట్టాడ అప్పారావు, చిట్టిబాబు, వి.అప్పలనాయుడు, ఎ రామారావు, రమణ చెప్పారు.

## రెయిన్ బో ఆసుపత్రిలో హై రిస్క్ ప్రసూతి యూనిట్ ప్రారంభం

ఆరిలోవ, మార్చి 7, ప్రభాతవార్త




నవజాత శిశువుల సంరక్షణలో సత్ఫలితాలు అందిం చడంలో హైరిస్క్ ప్రసూతి యూనిట్లు చాలా కీలకమైన వని ఆంధ్ర మెడికల్ కాలేజ్ మాజీ ప్రొఫెసర్, గైనకాలజీ విభాగం అధిపతి డాక్టర్ కే సుబ్బరాజు అన్నారు. శనివారం ఆరిలోవ హెల్త్ సిటీలో రెయిన్బో చిల్డ్రన్స్ ఆసుపత్రిలో హై రిస్క్ ప్రసూతి యూనిట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ జిల్లాలోని మొదటిసారిగా ప్రసుతి హైరిస్ యూనిట్ ఏర్పాటు చేయడం హర్షదాయకమన్నారు. సంక్లిష్టమైన ప్రసవాలను పరిష్కరించే దిశగా ఈ యూనిట్ తగానో దోహదపడుతుందని అన్నారు. దశాబ్దం క్రితం 30 వారాల తల్లులకు క్షేమంగా ప్రీ మెచ్యూర్ ప్రసవం చేయడం కొంత కష్టంగా ఉండేది అన్నారు. కానీ నేడు ఆధునిక వైద్య సాంకేతిక పరి జ్ఞానంతో 25-26 వారాలు నిండిన తల్లులకు బిడ్డకు క్షేమంగా ఉండేలా రెయిన్బో ప్రసవాలను చేయ గలుగుతుందని అన్నారు. ప్రధానంగా సంక్లిష్టమైన ప్రసవాలలో ఎదురయ్యే కామెర్లు తల సేమియా, సికిల్ సెల్ అనీమియా,మూత్రపిండాల సమస్యలు రక్తపోటు మధుమేహము గుండె జబ్బులు వంటి క్లిష్టమైన సమస్యలు పరిష్కరించడానికి ఈ కొత్త యూనిట్ సిద్ధంగా ఉందని రెయిన్బో సీనియర్ గైనకాలజిస్ట్ డాక్టర్ చొప్పున రాగ సుధా అన్నారు. రెయిన్బో గైనకాలజిస్ట్ డాక్టర్ అల్లు నిహారిక మాట్లాడుతూ తమ ఆసుపత్రిలో ఉన్న బహుళ వైద్య బృందాలను నైపుణ్యంతో క్లిష్టమైన పరిస్థితుల్లో కూడా ప్రసవాలను చేయగలు గుతున్నామన్నారు. గైనకాలజిస్ట్ డా.ఎంవిఆర్ శైలజ మాట్లాడుతూ హైరిస్క్ గర్భాలను నిర్వహిం చడానికి ప్రతి దశలోనూ జాగ్రత్తగా పర్యవేక్షణ సకాలంలో వైద్యం నిర్ణయాలు అవసరమన్నారు. ఈ నూతన యూనిట్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డాక్టర్ రాధాకృష్ణ, రెయిన్బో ఆస్పత్రి వైద్య బృందం పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలు నియంత్రనే ప్రధాన ధ్యేయంగా కార్డన్ సెర్చ్



ఆరిలోవ, మార్చి7, ప్రభాతవార్త

మాదకద్రవ్యాలు నియంత్రణలో భాగంగా మెగా కార్డన్ దేని పురస్కరించుకొని ద్వారకా ఏసిపి అన్నెపు నరసింహమూర్తి సారధ్యంలో ఆరిలోవ సిఐ హెచ్.మల్లేశ్వరరావు,సిబ్బంది శనివారం వేకువ జాము నుండి విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. మాదకద్రవ్యాల వినియోగం,అక్రమ రవాణా సంబంధిత నేరాలను అరికట్టడమే లక్ష్యంగా ఈ ప్రత్యేక తనిఖీలు ఆరిలోవ పరిధిలో శ్రీకాంత్ నగర్ జే ఎన్ యు ఆర్ ఎం కాలనీ ప్రాంతాల్లో జరిపారు. ఆపరేషన్ వజ్రప్రహార్ లో భాగంగా కాలనీలో నివాసం ఉంటున్న కొందరు గృహాలకు వెళ్లి ఆకస్మిక తనిఖీలు జరిపి ప్రజల వివరాలు, వాహనాల వివరాలు తెలుసు కున్నారు. అనుమానాస్పద వ్యక్తులపై ప్రత్యేక పరిశీలన చేశారు. మొత్తం 230 మంది వ్యక్తులను, 85 వాహనాలను తనిఖీ చేసి సరైన పత్రాలు లేని 16 వాహనాలను స్వాధీనం (సీజ్) చేశారు. అలాగే రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీట్లు ఉన్న వ్యక్తులను స్పాట్ లో పిలిపించి వారికి కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసు అధికారులు ప్రజలకు మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాల గురించి అవగాహన కల్పించారు. గంజాయి ఇతర మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, కుటుంబ వ్యవస్థపై తీవ్ర ప్రభావం చూపుతుందని వివరించారు.ప్రజలు తమ పరిసర ప్రాంతాల్లో గంజాయి, ఇతర మాదకద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉంటే ఏపీ ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కు సమాచారం అందించాలని ఏసీపీ అన్నెపు నరసింహ మూర్తి విజ్ఞప్తి చేశారు.పోలీసు అధికారులు, సిబ్బంది ప్రజలతో కలిసి ఆపరేషన్ వజ్రప్రహార్ ప్రతిజ్ఞ నిర్వహించి మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా పోరాడతామని ప్రతిజ్ఞ చేశారు.

## ఈపీడీసీఎల్ లైన్మేన్ కు జాతీయ అవార్డు

విశాఖపట్నం, మార్చి 07, ప్రభాతవార్త



ఏపీఈపీడీసీఎల్ లైన్మెన్‌గా అత్యుత్తమ పనితీరు కనబరచిన గాజువాక లైన్ ఇన్స్పెక్టర్ బి. సింహాచలం జాతీయస్థాయిలో ఉత్తమ లైన్మెన్ అవార్డు ను సాధించారని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమ, గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు ఎంతో శ్రమిస్తున్న లైన్మేన్ల సేవలను గుర్తించి వారికి ధన్యవాదాలు తెలిపేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆధ్వర్యంలో థాంక్ ఏ లైన్మేన్ పేరిట లైన్మేన్ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఏటా మార్చిలో నిర్వహిస్తోందని సీఎండీ తెలిపారు. సంస్థ పరిధిలోని అన్ని సర్కిళ్లలో లైన్మెన్ దివస్ ను ఘనంగా నిర్వహించామని తెలిపారు. వర్షాలు, వరదలు, తుఫాన్ వంటి ప్రతికూల పరిస్థితులలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అంకితభావంతో రేయింబవళ్ళు పని చేస్తూ విద్యుత్ వెలుగులు అందించేందుకు కృషి చేస్తున్న లైన్మేన్లకు సీఎండీ లైన్మేన్ దివస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేసేందుకు ఈపీడీసీఎల్ అన్ని చర్యలు తీసుకుంటోందని లైన్మేన్లు విధి నిర్వహణలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఢిల్లీలో శనివారం జరిగిన లైన్మేన్ దివస్ కార్యక్రమంలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ ఘనశ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా ఏపీఈపీడీసీఎల్ లైన్మేన్ గా అత్యుత్తమ పనితీరు కనబరిచి ఉత్తమ లైన్మేన్ అవార్డు ను అందుకున్న బి.సింహాచలం తో పాటు, ఉత్తమ లైన్మేన్లు గా ప్రశంసలు పొందిన విజయనగరం సర్కిల్‌కు చెందిన కె.రాజు, వెస్ట్ గోదావరి సర్కిల్ జె.జానకిరాముదు కు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ లైన్మేన్లకు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, ఎస్.హరిబాబు, సీజీఎం వి.విజయలలిత శుభాకాంక్షలు తెలిపారు.

## మమతాను రాగాలకు చిరునామా మహిళ

### ఉమెన్స్ డే అవార్డుల ప్రధానోత్సవములో అతిథులు



డాబాగార్డెన్స్.. మార్చి 7 ప్రభాతవార్త

విద్యా,విజ్ఞాన, సామాజిక సేవా రంగాల్లో అత్యున్నత ప్రతిభను కనపరుస్తూ ప్రపంచవ్యాప్తంగా మహిళలు జేజేలు అందుకుంటున్నారని నగర పోలీస్ కమిషనర్ శంఖ బ్రత బాగ్చి పేర్కొన్నారు. ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రజాపిత బ్రహ్మకుమారీస్ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం శనివారం ఉదయం వీజెఎఫ్ ప్రెస్ క్లబ్‌లో విభిన్న రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న 30 మందికి ఇన్స్పైర్ వుమన్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ప్రౌడ్ ఆఫ్ వైజాగ్ అవార్డులతో సత్కరించింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బాగ్చి మాట్లాడుతూ మమతాను రాగాలకు చక్కని చిరునామా మహిళలే అన్నారు. అన్ని రంగాల్లోనూ మగవారితో పోటీ పడుతూ అన్ని వర్గాల ప్రశంసలు అందుకుంటున్నారని అభినందనలు తెలియజేశారు. గౌరవ అతిథిగా హాజరైన జిల్లా పర్యాటక శాఖాధికారిమాధవి మాట్లాడుతూ అంకిత భావం, క్రమశిక్షణతో కూడిన విధులను నిర్వహిస్తూ సత్ఫలితాల సాధనలో మహిళలు ముందుండడం గర్వకారణం అన్నారు. జిల్లా కలెక్టర్ హరీందర్ ప్రసాద్ సతీమణి దివ్య మాట్లాడుతూ సానుకూల ధృక్పథం అలవరుచుకుంటే విజయాలు సులువుగా చెంత చేరుతాయన్నారు. విమర్శలను పట్టించుకోకుండా ముందుకు సాగినప్పుడు మరిన్ని విజయాలు సొంతం చేసుకోవచ్చనన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉన్నారని గతంతో పోల్చుకుంటే ప్రస్తుతం అన్ని రకాల స్వేచ్ఛ.. సదుపాయాలు కలిగి ఉండడంతో పాటు స్ఫూర్తిదాయకమైన పాత్ర పోషిస్తున్నారు అన్నారు.. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టులు ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ మానవుల్లో మహనీయులు మహిళలే అని అభివర్ణించారు. సామాజిక ప్రగతికి మహిళల భాగస్వామ్యం ప్రశంసనీయమైనదన్నారు. ప్రజాపిత బ్రహ్మకుమారిస్వరీయ విశ్వవిద్యాలయం హెచ్.బి.కాలనీ బ్రాంచ్ నిర్వహకురాలు బి.కె.రామేశ్వరి మాట్లాడుతూ జీవన నావను నడిపించటం నుంచి విశ్వ వేదికలపై ప్రగతి ప్రణాళికలను రూపొందించే వరకు మహిళలు తమ నైపుణ్యాన్ని చాటుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో జాతీయ జానపద కొరియోగ్రాఫర్ సీనియర్ జర్నలిస్ట్ ఆర్. నాగరాజ్ పట్నాయక్, కార్పొరేటర్ కందుల నాగరాజు, ప్రముఖ సంఘ సేవకురాలు లక్ష్మి భార్గవి తదితరులు పాల్గున్నారు. ఈ సందర్భంగా" ఇన్స్పైర్ ఆఫ్ ఆంధ్ర 'అవార్డులను బిగ్ బాస్ ఫేమ్ దమ్ము శ్రీజ, ఉపాధ్యాయురాలు హిల్డా మాత్యు (ఎస్ఎఫ్ఎస్ స్కూల్) వి.విజయవేణి (ఏయూ జర్నలిజం శాఖ), సీతా మహాలక్ష్మి (సావిత్రి భాయ్ పూలే ట్రస్ట్) డి.మాణిక్యంభ ( సీనియర్డ్ జర్నలిస్ట్) ప్రౌడ్ ఆఫ్ వైజాగ్ అవార్డులను జర్నలిస్టు జామి వరలక్ష్మి, ఎస్. అనురాధ, రాణి దేవళ్ల, పి.విజయలక్ష్మి, పి.వీర లత, ఎం.శ్రీ దేవిక రాణి, శరా జ్యోతిలకు అందజేశారు. యువ న్యాయ వాదులు చెన్నా ప్రమోధిని, పిళ్ళా జానకి ప్రవల్లిక, డా.ఎం.శ్రీ హర్షిత, ఉపాధ్యాయులు డి.దేవి శ్రీ లత, నీరజ మణిభూషణ్ లు అందుకున్నారు. ఈ సందర్భంగా స్కూల్ ఆఫ్ థియేటర్ ఆర్ట్స్ చెందిన ఎన్ జోషిత, విష్ణుప్రియ, గీతికలు చేసిన జానపద నృత్యాలు ఆకట్టుకున్నాయి.

## ఆర్థిక స్వావలంబనతోనే మహిళా సాధికారత

గాజువాక,మార్చి 7,ప్రభాతవార్త



మహిళలు సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటూ, ఆర్థిక స్వావలంబన సాధించాలని నవజ్యోతి 'మ్యాక్స్' సొసైటీ డైరెక్టర్ సిస్టర్ సెలిస్టినా, ఎన్ఎస్ఎస్ జిల్లా నోడల్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి పిలుపునిచ్చారు. శనివారం స్థానిక నవజ్యోతి కార్యాలయంలో నిర్వహించిన మహిళా దినోత్సవ వేడుకల్లో వారు మాట్లాడారు. మహిళలు తమ నైపుణ్యాలను పెంచుకుని, లభించే అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా టైలరింగ్, కంప్యూటర్ శిక్షణ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికెట్లు అందజేశారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు. మహిళల సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. కార్యక్రమంలో సిస్టర్ థెరిసిలిన్, సిస్టర్ హేమ, వై.అనసూయా దేవి, ముస్తారి బేగం తదితరులు పాల్గొన్నారు.

## ఆనందపురంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



ఆనందపురం, మార్చి7, ప్రభాతవార్త

ఆనందపురం గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని విద్యార్థుల తల్లి దండ్రులకు క్రీడా పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గైనకాలజిస్ట్ డాక్టర్ చందక స్వాతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. డాక్టర్ స్వాతి మాట్లాడుతూ, సమాజంలో స్త్రీల బాధ్యతలను గుర్తు చేస్తూ, మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని కొనియాడారు. ప్రతి మహిళా అవకాశం ఉన్నంత వరకు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేయాలని, పది మందికి అవకాశాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ వేడుకల్లో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రుల కోసం క్రికెట్, కబడ్డీ పోటీలను నిర్వహించి విజేతలకు డాక్టర్ స్వాతి బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ది ఐ స్కూల్ డైరెక్టర్ కాకర సురేష్ కుమార్, ప్రిన్సిపాల్ కుప్ప లహరి, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## భీమిలిలో పేకాట శిబిరంపై టాస్క్ ఫోర్స్ పోలీసుల మెరుపు దాడి

### రామునాయుడు పేటలో ఆరుగురు పేకాట రాయుళ్లు అరెస్ట్

### - రూ. 20,100 నగదు స్వాధీనం

(విశాఖ క్రైమ్ -ప్రభాతవార్త)



పేకాట స్థావరం పై సిటీ టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేశారు. టాస్క్ ఫోర్స్ సిఐ భాస్కర్ రావు నేతృత్వంలోని సిటిఎఫ్ సిబ్బంది శనివారం భీమిలి ప్రాంతంలోని రాము నాయుడు పేటలో నిర్వహించిన దాడిలో ఆరుగురు పేకాట రాయుళ్లను అదుపులోనికి తీసుకున్నారు.. వారి నుంచి రూ.20,100 నగదు స్వాధీనం చేసుకున్నారు. తదుపరి విచారణ నిమిత్తం నిందితులను భీమిలి పోలీసులకు అప్పగించారు.

## ఈపీడీసీఎల్ లైన్మేన్‌కు జాతీయ అవార్డు

విశాఖపట్నం, మార్చి 07, ప్రభాతవార్త



ఏపీఈపీడీసీఎల్ లైన్మెన్‌గా అత్యుత్తమ పనితీరు కనబరచిన గాజువాక లైన్ ఇన్స్పెక్టర్ బి.సింహాచలం జాతీయస్థాయిలో ఉత్తమ లైన్మెన్ అవార్డును సాధించారని సంస్థ సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి పేర్కొన్నారు. వ్యవసాయ, వాణిజ్య, పరిశ్రమ, గృహ వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించేందుకు ఎంతో శ్రమిస్తున్న లైన్మేన్ల సేవలను గుర్తించి వారికి ధన్యవాదాలు తెలిపేందుకు కేంద్ర విద్యుత్ మంత్రిత్వ శాఖ కు చెందిన సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ ఆధ్వర్యంలో థాంక్ ఏ లైన్మేన్ పేరిట లైన్మేన్ దివస్ కార్యక్రమాన్ని ప్రతి ఏటా మార్చిలో నిర్వహిస్తోందని సీఎండీ తెలిపారు. సంస్థ పరిధిలోని అన్ని సర్కిళ్లలో లైన్మెన్ దివస్ ను ఘనంగా నిర్వహించామని తెలిపారు. వర్షాలు, వరదలు, తుఫాన్ వంటి ప్రతికూల పరిస్థితులలో కూడా తమ ప్రాణాలను సైతం లెక్క చేయకుండా అంకితభావంతో రేయింబవళ్ళు పని చేస్తూ విద్యుత్ వెలుగులు అందించేందుకు కృషి చేస్తున్న లైన్మేన్లకు సీఎండీ లైన్మేన్ దివస్ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. భద్రతా ప్రమాణాలు కచ్చితంగా అమలు చేసేందుకు ఈపీడీసీఎల్ అన్ని చర్యలు తీసుకుంటోందని లైన్మేన్లు విధి నిర్వహణలో అవసరమైన జాగ్రత్తలు పాటించాలని ఈ సందర్భంగా సూచించారు. ఢిల్లీలో శనివారం జరిగిన లైన్మేన్ దివస్ కార్యక్రమంలో సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ ఘనశ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా ఏపీఈపీడీసీఎల్ లైన్మేన్‌గా అత్యుత్తమ పనితీరు కనబరిచి ఉత్తమ లైన్మేన్ అవార్డును అందుకున్న బి.సింహాచలంతో పాటు, ఉత్తమ లైన్మేన్లుగా ప్రశంసలు పొందిన విజయనగరం సర్కిల్ కు చెందిన కె.రాజు, వెస్ట్ గోదావరి సర్కిల్ జె.జానకిరాముదు కు శుభాకాంక్షలు తెలిపారు. ఉత్తమ లైన్మేన్లకు సీఎండీ పృథ్వీతేజ్ ఇమ్మడి, సంస్థ డైరెక్టర్లు టి.వి.సూర్యప్రకాష్, టి.వనజ, ఎస్.హరిబాబు, సీజీఎం వి.విజయలలిత శుభాకాంక్షలు తెలిపారు.




సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ చైర్మన్ ఘనశ్యామ్ ప్రసాద్ చేతుల మీదుగా ఉత్తమ లైన్మేన్ అవార్డును అందుకున్న బి.సింహాచలం (విశాఖపట్నం-ప్రభాతవార్త)




# విధి నిర్వహణలో నిర్లక్ష్యంచేస్తే ఉపేక్షించేది లేదు..

- సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే రేగం

**డుంబ్రిగుడ, మార్చి 7, (ప్రభాతవార్త)**




విధి నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని స్థానిక ఎమ్మెల్యే రేగం మత్స్య లింగం హెచ్చరించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ మందిరంలో ఎంపీపీ భాక. ఈశ్వరి అధ్యక్షతన శనివారం మండల సర్వసభ్య సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని, ఎవరి పని వారు సక్రమంగా చేయకపోతే ప్రజలు ఎందుకు అధికారులను నిలదీస్తారని ఎమ్మెల్యే ప్రశ్నించారు. మండల సర్వసభ్య సమావేశం అంటే మండల గిరిజనుల అభివృద్ధి కోసం చర్చించే వేదికని అటువంటి సమావేశంలో అధికారులు సమయపాలన పాటించకుండా ఆలస్యంగా హాజరవడం సరికాదు అన్నారు. సమావేశానికి గైరాజర్ అయినా అధికారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపించాలని ఎంపీడీవో విశ్వనాథంకు ఎమ్మెల్యే ఆదేశించారు. 1/70 భూబదలయింపు చట్టంను రెవిన్యూ అధికారులు పటిష్టంగా అమలు పరచాలని అక్రమ కట్టడాలు నిర్మిస్తే వెంటనే కూల్చే విధంగా చూడాలన్నారు. అక్రమంగా తరలించే ఇసుక రిచ్ లను కూడా అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని తాసిల్దార్ త్రివేణికు ఆదేశించారు. గసభ పంచాయితీ జంగిడి వలస,, సిమ్లిగూడ గ్రామాల్లో పూజిస్తాయి శాశ్వత భవనం లేక ఆ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు ఆరు బయట చదువులను కొనసాగిస్తున్నారని గత సమావేశంలో కూడా దీనిపై చర్చించడం జరిగిందని, ఇప్పటికి కూడా ఎటువంటి పనులు చేపట్టలేదని గసభ పంచాయితీ సర్పంచ్ పి సునీత అధికారులను నిలదీశారు. పంచాయతీ పరిధిలోని గ్రామాల్లో ఎటువంటి అభివృద్ధి పనులు జరిగిన స్థానిక ప్రజాప్రతినిధులకు భాగస్వామ్యం చేయాలని కంద్రం పంచాయతీ సర్పంచ్, సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షుడు కె హరి అధికారులను సూచించారు. అనంతరం పంచాయతీ సర్పంచ్ లకు పదవి కాలం ముగియడానికి దగ్గర పడటంతో చివరి సమావేశం కావడంతో ఎంపీపీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే శాలువాలను కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో విశ్వనాథం, వైస్ ఎంపీపీలు ఎస్ ఆనంద్, లలిత, ఎంపీటీసీ సభ్యులు సర్పంచులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## డీఎస్పీ అభిషేక్ నేతృత్వంలో కార్డన్ సెర్చ్

- మాల సింగరం గ్రామంలో ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు
- డ్రగ్స్, గంజాయి, సారాలపై అవగాహన

**అరకు రూరల్, మార్చి 7, ప్రభాతవార్త :**



అల్లూరి సీతారామరాజు జిల్లా, అరకులోయ మండలం మాల సింగారం గ్రామంలో శనివారం పాడేరు డి.ఎస్.పి అభిషేక్ నేతృత్వంలో నేరాలను నిరోధించడానికి చట్ట వ్యతిరేక కార్యక్రమాలను అరికట్టడానికి కార్డన్ సెర్చ్ నిర్వహించారు. డ్రగ్స్, గంజాయి, సారా లపై గ్రామస్తులకు అవగాహన కల్పించి, డ్రగ్స్ రహిత సమాజం నిర్మాణం కోసం ప్రతిజ్ఞ చేయించారు. ఆపరేషన్ వజ్రప్రహర్ లో భాగంగా పాడేరు డి.ఎస్.పి అభిషేక్ నేతృత్వంలో చేపట్టిన కార్డన్ సెర్చ్ లో అరకు సర్కిల్ ఇన్స్పెక్టర్, ఎల్ హిమగిరి, అనంతగిరి ఎస్సై. ఆర్ శంకర్ , అరకులోయ ఎస్సై. జి గోపాలరావు, డుంబ్రిగూడ ఎస్సై. ఎల్ సురేష్, పోలీస్ సిబ్బంది పాల్గొని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీలు చేశారు. కార్డన్ సెర్చ్ లో పాల్గొన్న పాడేరు డిఎస్పి అభిషేక్ మాట్లాడుతూ ఈగల్ టీం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టామన్నారు. గంజాయి, సారా, డ్రగ్స్ లను సమూలంగా నిర్మూలించేందుకు



ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, గత 15 రోజులుగా 8 పోలీస్ స్టేషన్ ల పరిధిలో 37 గ్రామాల్లో, 350 నుండి వ్యక్తులను, 200 ఇళ్లను తనిఖీలు చేశామన్నారు . పాత నేరస్తులకు కౌన్సెలింగ్ ఇస్తున్నామని, డ్రగ్స్ లేని సమాజం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని పాడేరు డి.ఎస్.పి పిలుపునిచ్చారు.రికార్డులు లేని రెండు వాహనాలను సీజ్ చేశామని తెలిపారు.

## హెచ్ఆర్‌పిసిఏ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**అరకు రూరల్, మార్చి 7, ప్రభాతవార్త:**



అరకులోయ మండలంలోని యండపల్లి వలస గ్రామంలో శనివారం మానవ హక్కుల నేర నిరోధక సంఘం రాష్ట్ర మహిళా విభాగ అధ్యక్షురాలు కమిడి కృష్ణకుమారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఘనంగా జరిగింది. అల్లూరి జిల్లాలో విస్తృత సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న హెచ్ఆర్‌పిసిఏ నేడు జరగబోయే అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మహిళా దినోత్సవం ఘనంగా జరిపారు. దీనిలో భాగంగా మహిళలు పెద్ద ఎత్తున కార్యక్రమానికి హాజరై కృష్ణ కుమారిని ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా కృష్ణకుమారి మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో రాణించాలని ఆకాంక్షించారు. నేటి సమాజంలో మహిళల పాత్ర హక్కులు చట్టాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ ఆర్ ఏ సి ఏ ప్రతినిధులు పాల్గొన్నారు.

## చట్టాలపై అవగాహనతోనే బాలికలకు రక్షణ

- ఓపెన్ హౌస్‌లో అవగాహన కల్పించిన ఎస్సై సురేష్

**గూడెంకొత్తవీధి మార్చి 7 (ప్రభాతవార్త):**





పోలీసు విధులు, బాలికలు, మహిళలకు ఉన్న ప్రత్యేక చట్టాలపై గిరిజన విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్నామని స్థానిక ఎస్సై సురేశ్ తెలిపారు. జీకేవీధి పోలీస్ స్టేషన్లో శనివారం ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించారు. ఆయుధాల వినియోగం, రికార్డుల నిర్వహణను తెలియజేశారు. చట్టాలు తెలుసుకొని అప్రమత్తంగా ఉంటే దాడుల నుంచి రక్షించుకోవచ్చని సూచించారు. ముఖ్యంగా గుడ్ టచ్ బ్యాడ్ టచ్ తెలియక మోసపోతున్న బాలికలు అధికంగా ఉన్నారని తెలిపారు. అలా మోసపోకుండా తల్లిదండ్రులు ఇంట్లోనే పిల్లలకు బ్యాడ్ టచ్ గుడ్ టచ్ పై అవగాహన కల్పించాలన్నారు. ఇళ్లలో, పాఠశాలల్లో, మార్కెట్ లలో, బహిరంగ ప్రదేశాల్లో ఎవరైనా అసభ్యకరంగా ప్రవర్తిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. అందుకు ప్రభుత్వం ప్రత్యేకంగా నిర్వహిస్తున్న యాప్ సాయం తీసుకోవాలన్నారు.

## కేజీబీవీ ప్రవేశాలకు ఆహ్వానం

**హుకుంపేట, మార్చి 7,ప్రభాతవార్త**

హుకుంపేట కేజీబీవీ పాఠశాలకు 20262027 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకు ఆహ్వానిస్తున్నామని కేజీబీవీ ప్రిన్సిపాల్ అనిత తెలిపారు.6వ తరగతికి40 సీట్లు, 11వ తరగతి బైపిసి గ్రూపు నందు 40 సీట్లు ఉన్నాయన్నారు. ఈనెల 12వ తేదీ నుండి ఏప్రిల్ 20వ తేదీ వరకు దరఖాస్తులు ఆహ్వానించబడతాయని తెలిపారు. ఆన్లైన్ దరఖాస్తులు మాత్రమే తీసుకోబడునని మొదటి ప్రాధాన్యత బడి బయట ఓఎస్సీ పిల్లలకు మరియు తల్లిదండ్రులు లేని పిల్లలకు ఇవ్వబడును అన్నారు. ఏప్రిల్ 13వ తేదీన ఎంపికైన విద్యార్థుల జాబితాను విడుదల చేస్తామన్నారు కావున అప్లికేషన్లు పొందపరచిన ఫోన్ నెంబర్ ద్వారా మెసేజ్ వస్తుందని దాన్నిబట్టి మీ అమ్మాయి ఎంపికైన విషయం నిర్ధారణ చేసుకోవాలని కోరారు.




## అడవుల్లో అగ్నిప్రమాదాల నివారణపై అవగాహన సదస్సు

- *అడవుల సంరక్షణలో ప్రజల పాత్ర ఎంతో కీలకం..*
- *ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం. మురళీకృష్ణ*

**ముంచంగిపుట్టు మార్చి 7 (ప్రభాతవార్త)**





అడవుల సంరక్షణలో ప్రజల పాత్ర ఎంతో కీలకమని, అడవుల్లో నిర్లక్ష్యపు మంటల వలన పర్యావరణం అటవీ సంపదకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి అటవీ సంపద అడవుల రక్షణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం మురళీకృష్ణ ప్రజలకు సూచించారు. శనివారం అల్లూరి సీతారామరాజు జిల్లా ముంచంగిపుట్టు మండలంలో గల బంగారు మెట్ట గ్రామంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ ఎం మురళీకృష్ణ ఆధ్వర్యంలో అడవుల్లో అగ్ని ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు ఒక ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ అడవుల్లో వేసవి కాలంలో అగ్ని ప్రమాదాలు ఎక్కువగా సంభవించే అవకాశాలు ఉంటాయని, వాటి వల్ల అడవి వనరులు, జంతువులు మరియు పర్యావరణానికి తీవ్రమైన నష్టం జరుగుతుందని గ్రామ ప్రజలకు వివరించారు. అడవుల్లో నిర్లక్ష్యంగా మంటలు పెట్టడం, పొగ త్రాగిన తర్వాత సిగరెట్ తునకలు పడేయడం, పొలాల్లో మిగిలిన ఎండిన గడ్డి కాల్చడం వంటి చర్యల వల్ల అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉంటాయని ఈ విషయాన్ని ప్రజలు గ్రహించి ప్రజలు అడవుల సంరక్షకు సహకరించి ప్రమాదాలు సంభవించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అడవుల్లో అగ్ని ప్రమాదాలను నివారించేందుకు ప్రజలు తీసుకోవలసిన జాగ్రత్తలను కూడా వివరించారు. అడవులకు సమీపంలో





మంటలు వేయకూడదని, ఎండిన గడ్డి లేదా చెత్తను కాల్చకూడదని సూచించారు. ఎక్కడైనా అగ్ని ప్రమాదం కనిపించిన వెంటనే అటవీ శాఖ అధికారులకు సమాచారం ఇవ్వాలని గ్రామ ప్రజలకు సూచించారు. ఈ సమావేశంలో అటవీ సిబ్బంది గ్రామ ప్రజలకు అడవుల సంరక్షణలో వారి పాత్ర ఎంతో ముఖ్యమని ప్రజలకు వివరించారు. గ్రామ ప్రజలు కూడా అటవీ శాఖతో కలిసి పనిచేసి అడవులను అగ్ని ప్రమాదాల నుండి కాపాడాలని కోరారు. అడవుల సంరక్షణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అటవీశాఖ అధికారులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బంగారు మెట్ట ఎంపీటీసీ సిహెచ్. కొండమ్మ, వైస్ ప్రెసిడెంట్ జి. బొంజన్న, పెసా కమిటీ చైర్మన్ సిహెచ్ జగన్నాథం, వైస్ చైర్మన్ కె చంద్రబాబు, అటవీ శాఖ సిబ్బంది, సుజన కోట ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ చిట్టపులి .నారాయణ పడాల్, రుడకోట సెక్షన్ ఆఫీసర్ ఎం కార్తీక్ , సృజన కోట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ కె. శ్రీను, రుడకోట ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ బి. వెంకటరాజు, మత్స్య పురం అసిస్టెంట్ బీట్ ఆఫీసర్ ఎం రామారావు,సుజన కోట ఫారెస్ట్ ఫైర్ వాచర్ వి. కైలాస్, రోడకోట సెక్షన్ ఫైర్ వాచర్ టి నాగరాజు తో పాటు గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మత్తుతో భవిష్యత్ అగమ్య గోచారం

**హుకుంపేట, మార్చి 7, ప్రభాతవార్త**

మత్తు పదార్థాల వల్ల యువకుల భవిష్యత్తు అగమ్య గోచరమవుతుందని ఎస్సై దుర్గ ప్రసాద్ అన్నారు. మండల కేంద్రంలో శనివారం మత్తు పదార్థాలపై అవగాహన కలిగించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్తు పదార్థాల వల్ల నష్టాలే కాని లాభాలు లేవని భవిష్యత్తు అగమ్య గోచారం అవుతుందని పేర్కొన్నారు. గంజాయి వంటి మత్తు పదార్థాలు ఉపయోగించే రాదని అలాగే సేవించడం గాని అమ్మడం పంటలు పండించడం ఉంటే తమకు వెంటనే తెలియపరచాలన్నారు. గంజాయి పంటలకు బదులుగా పసుపు, సరుకు పిప్పళ్ళు, వంటి అంతర్ పంటలు వేసుకుని అధిక లాభాలు పొందవచ్చని కోరారు. ఇతర రాష్ట్రాల నుంచి ఎవరైనా గ్రామాల్లో తిష్ట వేసిన అనుమానంగా తిరిగినా పోలీసులకు సమాచారం ఇవ్వాలన్నారు. గ్రామాలలో అనుమానితులపై పోలీసుల మీద ఎప్పుడు ఉంటుందని ఆయన తెలిపారు. అదే కాకుండా వాహనాలు నడిపేవారు త్రిబుల్ రైడింగ్ చేయవద్దని అదే కాకుండా మద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాల గురికా వద్దని తెలిపారు. మత్తు పదార్థాలు



సేవించి వాహనాలు నడపడం వలన కుటుంబాలు ఎన్నో ఇబ్బందులు గురికావాల్సి వస్తుందని అదే కాక తీవ్ర నష్టాలు కూడా జరుగుతాయని ఆయన అన్నారు. గ్రామాలలో గంజాయి వంటి మత్తు పదార్థాలు సేవించిన పంటలకు సహకరించిన పంటలు పండించమని ప్రోత్సహించిన అలాంటి వాళ్లపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అలాగే మత్తు పదార్థాలు సేవించమని గంజాయి పంటలు పండించమని వాళ్లకు సహకరించమని యువకులచే ప్రతిజ్ఞలు చేయించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మహిళ హక్కులు రక్షణకై విశాల పోరాటాలకు సిద్ధం కావాలి

**అరకులోయ మార్చి 7, ప్రభాతవార్త**




అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా, ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో శనివారం అరకులోయ లో రేపు జరగనున్న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రత్యేక సదస్సు జరిగింది. సదస్సు నుద్దేశించి ఐద్వా నాయకులు వి వి జయ మాట్లాడుతూ వెట్టి చాకిరి, లైంగిక వేధింపులు,వేతన సమస్య, పనిగంటలు అనేక సమస్యల పోరాటంలోంచి అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భవించిందని తెలిపారు. నాడు ఏ సమస్యల పై పోరాటం జరిగిందో ఈనాటికీ సమాజంలో అవే సమస్యలు మహిళలు ఎదుర్కొంటున్నారన్నారు. మహిళా హక్కుల పరిరక్షణ కోసం విశాల పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. రోజు రోజుకి మహిళా హక్కులు హరించ బడుతున్నాయని, ఆర్థిక సమానత్వం లేకుండా మహిళ సమానత్వానికి అర్థం లేదన్నారు. రోజు రోజుకి మహిళపై పెరుగుతున్న లైంగిక వేధింపులు, హింస, కుల దృహంకార హత్యలు నివారించే దిశగా చట్టాలు పనిచేయాలని చెప్పారు. గంజాయిని కూకటివేళ్లతో నిర్మూలిస్తామని కుటమి ప్రభుత్వం చెప్పిన మాటలు, మాటలు వరకు మిగిలాయని, మద్యం షాపు లు అడుగడుగునా ఉన్నాయని పేర్కొన్నారు. గుడి, బడి అన్న తేడా లేకుండా మద్యం షాపులు పెరిగాయన్నారు. జనావాసాల మధ్య మద్యం షాపులు ఏర్పాటు చేయడం అత్యంత దారుణమని, మద్యం, గంజాయి, డ్రగ్స్ అశ్లీల చిత్రాలు సోషల్ మీడియాలో ఆడవారి పట్ల రోలింగ్ ఇలా అనేక రూపాల్లో మహిళలపై దాడి జరుగుతుందని, తక్షణమే ఇవన్నీ నిర్మూలించాలని చెప్పారు. 33 శాతం రిజర్వేషన్ పార్లమెంటుగా పరిమిత చేయడం ఎంతవరకు సమంజసమని, రాబోయే ఎన్నికల్లో 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం చేయాలన్నారు. మహిళా సాధికారత కోసం, మహిళా హక్కుల రక్షణ కోసం మహిళలు డ్రగ్స్, గంజాయి, మద్యం నిర్మూలన కోసం ఐక్య ప్రజా సంఘాలుగా విశాల పోరాటాలకు యావత్ స్త్రీ, పురుషులు పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ సదస్సుకి ఎస్ఎఫ్ఐ మండల సెక్రెటరీ ఐసు బాబు, శశికళ అధ్యక్షత వహించారు. ఈ సదస్సు లో వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులు, మహిళలు,శ్రామిక మహిళలు పాల్గొన్నారు.

## దుచ్చరపాలెంలో భూసమస్యలపై ప్రత్యేక సదస్సు

**గూడెం కొత్తవీధి,మార్చి 6 (ప్రభాతవార్త):**





మండలంలోని రింతాడ పంచాయతీ సచివాలయం2 దుచ్చరపాలెం గ్రామంలో రైతుల భూ సమస్యల పరిష్కారం కొరకు రైతుల నుండి సమస్యలు తెలుసుకునేందుకు ప్రత్యేక రెవెన్యూ అవగాహన సదస్సు కార్యక్రమాన్ని గూడెం కొత్త వీధి డిప్యూటీ తాసిల్దార్ దుమంతి సత్యనారాయణ నిర్వహించారు. ఈ అవగాహన కార్యక్రమంలో రైతులు వారి భూ సమస్యల పరిష్కారం కొరకు అనేక సమస్యలను అధికారులు దృష్టికి తీసుకొని వెళ్లారు ఆ సమస్యల పరిష్కారం దిశగా అడుగులు వేస్తామని డిటి అన్నారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో అశోక్,డి ఏ కుమార్, వార్డ్ మెంబర్ సాగిన జోగిపడాల్,పెస ఉపాధ్యక్షులు సాగిన భీమేశ్వర్ పడాల్, జనసేన నాయకులు బ్రహ్మాజీ పడాల్,మరియు గ్రామస్తులు సోమరాజు నారాయణ పడాల్,రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**డుంబ్రిగూడ : మార్చి 7, (ప్రభాతవార్త)**



మండలం లో గల గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకను యుటిఎఫ్ మండల యుటిఎఫ్ ఆధ్వర్యంలో జి.భూలక్ష్మి అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్యవక్త సామాజిక కార్యకర్త, యుటిఎఫ్ రాష్ట్ర పూర్వ కార్యదర్శి, కోరెట్ల విజయ గౌరీ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 76 ఏళ్ళు నిండిన స్వతంత్ర భారతదేశంలో నేటికీ మహిళకు పురుషులతో సమానంగా అవకాశాలు లేవని అదేవిధంగా చట్టసభల్లో మహిళలకు సరైన స్థానం కల్పించలేదని ఆమె చెప్పారు. వివిధ వృత్తుల్లో కూడా మహిళలకు సమాన వేతనాలు లేవని వీటన్నిటి పరిష్కారానికి మహిళల చైతన్యంతోనే సాధ్యమవుతుందని పిలుపునిచ్చారు. సమాజంలో పురుషులతో సమానంగా అవకాశాలు పొందడానికి మహిళలు పోరాటాలకు ముందుకు రావాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి వి.మహేశ్వరరావు మాట్లాడుతూ 2026 సంవత్సరం గివ్ టూ గైన్ అంటూ ఈ సంవత్సరాన్ని నిర్వహించుకోవాలని ఐక్యరాజ్యసమితి ఇచ్చినటువంటి పిలుపు సందర్భంగా సమాజంలోని మహిళలకు లింగ వివక్ష లేకుండా సమానత్వం చూపించాలి అని ఆర్థిక సమానత్వం రాజకీయ సమానత్వం కల్పించినప్పుడే మహిళా సాధికారత జరుగుతుందని ఆయన అన్నారు. సమాజంలో కుటుంబంలో మహిళకు ప్రధాన పాత్ర పోషించాలని ఆయన ఆకాంక్షించారు. జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ ఈ ప్రపంచంలో పునరుత్పత్తి శక్తి కలిగిన వ్యక్తులు ఇద్దరు మాత్రమే ఉన్నారు. అందులో ఒక భూతల్లి రెండవది మహిళలు అని కొనియాడారు. కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎస్ బాలకృష్ణ కే రాజారావు కోశాధికారి జి దుక్కు గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సునీత సుజాత పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ కమిటీ సభ్యులు బి శ్రావణ్ కుమార్ ,మేఘనాథ్ ,మోహన్, గెన్ను, సీతన్న, జాకీరూ రాజ్ కుమార్ మండలంలో మహిళా ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ong-12_ong-12.qxd 3/7/2026 11:29 PM Page 1



# జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## - జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్ సూర్యచంద్ర

**నర్సీపట్నం, మార్చి 7, ప్రభాతవార్త**

జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ ప్రవేశపెట్టిన జనసేన ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జనసేన పార్టీ నర్సీపట్నం నియోజకవర్గ ఇన్చార్జ్, బీసీ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రాజాన వీరసూర్యచంద్ర పిలుపునిచ్చారు. నర్సీపట్నం కృష్ణాపేలస్ లో శనివారం నర్సీపట్నం నియోజకవర్గంలోని జనసైనికులతో ఉద్యమి కార్యక్రమంపై ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సూర్యచంద్ర మాట్లాడుతూ పార్టీ భావజాలాన్ని లోతుగా అర్థం చేసుకుని పార్టీ సిద్ధాంతాలు, ఆశయాలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేసేందుకు ముందుకు రావాలని కోరారు. జనసేన పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని మరింత బలోపేతం చేసే దిశగా అడుగులు వేస్తోందని, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, కార్యకర్తల భాగస్వామ్యాన్ని క్రమబద్ధీకరించేందుకు సరికొత్త సభ్యత్వ విధానాన్ని ప్రవేశపెట్టిందని పేర్కొన్నారు. ఈ క్రమంలో పార్టీలో మూడు రకాల సభ్యత్వ వర్గాలను నిర్ణయించిందన్నారు. జనసేన పార్టీ తన శ్రేణులను మూడు విభాగాలుగా విభజించిందని, మొదటి వారిని ఉద్యమిగా పిలుస్తారన్నారు. వీరు పార్టీపై నమ్మకం, అభిమానంతో ప్రాథమిక సభ్యత్వం తీసుకున్న వారు అయి ఉంటారని చెప్పారు. రెండవ కేటగిరీకి చెందిన వారిని సాధక్ అని పిలుస్తారని, వీరు కేవలం సభ్యులుగానే కాకుండా, పార్టీ సభ్యత్వ నమోదును వేగవంతం చేస్తూ పార్టీ ఆశయాలను క్షేత్రస్థాయిలోకి తీసుకెళ్లే క్రియాశీలక పాత్ర



పోషిస్తారన్నారు. ఇక మూడవ కేటగిరీలోకి ప్రధాతలు వస్తారని, వీరు పార్టీకి వివిధ రూపాల్లో ఆర్థికంగా లేదా మేధోపరంగా అండగా నిలుస్తూ, నాయకత్వ బాధ్యతలు చేపట్టి పార్టీ బలోపేతానికి కృషి చేయడంలో కీలక పాత్ర పోషిస్తారని చెప్పారు. సభ్యత్వ నమోదుతో అన్ని వర్గాల వారిని, అన్ని రంగాల వారిని కలుసుకొని పార్టీకి దగ్గర చేసే గొప్ప అవకాశమన్నారు. నియోజకవర్గంలో ఉద్యమి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందన్నారు. జనసేన పార్టీ అధ్యక్షులు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తామని చెప్పారు. జనసైనికులకు అండగా పార్టీ ఉంటుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రంలో పార్టీ ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు ఊడి చక్రవర్తి, జిల్లా సెక్రటరీలు పంచాడ హరినాథ్, అల్లాడ సురేష్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ సలాదుల ప్రసాద్ బాబు, దేవి, చోద్యం పిఎఎస్ డైరెక్టర్ రేగుబళ్ల శివ, గొలుగొండ మండల అధ్యక్షులు గండెం దొరబాబు, నాతవరం మండల అధ్యక్షులు వెలగల వెంకటరమణ, నాతవరం మండల ఉపాధ్యక్షులు గుడివాడ అసన్ కుమార్, గొలుగొండ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు బోయిన చిరంజీవి, నాతవరం మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు భద్దు సూరిశేఖర్, నాతవరం మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు జంపా రమణ, ఎస్టీ సెల్ కోనా నారాయణరావు, గుడివాడ కృష్ణ, యర్రంశెట్టి పాపారావు, వర్రే నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## ఏప్రిల్ 3న పాడేరులో జరగబోయే ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ర్యాలీని విజయవంతం చేయాలి..

### - ఆదివాసి జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు దొర

**ముంచంగిపుట్టు మార్చి 7 (ప్రభాతవార్త)**



ఏప్రిల్ 3న పాడేరులో జరగబోయే ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర ర్యాలీని ఆదివాసీలంతా విజయవంతం చేయాలని ఆదివాసీ జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు ద్వారా ఆదివాసీలకు పిలుపునిచ్చారు. ఆంధ్రప్రదేశ్ ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ పిలుపుమేరకు అల్లూరి సీతారామరాజు జిల్లాలో ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసీ దినోత్సవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదివాసీలకు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియమకాల చట్టం చేయాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆదివాసి సత్యాగ్రహ యాత్ర ముంచంగిపుట్టు మండల కేంద్రంలో వారపు సంతలో శనివారం ఆదివాసీ సత్యాగ్రహ యాత్ర ర్యాలీని ఆదివాసీలతో ముంచంగిపుట్టు మండలం కించాయి పుట్టు పంచాయితీ రాములు గ్రామంలో ఘనంగా ప్రారంభించారు. రాములు గ్రామం నుండి వివిధ గ్రామాల్లో పర్యటించిన అనంతరం మండల కేంద్రంలో నాలుగు రోడ్ల కూడలిలో ఆదివాసీలతో శాంతియుత ర్యాలీని నిర్వహించారు. జీవో నెంబర్ 3 రద్దు వలన గిరిజన నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలు, గిరిజన హక్కులు, చట్టాలపై రామారావు దొర ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేఏసీ జిల్లా కన్వీనర్ రామారావు ద్వారా మాట్లాడుతూ ఆగస్టు 9 ప్రపంచ ఆదివాసి దినోత్సవం నాడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు



ఆదివాసులకు ఇచ్చినటువంటి హామీని నెరవేర్చాలని షెడ్యూల్ ప్రాంతా ఉద్యోగ నియామకల చట్టం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇచ్చినటువంటి హామీ ఉందో దాన్ని తక్షణమే నెరవేర్చాలని కోరారు. జీవో నెంబర్ 3 పోవడం వల్ల అనేకమంది యువతీ యువకులు నిరుద్యోగులుగా మిగిలిపోయి నేడు ఆదివాసి ప్రాంతంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, గిరిజన యువతి యువకులు ఉద్యోగాలు లేక నిరుద్యోగులుగా మిగిలిపోయి ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమైన డిమాండ్స్ ను ఆయన వివరించారు. .షెడ్యూల్ ప్రాంత ఉద్యోగ నియామకల చట్టం వెంటనే చేయాలని.. గిరిజన ఇతరులతో భర్తీ చేసిన ఉద్యోగాలను నిలుపుదల చేసి వారిని వెనక్కి పంపించాలని వాటన్నిటిని ఆ ఉద్యోగాలన్నీ స్థానిక ఎస్టి జాబితాలో గిరిజన నిరుద్యోగులతో భర్తీ చేయాలని, హైడ్రోపవర్ ప్రాజెక్టులు, బాక్సైట్ మైనింగ్ ప్రాజెక్టులన్ని వెంటనే రద్దు చేయాలని. ఆయనడిమాండ్ చేశారు. కార్యక్రమంలో కించాయి పుట్టు పంచాయితీ సర్పంచ్ సుభాష్ చంద్ర, పలువు ఉపాధ్యాయులు పల్లుల. లింగన్న, కొండసీమ రాధాకృష్ణ, రిటైర్డ్ ఉపాధ్యాయులు సమరెడ్డి మోదకొండ, గిరిజన విద్యార్థి సంఘం నాయకులు పార్థసారథి ,మణుగూరు బాబూజీ ,బూడిద మాధవరావు జేఏసీ నాయకులు సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## మాకవరపాలెం తహసిల్దార్‌గా షేక్ ముజీర్

**మాకవరపాలెం మార్చి 7 ప్రభాతవార్త**



మాకవరపాలెం తాసిల్దారిగా షేక్ ముజీర్ బాధ్యతలు స్వీకరించారు. ఈమేరకు శనివారం నూతన తహసిల్దారిగా నియమించబడిన షేక్ ముజీరును పలువురు పార్టీలు చెందిన నాయకులు పెద్దలు కలిసి గౌరవముగా స్వాగతం పలికారు. మాకవరపాలెం తాసిల్దార్ గా పనిచేస్తూ నర్సీపట్నం ఆర్డిఓ కార్యాలయానికి బి.వెంకటరమణ బదిలీపై వెళ్లిన విషయం తెలిసిందే. నర్సీపట్నం ఆర్డీవో కార్యాలయంలో ఏవోగా పనిచేస్తున్న షేక్ ముజీర్ ను కోరిపాలెం తాసిల్దార్ గా నియమించారు. శనివారం విధులకు హాజరైన తాసిల్దార్ గా మాకవరపాలెం మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్.వై.పాత్రుడు ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆయనను సాలువతో సత్కరించారు. ఏవిధంగా మండల భారతీయ జనతా పార్టీ నాయకులు తాసిల్దార్ ను కలసి పుష్పగుచ్చాలు అందచేశారు. ఈసందర్భంగా తాసిల్దార్ ముజీర్ మాట్లాడుతూ మాకవరపాలెం మండలంలోని రైతాంగానికి అవసరమైన రెవెన్యూ సమస్యలపై అవగాహన చేసుకుని, తనవంతుగా న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు.

## వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముడుపులు చెల్లించుకున్న భక్తుడు

**(ఎస్ రాయవరం మార్చి 7 ప్రభాతవార్త)**



మండల కేంద్రమైన ఎస్ రాయవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత వైభవ వెంకటేశ్వర స్వామి ఆలయంలో పేటసూది పురం గ్రామం చెందిన భక్తుడు కోరిన కోర్కెలు నెరవేరడంతో చిల్లరికాసులు ముడుపులు మొక్కును శనివారం ఆలయంలో స్వామివారి హుండీలో సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు చక్రవర్తి మాట్లాడుతూ.. భక్తుల కోరికలు నెరవేరడంతో స్వామివారికి చిల్లరి కాసులు హుండీలో వేసి మొక్కు ను నెరవేర్చు కున్నారని. అలాగే అన్న సమారాధన కార్యక్రమం లో ఎస్ రాయవరం గ్రామమునకు చెందిన దాసిన రాంబాబు దంపతుల ఆర్థిక సహాయంతో అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించామని ఆయన అన్నారు. భక్తులు ఆయనకు చేరుకొని స్వామివారిని దర్శించుకుని. అన్న సమారాధన కార్యక్రమంలో పాల్గొని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. సాయంత్రం భజన బృందముచే భక్తి గీతాలను ఆలపించారు.



## సిఐటియు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం

**(రాంబిల్లి మార్చి 7, ప్రభాతవార్త)**




మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలతో సిఐటియు నాయకులు సదస్సు నిర్వహించారు, ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి. దేవుడు నాయుడు మాట్లాడుతూ నేటి సమాజంలో మహిళలు అన్ని రంగాల్లో ఉన్నప్పటికీ మహిళలకు తగిన ప్రాధాన్యత గానీ గుర్తింపు గానీ సమాన వేతనాలు కానీ చెల్లించడం లో వివక్ష కొనసాగుతుందని అన్నారు, సంపద ఉత్పత్తిలో, సమాజాభివృద్ధిలో, మానవ అభివృద్ధిలో, మహిళల శ్రమ ఉన్నప్పటికీ మహిళలకు తగిన ప్రాధాన్యత ఇవ్వడం గానీ, మహిళలను గుర్తించడంలో గాని ప్రభుత్వాలు తీవ్రమైన అన్యాయం చేస్తున్నాయని వాపోయారు, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళలను పొగడ్తలతో ముంచెత్తడమే తప్ప వారి శ్రమకు తగ్గ ప్రతిఫలం దక్కట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు శ్రామిక మహిళలను అన్ని విధాల ఆదుకుంటామని ఎన్నికల ముందు చేసిన వాగ్దానాలన్నీ గాలికి వదిలేసారని అన్నారు, కనీస వేతనాలు పెంచడంలో సంక్షేమ పథకాలు అమలు చేయడంలో విఫలమయ్యారని చెప్పారు, రాబోయే కాలంలో మహిళలు అన్ని రంగాల్లో మరింత ఐక్యమత్యంతో పోరాడి మహిళా హక్కులు, కనీస వేతనాలు అందిపుచ్చుకోవడానికి ప్రయత్నించాలని అన్నారు, ఈ కార్యక్రమంలో అంగన్వాడీ కార్యకర్తలు, ఆశ వర్కర్లు, వెలుగు యానిమేటర్స్, స్కీం వర్కర్లు మరియు మహిళలు పాల్గొన్నారు.

## మహిళా దినోత్సవం సందర్భంగా మండలం నుండి అయిదుగురు మహిళలు ఎంపిక: ఏపిఎం శివప్రసాద్

**(ఎస్ రాయవరం మార్చి 7 ప్రభాతవార్త)**



ఎస్ రాయవరం మండలంలో మహిళా దినోత్సవ సందర్భముగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సన్మానించేందుకు శనివారం ఐదుగురు మహిళలు ఎంపికయ్యారని ఏ పి ఎం శివప్రసాద్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లింగరాజుపాలెం నుండి కంచె కృష్ణవేణి.ధర్మవరం నుండి సునీత.వేమగిరి నుండి అరుణ.తిమ్మాపురం నుండి లక్ష్మి.రేవు పోలవరం గ్రామం నుండి గంగ.ఎంపికయ్యారని. అలాగే జిల్లా నుండి గోకులపాడు గ్రామం కు చెందిన సమ్మంగి నాగమణి కూడా ఎంపికయ్యారని. వీరు శనివారం సాయంత్రం అడ్డు రోడ్డు నుండి విజయవాడకు బయలుదేరారని ఆయన అన్నారు. వీరికి ఆదివారం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా సన్మానం జరుగుతుందని ఆయన తెలియజేశారు.

## హుకుంపేట వారపు సంతలో లీగల్ మెట్రాలజీ శాఖ ఆకస్మిక దాడులు

**హుకుంపేట, మార్చి 7,ప్రభాతవార్త**



మండల కేంద్రంలో శనివారం జరుగు వారపు సంతలో వినియోగదారుల నుండి వచ్చిన ఫిర్యాదుల నేపథ్యంలో వారపు సంతలో సహాయ నియంత్ర కులు, లీగల్ మెట్రాలజీ అనకాపల్లి బి. రామ చంద్రయ్య ఆధ్వర్యంలో ప్రత్యేక దాడులు నిర్వహించారు. దాడులలో అక్కడున్న కమీషన్ ఏజెంట్ల యొక్క తూనిక యంత్రాలను పరిశీలించి, కాటాల తూకం లో తేడాలు ఉన్న వ్యాపారస్తులపై నాలుగు (04) కేసులు, ముద్రకాబడని తూనిక యంత్రాలను వినియోగిస్తున్న వారిపై మూడు(03) కేసులు మరియు ఐరన్ మరియు స్టీల్ వ్యాపారస్తుల పై రెండు(02) కేసులు నమోదు చేశారు. దాడులలో గాజువాకా పరిశీలకులు,కె. రాజా రమేష్ , పాడేరు పరిశీలకులు డి. అనురాధ, మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు. వ్యాపారస్తులు ఇకపై ఇలాంటి నేరాలకు పాల్పడొద్దు అనియు, భవిష్యత్తులో మరలా ఇలాంటి నేరాలకు పాల్పడితే క్రిమినల్ కేసులు నమోదు చేసి కోర్టులో దాఖలు చేస్తామని హెచ్చరించారు.

## ఘనంగా మహిళ దినోత్సవం.!

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**



మహిళల దినోత్సవం పురస్కరించుకొని నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.ఎం. శివయ్య ఆధ్వర్యంలో హెల్తీ వుమెన్ వెల్తీ ఫ్యామిలీస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రి గైనకాలజిస్ట్ డా. శిరీష మాట్లాడుతూ మానవ మనుగడకు మహిళలే కీలకమని, నేటి సమాజంలో అన్ని రంగాలలో మహిళలు అత్యంత స్థానాలను అధిరోహిస్తున్నారని, గృహిణిగా, అధికారినిగా,విభిన్న పాత్రల పోషిస్తున్నారని తెలిపారు. పలు రంగాల్లో స్త్రీలు చేసిన విశేషణ కృషిని విద్యార్థులకు వివరించారు. మహిళా దినోత్సవం సందర్భంగా కళాశాలలోని మహిళా అధ్యాపకులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో ఇతర అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మహిళా రక్షణ కోసం పోలీసులు ర్యాలీ

**నర్సీపట్నం,మార్చి 7,ప్రభాతవార్త**

నర్సీపట్నంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం మహిళా రక్షణ కోసం పోలీసులు విద్యార్థులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం అబీద్ సెంటర్ వద్ద మానవహారంగా ఏర్పడ్డారు. ఈ సందర్భంగా డీఎస్పీ పీ. శ్రీనివాసరావు హాజరై మాట్లాడుతూ సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులు తమ లక్ష్యాల సాధన కోసం కృషి చేయాలని, ముఖ్యంగా మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. మాదకద్రవ్యాలు యువత భవిష్యత్తును నాశనం చేస్తాయని, వాటి ప్రభావం నుంచి దూరంగా ఉండి ఆరోగ్యకరమైన జీవన విధానాన్ని అలవాటు చేసుకోవాలని ఆయనన్నారు. మహిళల భద్రత కోసం పోలీసులు ఎప్పుడూ అప్రమత్తంగా ఉంటారని, ఎలాంటి సమస్యలు ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు. మహిళల పట్ల గౌరవభావం కలిగి ఉండటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ సీఐ గఫూర్, రూరల్ సీఐ రేవతమ్మ, టౌన్ ఎస్సైలు ఉమామహేశ్వరావు, రమేష్, రూరల్ పోలీసు సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.




## ఏఎల్‌పురం హైస్కూల్లో 10వ తరగతి విద్యార్థిని ఆత్మహత్య...

### - క్లాస్ రూమ్ లోనే ఫ్యాన్‌కు ఉరేసుకున్న విద్యార్థిని

**గొలుగొండ, మార్చి 7, ప్రభాతవార్త**




గొలుగొండ మండలం ఏ ఎల్ పురం ప్రభుత్వ హైస్కూల్లో శనివారం విషాద ఘటన.. పదో తరగతి చదువుతున్న వింజరపు కావ్య(15) తరగతి గదిలో ఫ్యాన్‌కు ఉరివేసుకుని అనుమానస్పదంగా మృతి చెందింది. తరగతులు ముగిసిన అనంతరం ఇంటికి రాలేదని కావ్య తల్లిదండ్రులు సాయంత్రం ఐదు గంటల సమయం నుంచి విద్యార్థులు, స్థానికుల సహాయ సహకారంతో ఆమె కోసం వెతకడం ప్రారంభించారు. ఆ క్రమంలో 6 గంటల ప్రాంతంలో హైస్కూల్లో కి వచ్చి విద్యార్థులు వెనుక వైపు నుంచి తరగతి గదిలో చూడగా విగత జీవిగా చున్నీ తో ఉరివేసుకొని ఫ్యానుకు వేలాడుతూ కనిపించింది. ఈ విషయాన్ని గమనించిన కొంతమంది పోలీసులకు సమాచారం అందించారు. స్కూలు ముగిసిన తర్వాత కూడా ఆఫీస్ రూమ్‌లో పదవ తరగతి హాల్ టికెట్లు డౌన్లోడ్ చేయడానికి ప్రధానోపాధ్యాయులు కృష్ణ ప్రసాద్, ఒక సిఆర్పి, ఒక సిబ్బంది కొంతసేపు ఉండి 5:15 కి వెళ్ళిపోయారు. తరువాత కొంతమంది స్కూలుకు వెళ్లి చూడగాకావ్య చనిపోయిన విషయం తెలిసింది. స్కూల్ విడిచిపెట్టిన సమయంలో ఆమె తరగతి గదిలో ఉండిపోయి ఈ దుర్ఘటనకు పాల్పడినట్లుగా స్థానికులు అనుకుంటున్నారు. సమాచారం అందుకున్న స్థానికఎస్సై రుషికేశ్వరరావు తన సిబ్బందితో సంఘటన స్థలానికి చేరుకొని అక్కడ ఉన్న వారిని విచారించారు. అనంతరం గొలుగొండ ఎస్సై రామారావు, తహసీల్దార్ నూకరాజు సంఘటన స్థలానికి చేరుకొని బాలిక మృతదేహాన్ని పంచనామా నిమిత్తం నర్సీపట్నం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అనంతరం స్థానిక పోలీస్ స్టేషన్లో హై స్కూల్ సిబ్బందితో విచారణ చేపట్టారు.

## పోటెత్తిన భక్తులు

**(నక్కపల్లి, ప్రభాతవార్త)**





మండలంలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి వార్షిక కళ్యాణోత్సవాలు ముగింపు అనంతరం వచ్చిన శనివారం కావడంతో భక్తులు తరలి వచ్చి స్వామివారి దర్శించుకున్నారు.

## వ్యక్తి అరెస్ట్ .!

**నక్కపల్లి, ప్రభాతవార్త**

మండలంలోని ఉపమాక శివారు మన బాలవానిపాలెం గ్రామంలో పాన్ షాప్ వద్ద మనబాల రమణ అను వ్యక్తి అక్రమంగా 12 క్వార్టర్ మద్యం బాటిల్లు, 2 ఫుల్ బాటిల్లు ను విక్రయిస్తున్నట్లు శుక్రవారం రాత్రి జరిపిన దాడుల్లో గుర్తించడంతో ఆ వ్యక్తి వద్ద నుంచి స్వాధీనపరచుకొని కేసు నమోదు చేసి అరెస్ట్ చేసినట్లు ఎస్సై సన్నిబాబు తెలిపారు.



# విజ్ఞాన వారోత్సవాలు మండలానికి ప్రథమ స్థానం



మెరకముడిదాం మార్చి7 ప్రభాతవార్త

2026 పురస్కరించుకొని జిల్లా స్థాయిలో కస్పా మున్సిపల్ స్కూల్, విజయనగరంలో నిర్వహించిన పోస్టర్ ప్రెజెంటేషన్ పోటీలో మెరకముడిదాం మండలం ఏపీ మోడల్ స్కూల్, గర్భామ్ 8వ తరగతి విద్యార్థి డి.ప్రిసికేష్ ప్రథమ బహుమతి, సెమినార్‌లో 8వ తరగతి విద్యార్థిని కె.జాబిలి తృతీయ బహుమతి పొందినట్లు ప్రిన్సిపాల్ డి.వి.ఎస్ అరుణ తెలియజేసారు. జిల్లా స్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులను డి.ఇ. ఈ.ఈ.ఓ. ఎం.పి.డి.ఓ. జి.భాస్కర్ రావు,ఎం.ఇ.ఓ-1 చంద్రశేఖర్, ఎం.ఇ.ఓ-2 ధర్మశ్రీను ప్రిన్సిపాల్ డి.వి.ఎస్. అరుణ ఉపాధ్యాయులు, సిబ్బంది, ఎస్.ఎం.సి.సభ్యులు అభినందించారు.

# మహిళాభివృద్ధితోనే సమాజాభివృద్ధి

గరివిడి మార్చి,7 ప్రభాత వార్త



మహిళలు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందితేనే సామాజిక అభివృద్ధి సాధ్యపడుతుందని చీపురుపల్లి డి.ఎస్.పి. సూరాడ రాఘవులు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని గరివిడిలోని బ్రహ్మకుమారి ఈశ్వరీయ విద్యాలయ ఆధ్యాత్మిక కేంద్రంలో శనివారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కేంద్రం ఇంచార్జ్ బ్రహ్మకుమారి లత అధ్యక్షతన, లక్ష్మీబాయి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షురాలు భోగాపురపు శ్రీదేవి పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో చీపురుపల్లి డి.ఎస్.పి. సూరాడ రాఘవులు పాల్గొని ఉపన్యసించారు. సమాజ అభివృద్ధిలో మహిళల పాత్ర అత్యంత కీలకమని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాలలో ప్రతిభాశీలురుగాఎదుగుతున్నారన్నారు. మహిళల భద్రత, గౌరవం, సాధికారత కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. చీపురుపల్లి సీఐ జి.శంకర్రావు బ్రహ్మకుమారి కేంద్రం ఇంచార్జ్ లత,లక్ష్మీ బాయి వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్ష రాలు భోగాపురపు శ్రీదేవి, హ్యూమన్ రైట్స్ జస్టిస్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు ఎం. హరీష్ కుమార్ తదితరులు మాట్లాడుతూ మహిళల సాధికారతే సమాజ అభివృద్ధికి బాటలు వేస్తుందని పేర్కొన్నారు. గరివిడి ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ రాజ్యలక్ష్మి, గరివిడి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయిని నిర్మల, వెలుగు ఏపిఎం ధనలక్ష్మి, వాసవి క్లబ్ వనితా విభాగం జోన్ చైర్పర్సన్ వజ్రపు సంతోషి, వెటర్నరీ కళాశాల అధ్యాపకురాలు డాక్టర్ దీపికా కుమారి, స్థానిక వేద జూనియర్ కళాశాల అధ్యాపకులు జి స్వాతి, వసంత, జన శిక్షణ సంస్థ ట్రైనర్ సుశీల, కొండ పాలెం విఆర్ఓ జి ఉమలకి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా డిఎస్పీ రాఘవులు, సి ఐ శంకర్రావు, ఓం శాంతి ప్రతినిధి లత, లక్ష్మీ బాయి వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షురాలు శ్రీదేవిలు సత్కరించారు. రిటైర్డ్ ఎంఈఓ జమ్ము మహాలక్ష్మి నాయుడు వందన సమర్పణ గావించారు.

# అవంతీస్ కళాశాలలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



గరివిడి మార్చి,7 ప్రభాత వార్త

స్థానిక అవంతీస్ సెయింట్ థెరిస్సా ఇంజనీరింగ్ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె.బాల భాస్కర రావు మహిళా అధ్యాపకులు, విద్యార్థినులను ఉద్దేశించి ప్రసంగించారు. మహిళలు అన్నింటా ముందుకు దూసుకుపోతున్నారన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ప్రతిభ కనబరుస్తూ రాణించడం ముదావహం అన్నారు. తల్లిగా బాధ్యతలు నిర్వర్తిస్తూ, టీచర్‌గా శాస్త్ర వేత్తగా క్రీడా కారులుగా, ప్రజాప్రతినిధులు గా అనేక రంగాల్లో రాణిస్తూ మహిళలు పురుషులతో సమానులేనని నిరూపిస్తున్నారన్నారు. మహిళా అధ్యాపకులు, విద్యార్థినుల ప్రతిభను ఈ సందర్భంగా ఆయన కీర్తించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ బి.వెంకట రమణ, పరిపాలనాధికారి గరికపాటి అనీల్ కుమార్, వివిధ విభాగాల అధిపతులు, ప్రభృతులు పాల్గొని మహిళా దినోత్సవ ప్రాముఖ్యత, ప్రాధాన్యత ను వివరించారు.

# పిల్లలు తల్లులకి "ఆటవిడుపు..

చీపురుపల్లి మార్చి 7 ప్రభాతవార్త



ఈ నెల 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం చీపురుపల్లి మండలంలోని రామలింగాపురం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో ఆట విడుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. నిరంతరం శ్రమ చేస్తూ కుటుంబం కోసం అహర్నిశలు కష్టపడుతున్నా తల్లులకి వాళ్ళ పిల్లలే ఆటలు పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో విజేతలకి "వైభవ్ జ్యువలరీ, విజయనగరం వారి సహకారంతో సుమారు 5 వేలు రూపాయలు విలువ చేసే బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వైభవ్ జ్యువలరీ అధినేత గ్రంధి మల్లిక మహిళందరికి మహిళ దినోత్సవ శుభాకాంక్షలు "సందేశాన్ని పంపించారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండల నాయకులు ఇప్పిలి అనంత్ మాట్లాడుతూ మహిళలు పిల్లలు పెంపకం పట్ల ఏ విధామైన జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. వైభవ్ జ్యువలరీ విజనగరం బ్రాంచ్ మేనేజర్ ప్రదీప్ సమాజంలో మహిళల పాత్ర గురించి వివరించారు.ఈ కార్యక్రమంలో జనజాగృతి సభ్యులు "ఎక్కడమ్మా నువ్వు లేనిది "అంటూ మహిళలని ఉత్సాహపరుస్తూ పాటలు పాడారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రాధకనోపాధ్యాయిని గొర్లె పద్మావతి అధ్యక్షత వహించగా పాఠశాల సహోపాధ్యాయులు బి.బ్యూలా, ఏ.రాధాకుమారి, ఎం.అప్పారావు లక్ష్మీనారాయణ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# పేదలకు అండగా కూటమి ప్రభుత్వం..

## తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి మల్లిక్ నాయుడు..



చీపురుపల్లి మార్చ్ 7 ప్రభాతవార్త

రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు అండగా నిలుస్తుందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కిమిడి మల్లిక నాయుడు అన్నారు. శనివారం చీపురుపల్లి మండలం గొల్లలమలగం గ్రామంలో మండల నాయకులతో ఆయన పర్యటించి గ్రామంలో కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న బాధితుడు గుణుపూరూ మహాలక్ష్మిని పరామర్శించారు. కిడ్నీ సమస్యతో దయాలసిస్ చేయించుకుంటున్న గుణుపూరు మహాలక్ష్ము కి, వృద్ధాప్య పెన్షన్ 4 వేల రూపాయల స్థానంలో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు పెంచిన 10,000ల దయాలసిస్ పెన్షన్‌ను రామ మల్లిక్ నాయుడు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతంలో బాధితుడికి వృద్ధాప్య పెన్షన్ 4 వేలు అందజేయగా ప్రస్తుతం కిడ్నీ సమస్య వచ్చి దయాలసిస్‌కి వెళుతున్న నేపథ్యంలో వైద్య ఖర్చుల కోసం చంద్రబాబు నాయుడు ఈ నెల నుంచి మీకు పదివేల రూపాయల పెన్షన్ పెంపుదల చేశారని బాధితునికి వివరించారు. పేదలను కష్టకాలంలో ఆదుకుంటున్న కూటమి ప్రభుత్వాన్ని గుర్తుపెట్టుకుని కూటమికి మద్దతును పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మండల శాఖ అధ్యక్షులు రౌతు కామనాయుడు, గొల్లల ములగాం గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు గడి సన్యాసప్పల నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# డ్రగ్స్ నియంత్రణలో ఆపరేషన్ "వజ్ర ప్రహార్" ప్రోగ్రామ్ : ఎడిషనల్ ఎస్పీ

సాలూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



సాలూరు పట్టంలో ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆపరేషన్ "వజ్రప్రహార్ "ప్రోగ్రామ్‌లో భాగంగా జిల్లా పోలీసుశాఖ యంత్రాంగం కార్టూన్ అండ్ చర్చ్ నిర్వహించింది. శనివారం ఉదయం పెద్దవీధి పరిసర ప్రాంతాలలో ఎడిషనల్ ఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పోలీస్ అధికారులు, సిబ్బంది చేసిన సోదాలలో 20 మద్యం బాటిళ్లతో ఉన్న ఇద్దరు వ్యక్తులను అలాగే సందేహాస్పద పరిస్థితుల్లో ఉన్న 40 ద్విచక్ర వాహనాలు గుర్తించారు. అంతేకాకుండా అక్కడ స్థానిక ప్రజలకు మాదకద్రవ్యాల వ్యతిరేకంగా అవగాహన కల్పించి వారితో యాంటి డ్రగ్స్ ప్రతిజ్ఞ చేయించారు. సీసీఎస్ సీఐ అప్పారావు,టౌన్ సీఐ అప్పలనాయుడు,రూరల్ సీఐ రామకృష్ణ,టౌన్ ఎస్ఐ అనిల్ కుమార్ ఇంకా పోలీస్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా కలక్టర్‌ను కలిసిన సివిల్స్ ర్యాంకర్

విజయనగరం మార్చి 7, ప్రభాతవార్త ప్రతినిధి



సివిల్ సర్వీస్ పరీక్షలలో 640 ర్యాంకును సాధించి జిల్లాకు పేరు ప్రతిష్టలు తెచ్చిన పల్లి ప్రమోద్ విష్ణు, జిల్లా కలక్టర్ ఎస్.రామసుందర్ రెడ్డిని శనివారం కలక్టర్ క్యాంపు ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేశారు. విష్ణు ప్రస్తుతం ఇమ్మిగ్రేషన్ అధికారిగా పని చేస్తున్నారు. అతని తండ్రి పల్లి శ్రీనివాస్ గొట్లాం హైస్కూల్‌లో ఆంగ్ల ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. డిఇఓ యు.మాణిక్యం నాయుడు, తండ్రి శ్రీనివాస్‌తో కలసి కలక్టర్ ను కలిసిన విష్ణు తాను సివిల్స్ కు ప్రిపేర్ అయిన విధానాన్ని వివరించారు. ఈ సందర్భంగా విష్ణును కలక్టర్ అభినందించారు.

# తెట్టాడ వలసలో 3వ రోజు కొనసాగుతున్న న్యాయ పోరాట దీక్షలు




పాచిపెంట, మార్చి7 ప్రభాతవార్త

(పార్వతిపురం మన్యం జిల్లా) లోని షెడ్యూల్డ్ ప్రాంతములను గిరిజన సంక్షేమ శాఖ వెబ్ సైట్ లో పొందుపరచమని ఆంధ్ర ప్రదేశ్ హైకోర్టు ప్రజావాజ్యం కేసు నంబరు. 32/2026గా, ప్రధాన న్యాయమూర్తి ఉత్తర్వులను తేదీ 11/02/2026న, ఆ తీర్పును అనుసరించి షెడ్యూల్డ్ ప్రాంతంలో జాబితాను గిరిజన సంక్షేమ శాఖ వెబ్ సైట్‌లో చేర్చనందుకు నిరసనగా సాలూరు మండలం తుండ గ్రామపంచాయతీ జగ్గుదొరవలస గ్రామంలో చేయుచున్న న్యాయ పోరాట దీక్షకు మద్దతుగా మూడవ రోజు మండలంలో పెద్దవలస పంచాయతీ తేట్టడవలస గ్రామంలో న్యాయపోరాటం దీక్ష నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమము మన్యం గిరిజన సేవా సంఘం, మన్య సమైక్య వేదిక ఆధ్వర్యంలో మన్యం గిరిజన సేవా సంఘం అధ్యక్షులు మంచాల ఈశ్వరరావు, మన్య సమైక్య వేదిక గౌరవ రాష్ట్ర అధ్యక్షులు పడాల తమ్మయ్యలు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ న్యాయ పోరాట దీక్ష కొనసాగుతుందని మంచాల ఈశ్వరరావు తెలిపారు.

# పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు

శృంగవరపుకోట,మార్చి7,ప్రభాతవార్త..



పురుషులతో సమానంగా మహిళలకు హక్కులు సమానత్వం కలిగి ఉండాలని ఎస్.కోట కౌముది గ్లోబల్ పాఠశాల ప్రిన్సిపాల్ శాంతి మోహంతి తెలిపారు. ఆదివారం జరగనున్న మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా ముందుగా పాఠశాలలో శనివారం మహిళా దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈసందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈరోజు పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని కష్టపడుతున్నారని అదేవిధంగా చట్ట సభల్లో కూడా మహిళలకు పురుషులతో సమానత్వం కలిగి ఉండాలని అందుకు డిమాండ్ ఉందని ప్రభుత్వాలు సహకరించాలని ఆమె కోరారు.కార్యక్రమంలో భాగంగా పిల్లల తల్లులకు ఘనంగా సన్మానించారు. మహిళల ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రూప్ 2 విజేత లోచనకు ఘన సత్కారం

నెల్లిమర్ల, మార్చి 7, ప్రభాతవార్త



గ్రూప్ 2 విజేతగా నిలిచిన పెద్దమజ్జి పాలెం గ్రామానికి చెందిన రఘుమజ్జి లోచనకు విజయనగరంలోని సీతం ఇంజ నీరింగ్ కళాశాలలో శనివారం ఘన సత్కారం జరిగింది. సత్య విద్యాసంస్థల ఆధ్వర్యంలో శనివారం ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్వహించిన కార్యక్రమం లో రఘుమజ్జి లోచనతోపాటు వివిధ రంగాలకు చెందిన మరో పదకొండు మంది మహిళలను సంస్థ ప్రతినిధులు ఘనంగా సత్కరించారు. సీతం ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ మజ్జి శశిభూషణరావు చేతుల మీదుగా లోచనను ఘనంగా సత్కరించారు. అలాగే ప్రశంసా పత్రాన్ని, జ్ఞాపికను అందజేశారు. సత్య విద్యాసంస్థల ప్రతినిధులు, సత్య డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ దేవమణి, సీతం ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకులు, లోచన తల్లిదండ్రులు రఘుమజ్జి నారాయణరావు, సింహాచలం దంపతులు పాల్గొన్నారు.

# ఒక నిందితుడు రెండు దొంగతనాలు తొమ్మిదేళ్లు జైలుశిక్ష : టౌన్ సీఐ

సాలూరు ఫిబ్రవరి 7 ప్రభాతవార్త



సాలూరు టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2025 సంవత్సరంలో నమోదైన రెండు దొంగతనాల కేసుల్లో నిందితుడు లోపింటి గణేష్ (25) జెఎఫ్‌సిఎం కోర్టు 9 ఏళ్లు జైలుశిక్ష విధించిందని టౌన్ సీఐ అప్పల నాయుడు స్థానిక విలేకరులకు తెలిపారు. శనివారం ఆయన ప్రెస్ నోట్ ద్వారా తెలియ జేసిన వివరాలు ఇలా ఉన్నాయి. క్రైమ్ నం. 68/2025 సెక్షన్ 331(4) బిఎన్ఎస్ కేసులో మొబైల్ షాపులో చొరబడి 13 వేలు నగదు ఇంకా 4 మొబైల్ ఫోన్లు దొంగతనం చేసినందుకు నిందితుడికి 6 ఏళ్ళ కారాగార శిక్ష 15 వేలు జరిమానా విధించారన్నా రు.అలాగే క్రైమ్ నం.89/2025 సెక్షన్ 305(ఖ) బిఎన్ ఎస్ కేసులో కోటదుర్గమ్మ గుడిలో ఉన్న హుండీ దొంగతనం కేసులో 3 సంవత్సరాల కారాగార శిక్ష 10 వేలు జరిమానా విధించారని తెలిపారు.ఈ రెండు కేసుల్లో కలిపి నిందితుడికి మొత్తం 9 ఏళ్లు జైలుశిక్షను జెఎఫ్‌సిఎం జడ్జ్ జి.హర్షవర్ధన్ విధించారన్నారు. అంతేకాకుండా శిక్ష విధించబడిన నిందితుడిని బొబ్బిలి సబ్ జైలుకు తరలించామని పేర్కొన్నారు.

# కేకుకోసి ఘనంగా మహిళా దినోత్సవ సంబరాలు




రామభద్రపురం, ఫిబ్రవరి 7 ప్రభాతవార్త

7 మార్చి అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆరికతోట లో శనివారం కిట్టీపార్టీ మహిళా మండలి సభ్యులు అరుణశ్రీ పట్నాయక్ ఇంటిలో సమావేశమై ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలియజేసు కున్నారు. కిట్టీ పార్టీ సభ్యులంతా మూకుమ్మడిగా గీతా పారాయణం, లలితా సహస్రనామాలు పఠించారు. పట్టణాల్లో కిట్టీపార్టీ పేరిట పొదుపులు చేసుకొని అవసరం ఉన్న మహిళలకు ఆ మొత్తాన్ని చీటీల రూపంలో ఇవ్వడం జరిగేది.ఇప్పుడు అదే సంస్కృతి గ్రామాల్లో కూడా అలవరచడం జరుగుతుంది. గ్రామాల్లో కూడా 20 నుంచి 30 మంది మహిళలు సంఘంగా ఏర్పడి ప్రతీ నెల ఒకరి ఇంటిలో విందు,వినోదం,దైవ నామ స్మరణతో కాలక్షేపం చేస్తూ పొదుపు మొత్తాన్ని లాభాపేక్ష లేకుండా సర్దుబాటి చేసుకోవడం జరుగుతుంది. అనంతరం కేకుకోసి శుభాకాంక్షలు తెలియజేస్తూ మిఠాయిలు పంచిపెట్టారు.ఆట పాటల్లో గెలుపొందిన మహిళలకు వంట సామాగ్రి పంచిపెట్టారు.

# చిన్న పరిశ్రమల ఏర్పాటుకు ప్రభుత్వాల తోడ్పాటు

## రూ.3 లక్షల రుణ సదుపాయం రాయితీ

బలిజిపేట మార్చి 7 ప్రభాతవార్త

బలిజిపేట మండల పరిషత్ కార్యాలయంలో చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునేందుకు చదువుకుని, ఆసక్తి కలిగిన నిరుద్యోగ యువతీ యువకులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తోడ్పాటునందిస్తాయని తెలిపారు కార్యాలయ సమావేశ మందిరంలో కళ్ళ జగదీష్ అధ్యక్షతన ఎంఎస్ఎంఈ అవగాహన సదస్సు జరిగింది. చిన్న పరిశ్రమలు ఏర్పాటు చేసుకునే యువ పారిశ్రామికవేత్తలకు కేంద్ర ప్రభుత్వం జెడ్ (జీరో ఎఫెక్ట్, జీరో డిఫెక్ట్) సర్టిఫికెట్ ఉచితంగా జారీ చేస్తున్నడని చెప్పారు. అలాగే పారిశ్రామికవేత్తలుగా ముందుకు వచ్చే యువతకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రూప 3లక్షల వరకూ రుణ సదుపాయంతో పాటు రాయితీ ఇచ్చి ప్రోత్సహిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏజెడ్ క్వాలిటీ డెవపర్మెంట్ కంపెనీ అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ,ప్రాజెక్టు కోఆర్డినేటర్ ఎస్.సాగర్ ఎంఎస్ ఐఈ సిబ్బంది ఈ కార్యక్రమంలో మండలంలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ సంఘం చేతువృత్తులు వారు చిన్నతరహా పరిశ్రమం ప్రతినిధులు పాల్గొన్నారు.



విజయనగరం పార్వతీపురం మన్యం
వార్త 25

# ఎస్ సొసైటీ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం..




కొమరాడ, మార్చి 7 ప్రభాతవార్త

మండలం లో గుణద తీలేసు పంచాయితి బిన్నిడి గ్రామం లో మహిళ దినోత్సవం ను యస్ సొసైటీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు మండల ఉద్యాన శాఖ అధికారి గిరిజ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఆదివాసీ మహిళలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి సాధించాలంటే చదువు మరియు అవగాహన ద్వారానే సాధ్యం అవుతుంది అన్నారు . మహిళంసాధికరత కు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎస్ సొసైటీ కార్యదర్శి షేక్ గౌస్ మాట్లాడుతూ ఆడపిల్ల కు పెళ్లి ఈడు రాక ముందు పెళ్ళి వద్దు చదువు కోసం ప్రోత్సహించాలన్నారు.తద్వారా వారికి మంచి భవిష్యత్ ఉంటుందని చెప్పారు . ఈ కార్యక్రమంలో సచివాలయ వి ఆర్ ఒ పావని, వెల్ఫేర్ అసిస్టెంట్ భాను ప్రియ , పంచాయితీ సెక్రటరీ హరి ప్రసాద్ యస్ సొసైటీ సిబ్బంది గణేష్,మల్లేష్, గున్నమ్మ, పంచాయితీ మహిళ లు పాల్గొన్నారు.

# ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంస



మక్కువ మార్చి 7 ప్రభాత వార్త:

మక్కువ మండలం ములక్కాయవలసలోని పి.ఎం.శ్రీ ఎ.పి. మోడల్ స్కూల్ కు చెందిన 8వ తరగతి విద్యార్థులు ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలో ప్రతిభ కనబరిచి అర్హత సాధించారు. అర్హత సాధించిన విద్యార్థులు సాత్విక్, వర్షిణి, భవ్య శ్రీ ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ స్వర్ణలత విద్యార్థులను అభినందించారు. అలాగే విద్యార్థులను సిద్ధం చేసిన ఉపాధ్యాయులు చటర్జీ, హరినాథ్, శైలజ లుఅభినందించారు. అర్హత సాధించిన విద్యార్థులకు ప్రభుత్వం నుంచి 9వ తరగతి నుంచి ఇంటర్ వరకు సంవత్సరానికి రూ.12,000 చొప్పున స్కాలర్‌షిప్ అందజేయబడుతుందని తెలిపారు.

# వైభవంగా దుర్గాదేవి గుడిలో ప్రతిష్ట పూజలు



దత్తిరాజేరు మార్చి 7 ప్రభాత వార్త

మండలంలోని కోమటిపల్లి గ్రామ సమీపంలోగర్భం రోడ్డు జంక్షన్ వద్ద నూతనంగా నిర్మించిన దుర్గాదేవి ఆలయ ప్రతిష్ఠ మహోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వేద పండితులు మరియు పురోహితులు ఆరవెల్లి వేణుమాధవ శర్మ రంప ఉమామహేశ్వర శర్మ రాజేశ్వర శర్మ.మంత్రోచ్ఛరణ జరిపిదుర్గాదేవికి ప్రతిష్ట చేశారు ప్రతిష్ట కార్యక్రమానికి భక్తులు పాల్గొన్నారుగ్రామ పెద్దలు భక్తులుకు 8 మందిపురోహితులు హోమాల వద్ద పూజలు చేశారు దుర్గాదేవికి కుంకుమ పూజలు చేశారు గుడి వద్ద భక్తులు పూజలు చేశారు అమ్మవారు ఆశీస్సులు మన అందరిపై ఉండాలని మొక్కుకున్నారు ఆఖరి రోజు గుడి వద్ద అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేస్తామని భక్తులందరూ వచ్చి అమ్మవారు తీర్థప్రసాదాలు స్వీకరిస్తారని కోరడమైనది.

# సివిల్స్‌లో గజపతినగరం విద్యార్థులు సత్తా చాటడం గర్వంగా ఉంది

## -మంత్రి కొండపల్లి శ్రీనివాస్



విజయనగరం, మార్చి 7 (ప్రభాతవార్త ప్రతినిధి )

ఇటీవల వెల్లడైన సివిల్స్ ఫలితాల్లో గజపతి నగరం నియోజకవర్గానికి చెందిన విద్యార్థులు సత్తా చాటడం ఎంతో గర్వంగా ఉందని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ హర్షం వ్యక్తం చేసారు. సివిల్ సర్వీసెస్ ఫలితాల్లో గంట్యాడ మండలం కోర్లాం గ్రామానికి చెందిన ప్రమోద్ విష్ణు, యూపీఎస్సి ఫలితాల్లో జాతీయ స్థాయిలో 640 వ ర్యాంక్ సాధించి ఆల్ ఇండియా రెవెన్యూ సర్వీసెస్ కు ఎంపిక కావడంతో విష్ణు తన తల్లి తండ్రులతో కలిసి మంత్రి కొండపల్లి శ్రీనివాస్ కార్యాలయానికి చేరుకోగా ప్రమోద్ విష్ణును మంత్రి సత్కరించారు. తనను సివిల్స్ లో నిరంతరం ప్రోత్సహించి, 2 నెలల క్రితం మరణించిన తల్లికి, విష్ణు ఈ విజయాన్ని కానుకగా ఇవ్వడం నిజంగా గర్వకారణం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాన్ని కేవలం ఉద్యోగంగా చూడకుండా, ప్రజలకు నమ్మకమైన సేవలు అందించే వేదికగా చూడాలని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని మంత్రి సూచించారు. అలాగే సివిల్స్ ఫలితాల్లో సత్తా చాటిన మరో విద్యార్థి పీ భార్గవ్ తండ్రి సత్యంతో మంత్రి ఫోన్ లో మాట్లాడి అభినందనలు తెలియజేసారు.

8 - 3 pg 9..qxd:8 - 3 pg 9..qxd 1/1/02 6:07 AM Page 1



# సృజన శీలి ఈ విద్యా వల్లి!



చదువుల తల్లి సరస్వతీ దేవి ఆ ఇంట్లో వారందరి మీద విద్య కటాక్షాల్ని నింపింది.ఆ ఇంట్లో ఆ ఇంటి పెద్దాయన తప్ప అందరికీ చదువుంది. అదొక దిగువ మధ్య తరగతి కుటుంబం. ఆ ఇంటి యజమాని గుడెల్లి రాజేష్ సింగరేణిలో కార్మికునిగా పని చేస్తుంటాడు. రామగుండం రీజియన్‌లో ఓసిపి 1లో జనరల్ మజ్దూర్‌గా పని చేస్తున్నాడు. పెద్ద గొప్ప జీతమేం కాదు. ఇల్లు గడుస్తుందంతే. మర్యాదగా బతుకు వెళ్ళ దీస్తుంటాడు. అయితే పిల్లల్ని చదివించాలన్న తపనతో పాటు చదువుల్లో ఆణిముత్యాల్లాంటి బిడ్డలు కూడా అంతే కష్ట పడ్డారు. ఇలాంటి కుటుంబ నేపథ్యం కల కుటుంబంలోని మూడో సంతానం గుడెల్లి సృజన ఇప్పుడు సివిల్స్‌లో దేశంలోనే 55 ర్యాంక్ తెచ్చుకుంది. పెద్దపల్లి జిల్లా పన్నూరు గ్రామంలో పాఠశాల విద్య నభ్యసించింది. పదోతరగతి పూర్తి కాగానే తన కలల్ని నిజం చేసుకునే క్రమంలో హైదరాబాద్ చేరుకుంది. తొలినాటి లక్ష్యం ఇంజనీరింగ్ చదవాలని ఎం పిసి గ్రూప్ తీసుకుని మంచి ర్యాంక్ సాధించింది.మంథనిలోని. జెఎన్ టియు కళాశాలలో బి టెక్ కంప్యూటర్స్ చేరింది. అక్కడా మంచి మార్కులతో రాణించింది. అంతటితో ఆగలేదు. తండ్రి ఆర్థికస్థితిగతుల మాటెలా ఉన్నా మరో లక్ష్యంతో ముందడుగు వేసింది. ఇవన్నీ తన తండ్రి ప్రోత్సాహం తోనే నేడు సివిల్స్‌లో లక్ష్యాన్ని సాధించానని చెబుతోంది సృజన. తనకు చిన్ననాడే ఐఎఎస్ చదవాలన్న అభిలాష ఉండేది. అది తెలిసి నాన్న అన్ని విధాలా వెన్ను తట్టే వారు. ఐదేళ్ల పాటు పట్టుదలతో చదివి టిజిపిఎస్ సి గ్రూప్ వన్ పరీక్షల్లో 35 వ ర్యాంక్ సాధించింది. ఫలితంగా డిఎస్పీగా ఎంపికై శిక్షణ పొందుతోంది. నేటి సివిల్స్‌లో తాజా ఫలితం తనకెంతో సంతోషాన్నిచ్చిందని సృజన తన భవిష్యత్‌ను గూర్చి చెబుతూ భారీ ఆశయాలను ముందుంచింది. పేదప్రజల సేవలో తరిస్తానంటోంది. తన కలలు నిజమైనప్పుడు వాటిని సార్థకత చేయడమే తన ధర్మమని భావిస్తోంది. ఆమె ఇంటిల్లిపాదీ విద్యావంతులు కావడం అంతా నాన్న చలువ వల్లేనని చెబుతుంటే ఆమె కళ్ళల్లో ఆనంద బాష్పాలు రాలాయి. అన్నయ్య రవితేజ మెకానికల్ ఇంజినీరింగ్ చదివాడు. ఇప్పుడు సినీ చిత్రసీమలో ఉద్యోగం. తమ్ముడు విష్ణుతేజ ఎన్ఐటీలో ఆర్కిటెక్చర్ చదివాడు. మా అమ్మ గృహిణిగా మా ఆలనా పాలనా చదివేది.. నాన్న మాత్రం మాకు చదువులకు ఏ లోటూ లేకుండా చూసుకోవడం మా అదృష్టం అని వివరించింది. □



# నాడు పోరాటం, నేడు సాధికారత

**మహిళా దినోత్సవం రోజు కాదు, అది శతాబ్దాల పోరాటానికి గుర్తు. 20వ శతాబ్దం ప్రారంభంలో కార్మిక ఉద్యమాల నుండి పుట్టిన ఈ రోజు, నేడు ప్రపంచవ్యాప్తంగా స్త్రీల సామాజిక, ఆర్థిక, రాజకీయ విజయాలను ఉత్సవంలా జరుపుకునే వేదికగా మారింది. 1908లో న్యూయార్క్‌లో తక్కువ పని గంటలు, మెరుగైన వేతనం మరియు ఓటు హక్కు కోసం 15 వేల మంది మహిళలు చేసిన ప్రదర్శన దీనికి పునాది. 1975లో ఐక్యరాజ్యసమితి అధికారికంగా మార్చి 8ని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది.**






లింగ సమానత్వం కేవలం మహిళల సమస్య కాదు, అది మానవ హక్కుల సమస్య మరియు ఆర్థికాభివృద్ధికి మూలమే నేటి ప్రాధాన్యత.విద్య మరియు ఆర్థిక సాధికారతతో అక్షరమే ఆయుధంగా ధరించి ముందుకు సాగుతుంది. "ఒక అబ్బాయికి చదువు చెబితే ఆ వ్యక్తికి మాత్రమే ఉపయోగం, కానీ ఒక అమ్మాయికి చదువు చెబితే ఒక కుటుంబానికి, తరవాత తరానికి చదువు చెప్పినట్లు" అన్న మాటలు అక్షర సత్యాలు. విద్యా రంగంలో నేడు పాఠశాల స్థాయి నుండి పరిశోధనల వరకు అమ్మాయిలు అగ్రస్థానంలో ఉంటున్నారు. సైన్స్, టెక్నాలజీ, ఇంజనీరింగ్, మాథ్స్ రంగాల్లో మహిళల భాగస్వామ్యం పెరుగుతోంది. అలాగే ఆర్థిక స్వాలంబన దిశలో భాగంగా స్వయం సహాయక సంఘాలు గ్రామీణ మహిళల జీవితాలను మార్చేశాయి. మహిళలను లక్షాధికారులుగా, పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దే 'లఖ్ పతి దీదీ' వంటి పథకాలు మహిళలను పారిశ్రామికవేత్తలుగా మారుస్తున్నాయి. అయినా కొన్ని సవాళ్లను కూడా ఎదుర్కోవలసి వస్తుంది. సమాన పనికి సమాన వేతనం ఇంకా కొన్ని రంగాల్లో అందని ద్రాక్షగానే ఉంది. దీనిపై మరింత అవగాహన పెరగాలి. రాజకీయంగా కూడా నాయకత్వ లక్షణాలను అలవారచుకొని చట్టసభల్లో నిర్ణయాధికారంలో మహిళలు ముందంజలో వుంటున్నారు. పరిపాలనలో మహిళలు ఉన్నప్పుడు ఆ సమాజం మరింత మానవీయంగా ఉంటుందని గణాంకాలు చెబుతున్నాయి. మహిళా రిజర్వేషన్ బిల్లు అంటే భారత పార్లమెంటులో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం పొందడం ఒక చారిత్రక మైలురాయి. భవిష్యత్తులో దేశ రాజకీయ ముఖ చిత్రాన్ని ఈ మహిళా రిజర్వేషన్ బిల్లు మార్చ నుంది. సర్పంచ్‌లుగా బాధ్యతలు చేపట్టిన మహిళలు గ్రామాల్లో స్థానిక సంస్థల నుండి పార్లమెంట్ వరకు అద్భుతమైన మార్పులు తెస్తున్నారు. అలాగే కేవలం ఇంటిని నిర్వహించ డమే కాదు, బహుళజాతి కంపెనీలకు సి.ఇ.ఓ లుగా వ్యవహరిస్తూ ప్రపంచ ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తు కార్పొరేట్ నాయకత్వంలోను సత్తా చాటుతున్నారు. మహిళా సాధికారత భౌతిక భద్రత మరియు ఆరోగ్యంతోనే సాధ్యం. రక్తహీనత మరియు ప్రసూతి మరణాలను తగ్గించడంలో ప్రభుత్వాలు తీసుకుం టున్న చర్యలు ఫలిస్తున్నాయి. అయితే, ఆరోగ్యం మరియు రక్షణ భద్రమైన సమాజం ఆరోగ్యవంతురాలైన మహిళ మానసిక ఆరోగ్యంపై కూడా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. అలాగే రక్షణ చట్టాల విషయానికి వస్తే నిర్భయ ఫండ్, వన్ స్టాప్ సెంటర్స్(సఖి), జాతీయ ఉమెన్ హెల్ప్లైన్ (181) దిశ చట్టం, షీ టీమ్స్ వంటి వ్యవస్థలు మహిళలకు భద్రతా భావాన్ని కల్పిస్తున్నాయి. సైబర్ క్రైమ్స్ పెరుగుతున్న వేళ, డిజిటల్ భద్రతపై మహిళలు అవగాహన పెంచుకోవాలి. ఇంకా సామాజిక మార్పు దిశలో భాగంగా కట్న వేధింపులు, బాల్య వివాహాల వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి చట్టాలతో పాటు సామాజిక చైతన్యం ముఖ్యం. స్ఫూర్తిదాయక గాథలతో ముందుకు సాగుదాం, శిఖరాలను అధిరోహిద్దాం. ప్రపంచాన్ని మార్చిన కొందరు భారతీయ మహిళల స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకుందాం. పి.వి. సింధు (క్రీడలు), నిర్మలా సీతారామన్ (రాజకీయం), ద్రౌపది ముర్ము (అత్యున్నత పదవి), కల్పనా చావ్లా (అంతరిక్షం) వంటి వారు ప్రతి అమ్మాయికి ఆదర్శంవంతంగా నిలుస్తారు. మహిళా దినోత్సవం అంటే కేవలం ఒక రోజు వేడుక కాదు. మిగిలిన 364 రోజులు కూడా మహిళలను గౌరవించే, వారికి సమాన అవకాశాలు కల్పించే వాతావరణం ఇంట్లోనే మొదలవ్వాలి. "స్త్రీ శక్తికి హద్దులు లేవు. ఆమె తలచుకుంటే ఆకాశమే హద్దు" అంటున్న మహిళలకి హ్యాట్సాఫ్. మహిళలందరికి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు, జేజేలు వందనాలు.



-పింగళి భాగ్యలక్ష్మి

# చాట్‌జీ పిటి సహాయంతో..



సంకల్ప సాధనే లక్ష్యంగా శ్రమించే వాళ్లని విజయం తప్పక వరిస్తుంది. మోనికా శ్రీవాస్తవ ప్రయాణమే ఇందుకు నిదర్శనం. ఉత్తరప్రదేశంలో పుట్టి పెరిగారు మోనికా. నాన్న బ్రజేష్ ఇంజినీర్. అమ్మ భారతి స్కూల్ ప్రిన్సిపల్ ఇద్దరి వృత్తిరీత్యా చిన్నతనంలోనే బీహార్‌లోని ఔరంగాబాదు మకం మార్చారు వీళ్లు. మోనికా చిన్నప్పట్నుంచీ చదువులో చురుగ్గా ఉండేది. మ్యాథ్స్ ఈమెకు ఇష్టమైన సబ్జెక్ట్. అందుకే ఇంజినీరింగ్‌లో కెరియర్‌ను నిర్మించుకోవాలనుకున్నారీమె. గువాహాటి ఐఐటీ నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజినీరింగ్‌లో పట్టా పొందారు. చెన్నైలోని ప్రముఖ కంపెనీలో సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీర్‌గా విధులు నిర్వర్తించే వారిమె. కానీ కోవిడ్ ఈమె ఆలోచనల్ని మార్చింది. ఖినా కాజిన్స్ అందరూ వైద్యం, పోలీస్ వృత్తుల్లో స్థిరపడ్డారు. లాక్డౌన్ సమయంలో ఫ్రంట్ లైన్ వారియర్స్ వారికి సేవలు అందించిన నేను ఎప్పటికి మరచి పోలేను. నేనూ వాళ్లలా పనిచేయాలని కోరుకున్నా. అందుకే యూపీఎస్సీ రాయాలనుకున్నా. పరీక్షలకు సన్నద్ధమవ్వడం మొదలు పెట్టా. ఉద్యోగం చేస్తూనే ఖాళీ సవ యాల్లో చదువుకునేదాన్ని. ఈ లోపు బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (బీపీఎస్సీ) నోటిఫికేషన్ వచ్చింది. అది రాసి పాసై 2022లో రాష్ట్ర పన్నుల శాఖలో అసిస్టెంట్ కమిషనర్‌గా ఉద్యోగం సంపాదించుకున్నా అనే మోనిక 2023లో సివిల్స్ రాసి 455వ ర్యాంకు సాధించారు. దాంతో సంతృప్తి చెందలేదామె. ఉద్యోగం చేస్తూనే మళ్లీ పరీక్షకు సన్నద్ధమవ్వడం మొదలుపెట్టారు. రోజులో ఎనిమిది గంటలు చదవడానికే కేటాయించేవారట. ఇంటర్వ్యూలో ఒపీనియన్ బేస్డ్ ప్రశ్నలకు సమాధానం ఇవ్వడానికి చాటీజీపీని ఉపయోగించుకున్నారట ఈమె. చాట్‌బాట్ ఒక సమస్యకు అన్ని కోణాల్లో సమాధానాలు ఇచ్చేది సానుకూల ప్రతికూల అంశాల్ని అర్థం చేసుకోవడంలో అది నాకు చాలా సహాయపడింది అంటారీమె. వీటన్నింటి ఫలితంగా ప్రస్తుతం విడుదలైన యూపిఎస్సీ ఫలితాల్లో 16వ ర్యాంకును సాధించారీమె. □

# మొదటి మహిళా నెట్‌వర్క్



అది 1910... భారత దేశంలోని మహిళలు పరదాల వెనక నుంచే ప్రపంచాన్ని కాలమయిన సమయంలో స్త్రీ విద్యను ప్రోత్సహించడంతో పాటు వాళ్ల స్థితిగతులను మార్చేందుకు కుల, మ. ప్రాంతం భేదాలు లేకుండా దేశవ్యాప్తంగా ఉన్న మహిళలందర్నీ ఏకం చేయాలనుకు న్నారు సరళా దేవి చౌధురాణి. భారత్ స్త్రీ మహామండల్ని ఏర్పాటు చేశారు. ఇది మొట్టమొదటి అఖిల భారత మహిళా సంస్థ. దీనికోసం లాహోర్, అలహాబాద్, ఢిల్లీ, కరాచీ, అమృత్సర్, హైదరాబాద్, కాన్పూర్ హజారీబాగ్, కోల్కతా... వంటి అనేక కార్యాలయాలను కలిగి ఉంది. సరళా దేవి.... రవీంద్రనాథ్ ఠాగూర్ మేనకోడలు కావడం విశేషం. భర్త మరణం తర్వాత భారత్ స్త్రీ శిక్షా సదన్ పాఠశాలలనునిర్వహించారు. □

# దేవుడికి లెక్క చెప్పాలి..జాగ్రత్త

అంతర్వాణి

'యౌవనస్థులు దేనిచేత తమ నడత శుద్ధిపరచుకొందురు? నీ వాక్యమునుబట్టి దానిని జాగ్రత్తగా చూచుకొనుట చేతనే గదా?' (కీర్తన 119:9), 'యౌవనుడా, నీ యౌవనమందు సంతోషపడుము, నీ యౌవనకాలమందు నీ హృదయము సంతుష్టిగా ఉండనిమ్ము, నీ కోరికచొప్పునను నీ దృష్టియొక్క యిష్టము చొప్పునను ప్రవర్తింపుము, అయితే వీటన్నిటినిబట్టి దేవుడు నిన్ను తీర్పులోనికి తెచ్చునని జ్ఞాపక ముంచుకొనుము' (ప్రసంగి 11:9). నేటికాలంలో యువత చాలా..చాలా సున్నితంగా పెరుగుతున్నారు. అంతే నిర్లక్ష్యంతో కూడా ప్రవర్తిస్తున్నారు. లేతవయసులోనే చెడు అలవాట్లకు గురై, జీవితాలను పాడుచేసుకుంటున్నారు. ఒకవైపు ఆధునిక సాంకేతిక సదుపాయాలను ఉపయోగించుకుని, విదేశాలకు ఉన్నత చదువులకోసం వెళ్తున్న సంఖ్య పెరుగుతున్నది. పోటీప్రపంచంలో పరుగులు తీస్తూ, తమ కెరీర్‌ను అద్భుతంగా తీర్చిదిద్దుకుంటున్నారు. మరోవైపు జీవితాన్ని లైట్‌గా తీసుకుని, చెడు స్నేహితులతో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతూ, సమాజానికి హాని తలపెడుతున్నారు. పెద్దలు గద్దించేందుకు ప్రయత్నిస్తే తిరుగుబాటు చేస్తున్నారు. ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. విశ్వాసులుగా యువతను దేవుడి మార్గంలో పెంచడం తల్లిదండ్రులకు ఒక సవాలుతో కూడిన విషయంగా మారింది. దేవుడి సన్నిధిలో మన బిడ్డలు జీవించాలని కోరుకుంటాం. ఆసక్తిగా ప్రభువును సేవించేందుకు నేర్పించాలి. దేవుడిలోనే పరిపూర్ణమైన సంతోషం ఉంది. బైబిల్‌లో అద్భుతమైన సంఘటనలు ఉన్నాయి. అందులోని మాధుర్యాన్ని పిల్లలు, యవ్వన స్తులు రుచి చూసేలా చేయాలి. యంగ్‌ఏజ్‌లో ఆనందించాలని కోరుకుంటారు. దానికోసం ఏది చేసేందుకైనా వెనుకాడు. కానీ దేవుడు ఒకరోజు వీటన్నింటిపై లెక్క అడుగుతాడు. కాబట్టి దేవుడి హెచ్చరికలను గైకొని, భయభక్తుల్లో జీవిద్దాం.

-పి.వాణిపుష్ప

# 'పెద్ది' జాన్వీ కపూర్ బర్త్ డే స్పెషల్ పోస్టర్

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ పాన్ ఇండియా యాక్షన్ డ్రామా పెద్ది పోస్ట్‌ప్రొడక్షన్, ప్రమోషనల్ కార్యక్రమాలు శరవేగంగా జరుగుతున్నాయి. బుచ్చి బాబు సనా దర్శకత్వంలో, వృద్ధి సినిమాస్ బ్యానర్‌పై వెంకట సతీష్ కిలారు నిర్మించిన ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రపంచవ్యాప్తంగా గ్రాండ్‌గా విడుదలకు సిద్ధమవుతోంది. ఈ చిత్రంలో రామ్ చరణ్ సరసన హీరోయిన్‌గా నటిస్తున్న జాన్వీ కపూర్ పుట్టినరోజు సందర్భంగా మేకర్స్ ఒక ప్రత్యేక పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ పోస్టర్‌లో ఆమె సంప్రదాయ శైలిలో కనిపిస్తూ కూడా గ్లామరస్‌గా ఆకట్టుకుంటున్నారు. సినిమాలో ఆమె అచ్చియమ్మ అనే పల్లెటూరి అమ్మాయిగా కనిపించనున్నారు.



పోస్టర్‌లో మెరూన్ కలర్ ఎంబ్రాయిడరీ బ్లౌజ్, మ్యాచింగ్ లెహంగా ధరించి ఆమె స్టైలిష్‌గా కనిపిస్తున్నారు. మెడలో లేయర్డ్ నెక్లెస్‌లు, చేతికి బ్రేస్‌లెట్, ఎరుపు రంగు రౌండ్ సన్‌గ్లాసెస్ ఆమె లుక్‌కు ప్రత్యేక ఆకర్షణను అందిస్తున్నాయి. లూజ్ హెయిర్, కాన్ఫిడెంట్ పోజ్‌తో ట్రెడిషనల్ చార్మ్‌కు మోడర్న్ టచ్‌ను జోడించారు.ఎఆర్ రెహమాన్ సౌండ్‌ట్రాక్ ఇప్పటికే సంచలనాన్ని సృష్టించింది, చికిరి చికిరి, ఇటీవల విడుదలైన రైరై రా రా పాటలు వరల్డ్ వైడ్ వైరల్ అయ్యాయి.ఈ చిత్రంలో శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, దివ్యేందు, బోమన్ ఇరానీ ఇతర ప్రముఖ పాత్రలను పోషిస్తున్నారు.ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. సినిమాటోగ్రాఫర్ ఆర్ రత్నవేలు, ఎడిటర్ నవీన్ నూలి, ప్రొడక్షన్ డిజైనర్ అవినాష్ కొల్లా. 'పెద్ది' సమ్మర్ సీజన్‌లో బిగ్గెస్ట్ బ్లాక్‌బస్టర్‌గా నిలువడానికి సిద్ధమోతోంది.

# 'భోగి' స్పెషల్ పోస్టర్ రిలీజ్

చార్మింగ్ స్టార్ శర్వా, బ్లాక్ బస్టర్ మేకర్ సంపత్ నందితో కలిసి భారీ పాన్‌ఇండియా పీరియడ్ యాక్షన్ డ్రామా 'భోగి' సినిమా చేస్తున్నారు. శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్ పై కెకె రాధామోహన్ ఎపిక్ స్కేల్‌లో నిర్మిస్తున్న ఈ చిత్రాన్ని లక్ష్మీ రాధామోహన్ సమర్పిస్తు న్నారు. శర్వాకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతూ, మేకర్స్ ఈరోజు ఒక ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేశారు. ఈ పోస్టర్‌లో శర్వా పూర్తిగా మాసీ, ఇంటెన్స్ అవతార్‌లో కనిపిస్తూ ఆకట్టుకుంటున్నారు. రగ్గడ్ జుట్టు , గడ్డంతో శర్వా రా, రెబెలియస్ లుక్‌లో కనిపిస్తున్నారు. పెదవుల మధ్య బీడి



పెట్టుకుని, దాని నుంచి నెమ్మదిగా బయటకు వస్తున్న పొగ ఆయన పాత్రలోని అటిట్యూడ్‌ను మరింత హైలైట్ చేస్తోంది. చెమటతో తడిసిన ముఖం, రఫ్ టెక్స్చర్ పాత్రలోని గ్రిటీ రియలిజాన్ని చూపిస్తోంది. ఇంటెన్స్ ఎక్స్‌ప్రెషన్ ఫియర్స్, రాజీ పడని వ్యక్తిత్వాన్ని ప్రజెంట్ చేస్తోంది. ఎ బ్లడ్ ఫెస్ట్" అనే ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం శరవేగంగా కొనసాగుతోంది. ఈ చిత్రంలో శర్వానంద్ ఇప్పటివరకు కనిపించని రస్టిక్, ఇంటెన్స్ పాత్రలో కనిపించనున్నారు. ఆయన మేకోవర్ ఇప్పటికే టాక్ ఆఫ్ ది ఇండస్ట్రీగా మారింది.డైరెక్టర్ సంపత్ నంది ఈ చిత్రాన్ని 1960ల కాలంలో ఉత్తర తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దు ప్రాంతం నేపథ్యంలో తెరకెక్కిస్తు_న్నారు.ప్రస్తుతం హైదరాబాద్‌లో నిర్మించిన భారీ సెట్లో హైఆక్టేన్ యాక్షన్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నారు.ఈ చిత్రంలో అనుపమ పరమేశ్వరన్, డింపుల్ హయతి కథానాయిక లుగా నటిస్తున్నారు.ఈ చిత్రాన్ని ఆగస్టు 28న రక్షా బంధన్ సందర్భంగా తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషలలో ఒకేసారి గ్రాండ్ పాన్‌ఇండియా రిలీజ్ కానుంది.

# అల్లుశిరీష్, నయనికారెడ్డిల వివాహ వేడుక

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అల్లు శిరీష్ నయనికా రెడ్డి నూతన దంపతులకు శుభాకాంక్షలు తెలిపారు. మరియు మెగా పవర్ స్టార్ రామ్ చరణ్, ఉపాసన దంపతులు తాజాగా జరిగిన అల్లు శిరీష్ మరియు నయనికా రెడ్డిల వివాహ వేడుకలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ వేడుకలో రామ్ చరణ్ మాలధారణలో కనిపించగా, ఉపాసన సాంప్రదాయ పసుపు రంగు డ్రెస్‌లో మెరిసిపోయారు. నూతన వధూవరులను ఆశీర్వదించిన ఈ జంట, వేడుకలో ఇతర కుటుంబ సభ్యులతో కలిసి సందడి చేశారు.ఈ





వివాహ వేడుకకు సంబంధించిన ఫోటోలు ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్, ఉపాసనలు కొత్త దంపతులతో కలిసి దిగిన గ్రూప్ ఫోటో అభిమానులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఈ ఫంక్షన్‌లో మెగా మరియు అల్లు కుటుంబ సభ్యులందరూ ఒకే చోట చేరి సందడి చేయడం విశేషం. చరణ్ మరియు ఉపాసన తమ బిజీ షెడ్యూల్స్ నుండి సమయాన్ని కేటాయించి ఈ ఫ్యామిలీ ఈవెంట్‌కు హాజరయ్యారు. మెగా పవర్ స్టార్ తన ఫ్యామిలీ బాండింగ్‌ను మరోసారి చాటిచెప్పారని అభిమానులు ఈ ఫోటోలపై కామెంట్స్ చేస్తున్నారు

# తెర

## 'మంగాపురం' తిరుపతిలో మూడో కీలక షెడ్యూల్ పూర్తి



RX 100, మంగళవారం చిత్రాలలో ప్రేక్షకులు, విమర్శకుల ప్రశంసలు అందుకున్న దర్శకుడు అజయ్ భూపతి, ప్రస్తుతం ఖశ్రీనివాస మంగాపురంఖి ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహిస్తున్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, మహేష్ బాబు సోదరుడి కుమారుడు జయ కృష్ణ ఘట్టమ నేని ఈ సినిమాతో హీరోగా పరిచయం అవుతున్నారు. రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంలో హీరోయిన్ గా నటిస్తున్నారు. కలెక్షన్ కింగ్ మోహన్ బాబుఈ చిత్రంలో కీలక పాత్రలో కనిపించనున్నారు.అగ్ర నిర్మాత అశ్విని దత్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. నిర్మాత పి కిరణ్ నిర్మిస్తున్న శ్రీనివాస మంగా పురం ఇప్పటికే విడుదలైన టైటిల్ రివీల్, ఆకట్టుకునే ఫస్ట్ లుక్ పోస్టర్లు ప్రేక్షకుల్ల ఆసక్తిని రేకెత్తిం చాయి.ఇటీవల చిత్రబృందం తిరుపతిలో జరిగిన కీలకమైన మూడో షెడ్యూల్‌ను విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో కృష్ణ ఘట్టమనేని, రాషా తడాని తదితర ప్రధాన తారాగణంపై ముఖ్య సన్నివేశాలను చిత్రీకరించారు. ఈ షెడ్యూల్ పూర్తవడంతో సినిమా షూటింగ్ దాదాపు 60 శాతం పూర్తయింది. ప్రస్తుతం చిత్ర నిర్మాణం వేగంగా కొనసాగుతోంది. మేకర్స్ భారీ స్థాయిలో ప్రాజెక్ట్‌ను రూపొందిస్తున్నారు.టాప్ టెక్నికల్ టీమ్ ఈ చిత్రానికి పని చేస్తున్నారు. సంగీతాన్ని జివి ప్రకాశ్ కుమార్ సమకూరుస్తుండగా, ప్రముఖ సినిమా టోగ్రాఫర్ జయకృష్ణ ఖీది, ఎడిటింగ్ బాధ్యతలను మాధవ్ కుమార్ గుల్లపాటి నిర్వహిస్తుండగా, ప్రొడక్షన్ డిజైనర్ సాహి సురేష్. హైఇంటెన్సిటీ యాక్షన్ సన్నివేశాలకు రియల్ సతీష్ కొరియోగ్రఫీ అందిస్తున్నారు.

# సరస్వతికి అద్భుతమైన రెస్పాన్స్



వరలక్ష్మి శరత్ కుమార్ స్వీయ దర్శకత్వంలో, తన సోదరి పూజా శరత్ కుమార్ తో కలిసి దోస డైరీస్ బ్యానర్ పై నిర్మించిన చిత్రం ఖసరస్వతిఖ. హై కాన్సెప్ట్ థ్రిల్లర్‌గా రూపొందిన ఈ చిత్రంలో వరలక్ష్మి శరత్ కుమార్ ప్రధాన పాత్రలో నటించారు. మార్చి 6న ఈ సినిమా థియేటర్స్ లో విడుదలై అద్భుతమైన రెస్పాన్స్ తో ఘన విజయాన్ని సాధించి, సక్సెస్ ఫుల్ గా రన్ అవుతోంది. ఈ సందర్భంగా మేకర్స్ థాంక్ యూ మీట్ నిర్వహించారు.థాంక్యూ మీట్లో హీరోయిన్ డైరెక్టర్ వరలక్ష్మి శరత్ కుమార్ మాట్లాడుతూ... అందరికీ నమస్కారం. నేను నిన్న చాలా థియేటర్స్ కి వెళ్లాను. ప్రతి సీన్ కి ప్రతి డైలాగ్స్ చప్పట్లు కొడుతున్నారు. క్లైమాక్స్ చూసి చాలా సర్ప్రైజ్ అయ్యారు. ఆడియన్స్ రెస్పాన్స్ చూస్తుంటే చాలా ఆనందంగా అనిపించింది. అందరూ కూడా అద్భుతమైన రివ్యూస్ ఇచ్చారు. ఈ జర్నీలో సపోర్ట్ చేసిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. ఈ సినిమా ఇప్పటివరకు ఈ సినిమా చూసిన ప్రతి ఒక్కరికి థాంక్యూ.ఇది కేవలం విమెన్ సెంట్రిక్ సినిమా కాదు. ఇది ఒక మంచి థ్రిల్లర్. యాక్షన్ , ఎమోషన్ లవ్ అని ఉన్నాయి. తప్పకుండా ఒకసారి వెళ్లి సినిమా చూడండి. మీ అందరికీ నచ్చుతుంది. ఈ సినిమా చూసి అందరూ కూడా చాలా మంచి మెసేజులు పెట్టారు. మీ ప్రేమకి ధన్యవాదాలు. తప్ప కుండా చూడాల్సిన సినిమా ఇది. ఎంత ఎక్కువ మంది చూస్తే అంత సంతోషం. అందరికీ ధన్యవాదాలు.

# తెలుగు-తమిళ ద్విభాషా చిత్రం 'కార్మేని సెల్వం'



పాత్‌వే ప్రొడక్షన్స్ బ్యానర్‌పై అరుణ్ రంగరాజులు నిర్మాతగా రామ్ చక్రి దర్శకత్వంలో తెలుగు, తమిళ భాషల్లో రూపొందు తున్న ద్విభాషా చిత్రం'కార్మేని సెల్వం. విలక్షణ నటులు సముద్రఖని ప్రధాన పాత్ర పోషిస్తున్న ఈ చిత్రంలో గౌతమ్ వాసుదేవ్ మీనన్ కీలక పాత్రలో కనిపించనున్నారు. లక్ష్మీ ప్రియా, అభినయ, కార్తిక్ కుమార్, బడవ గోపీ, కోతండం, కరణ్ చక్రవర్తి, శంకర నారాయణ్ వి, హరిత పరాకోడ్ ఇతర పాత్రలు పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని ఏప్రిల్ 3న తెలుగు, తమిళ భాషల్లో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ చేయనున్నట్టు గురువారం ప్రకటించారు. ప్రముఖ డిస్ట్రిబ్యూషన్ సంస్థ పీవీఆర్ ఐనాక్స్ పిక్చర్స్ ఈ చిత్రానికి అధికారిక థియేట్రికల్ డిస్ట్రిబ్యూషన్ పార్ట్‌నర్‌గా చేరింది. దేశవ్యాప్తంగా పీవీఆర్ సంస్థ తమ విస్తరణను మరింత బలపరుచుకుంటున్న నేపథ్యంలో 'కార్మేని సెల్వం' సినిమాను భారీ స్థాయిలో విడుదల చేయడానికి సన్నాహాలు చేస్తున్నారు. ఆధునిక కాలానికి అనుసంధానమైన ఈ కథ ఇప్పటికే విడుదలైన ఫస్ట్ లుక్ పోస్టర్‌తో మంచి ఆసక్తిని రేకెత్తించింది. త్వరలో విడుదల కాబోయే టీజర్‌తో ప్రేక్షకుల్లో మరింత క్యూరియాసిటీని పెంచాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు.ఈ చిత్రం నిజాయితీతో జీవించే ఒక సాధారణ కార్ డ్రైవర్ సెల్వం జీవి తం చుట్టూ తిరుగుతుంది. ఆధునిక సమాజంలో ఎదురయ్యే ఒత్తిళ్ల మధ్య అతడు ఎలా ముందుకు సాగుతాడు అనే అంశాన్ని భావోద్వేగభరితంగా చూపించనున్నారు





## అబ్బ... ఎంత బాగుందో!

ప్రభాతవార్త-కంచిలి:
గులాబీ రంగు పుష్పాలతో అందరిని ఆకర్షిస్తోన్న టబే బుయ రోజా చెట్టును చూసి ప్రజలు బాగుంది అన డంలో అతిశయోక్తి లేదు. సోంపేట నుంచి బూరగాం వెళ్లే మార్గ మధ్యలో నింభాషిణి అమ్మవారి ఆలయం ఎదుట ఈ చెట్టు అందరిని ఆకర్షింపజేస్తోంది. మిగతా ఋతువుల్లో హరితంగా ఉంటూ మార్చి నెల వస్తే గులాబీ రంగులో చెట్టు అంతా మెరుస్తూ ఉంటుంది. ప్రతి సంవత్సరం నింభాషిణి అమ్మవారి సంబరాలకు ఈ చెట్టు ఆహ్వానం పలుకుతున్నట్టుగా అనిపిస్తోంది.

## క్రమశిక్షణ లోపించినట్లయితే బాలురు బాలికల గృహాలలో చదవాల్సి వస్తుంది

కంచిలి, మార్చి 7 ప్రభాతవార్త:

ప్రతి విద్యార్థి తల్లి తండ్రి గురువును గౌరవిస్తూ చక్కని విద్యను అభ్యసించాలని శ్రీకాకుళం జిల్లా శక్తి విభాగం సిబ్బంది వాసుదేవరావు ధనలక్ష్మి బైరగులు కోరారు. శ్రీకాకుళం సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ మహేశ్వర్‌రెడ్డి ఆదేశాల మేరకు ప్రతి పాఠశాలలో ధూమపానం, మద్యపానం, గంజాయి, మొబైల్ వాడకం, బైక్ రైడింగ్, అవాంఛిత కార్యక్రమాలపై బూరగాం ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు రోజారాణి ఆధ్వర్యంలో జరుగు ఈ అవగాహన సదస్సులో విద్యార్థులకు సంబంధించినటువంటి అనేక అంశాలను గురించి చర్చించారు. గృహహింస అత్యవసర సేవలు మహిళా వేధింపులు అక్రమ రవాణా లైంగిక వేధింపులు సైబర్ నేరములు మత్తు పదార్థాలు అలవాటు పడిన ఎడల 181 మరియు 112 మరియు 1091 మరియు 1930 మరియు 1972 వంటి నంబర్లకు సంప్రదించాలని కోరారు. విద్యార్థులు ఎటువంటి తప్పు త్రోవలో నడిచిన వారికి ప్రత్యేక జైలు అంటూ గృహాలు ఉంటాయని అందులో చదువు నేర్చుకోవాల్సి వస్తుందని ఈ సందర్భంగా జ్ఞానోపదేశం చేశారు. కార్యక్రమంలో చంద్రశేఖర్, నిరంజన్, గణేష్ సోమేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## సివిల్స్‌లో 463 ర్యాంకు సాధించిన రాముకు మంత్రి అచ్చెన్నాయుడు అభినందనలు



కోటబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త:
శ్రీకాకుళం జిల్లా సిగడాం మండలం నడిమివలస గ్రామానికి చెందిన సారోతు రాము సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో 463వ ర్యాంకు సాధించడం పట్ల రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. సాధారణ కుటుంబం నుంచి వచ్చిన రాము కష్టపడి చదివి ఈరోజు సివిల్స్‌లో మంచి ర్యాంక్ సాధించడం ఎంతో ఆనందంగా ఉందని మంత్రి తెలిపారు. పట్టుదల, కృషి ఉంటే ఎలాంటి పరిస్థితులలోనైనా విజయాన్ని సాధించవచ్చని రాము నిరూపించాడని అన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన యువకుడు దేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో మంచి ర్యాంక్ సాధించడం శ్రీకాకుళం జిల్లాకు గర్వకారణమని మంత్రి పేర్కొన్నారు. ప్రతిభ, కృషి ఉంటే ఏ విజయాన్నైనా సాధించవచ్చని చెప్పడానికి సారోతు రాము మరో మంచి ఉదాహరణ అని ఆయన అన్నారు. భవిష్యత్తులో మంచి అధికారిగా దేశానికి, రాష్ట్రానికి సేవలందించాలని మంత్రి అచ్చెన్నాయుడు ఆకాంక్షించారు. అలాగే యువత అతని విజయాన్ని ఆదర్శంగా తీసుకొని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలను చేరుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

## ముందస్తు అంతర్జాతీయ మహిళాదినోత్సవ వేడుకలు

ఇచ్ఛాపురం, మార్చి 7 ప్రభాతవార్త:

శాంతినికేతన్ స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తి రెడ్డి ఆధ్వర్యంలో మహిళ దినోత్సవం సందర్భంగా స్కూల్ సెక్రటరీ డి.ఇందిరా రెడ్డికి ఉపాధ్యాయులు పేరెంట్స్ శాలువ కప్పి పుష్పగుచ్ఛంతో సన్మానించారు. సురేఖ పట్నాయక్‌కి స్కూల్ చైర్మన్ డి.కృష్ణమూర్తిరెడ్డి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కె సి పూరి, ఉపాధ్యాయులు సురేఖ, శంకర్, పద్మజ, శ్రీధర్, శాంతి, రాజ్యలక్ష్మి, రవికుమార్, యశోద, జయలక్ష్మి, మీనా, సరోజిని, స్నేహ, పార్వతి, ప్రమీల, శిరీష, ప్రియదర్శిని ఎస్.పి.యల్స్ జిహారిక, యువశ్రీ, ఇంటరాక్ట్ క్లబ్ ప్రెసిడెంట్ మోహన్ ప్రియ, సెక్రెటరీ డి.హర్షవర్ధన్ రెడ్డి పాల్గొన్నారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. పంజా స్ట్రీట్ మోడల్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం ఘనంగా వేడుకలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు భాస్కరరావు ఉపాధ్యాయులు ఆదినారాయణ, రాణి, దుర్గమ్మ, శైలజ, సౌజన్య, సుశీల, నాగమణి పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలిగాం ఆవరణలో ముందస్తు అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుని ప్రమీల కుమారితో పాటు మహిళా ఉపాధ్యాయులు అమిత, స్వప్న, రేణుక, రాజ్యలక్ష్మి, భవాని ఫర్హానా, వాణి, దమయంతి, చంద్రవదన, సుప్రభలను పాఠశాల విద్యా కమిటీ చైర్మన్ శ్రీకాంత్ మహంతితో పాటు ఇన్‌చార్జ్ ప్రధానోపాధ్యాయులు నరేంద్రనాథ్ పట్నాయక్, ఉపాధ్యాయులు నీలిప్, మీను, రామ్మోహన్, భాస్కర్, ధర్మరాజు, శ్రీనివాస్ పుండి, ఉప్పాడ పాపారావు, కోటేశ్వరరావు మరియు బడియ గణేష్‌లు పాల్గొన్నారు.

## మహిళల హక్కుల పరిరక్షణకు కదలిరండి



కోటబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త:
మహిళల హక్కుల పరిరక్షణకు అన్ని వర్గాల ప్రజలు మరియు ప్రభుత్వ శాఖలు కృషి చేయవలసిన అవసరం ఉందని కోటబొమ్మాళి సీనియర్ న్యాయవాది కవిటి మన్మధరావు తెలియజేసారు. జూనియర్ సివిల్ జడ్జి ఎస్.వాణి ఆదేశాలు మేరకు శనివారం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక వెలుగు కార్యాలయంలో స్వయం శక్తి సంఘాల సభ్యులతో ఆయన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ వివాహ బంధం అన్నది అత్యంత పవిత్రమైనదని, దానిని కాపాడుకోవలసిన భాధ్యత భార్యభర్తల ఇరువురిపైన ఆధారపడి ఉందని తెలియజేసారు. భార్యకు చట్టరీత్యా విడాకులు ఇవ్వకుండా భర్త వేరొక స్త్రీని వివాహం చేసుకోవడం నేరమన్నారు. నిరాదరణకు గురైన భార్యలు తమ భర్తల నుండి భరణం పొందేందుకు కోర్టును ఆశ్రయించవచ్చునని, అదనపు కట్నం కోసం స్త్రీలను ఎటువంటి వేధింపులకు గురి చేయరాదని ఇది చట్టరీత్యా నేరమని, స్త్రీలను గౌరవించాల్సిన భాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. ఈ సదస్సులో వెలుగు కార్యాలయం ఎ.పి.యం. సూర్యనారాయణ, మహిళా మండలి అధ్యక్షులు హెచ్.శర్వాణి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల మద్దతు చూసి విమర్శలు చేయండి

### వైసిపి నేతలకు సవాలు విసిరిన టీడీపీ నేతలు



కవిటి, మార్చి 7 ప్రభాతవార్త
ప్రజల మద్దతును చూసి వైసిపి నేతలు విమర్శలు చేయడం సబబుగా ఉంటుందని దేశం నేతలు మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్, జిల్లా పార్లమెంటరీ ఉపాధ్యక్షులు సీపాన వెంకటరమణ పిఎసిఎస్ అధ్య క్షులు బాస్ దేవ్ ప్రధాన్‌తో పాటు పలువురు దేశం నేతలు వైసిపి నేతలకు సవాల్ విసిరారు. శనివారం నాడు కవిట్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ప్రభుత్వ విప్పు ఎమ్మెల్యే అశోక్ 2019లో 8000 మెజార్టీతో గెలిస్తే గత ఎన్నికల్లో 40 వేల మెజార్టీతో గెలిచారంటే ప్రజల మద్దతు ఏ స్థాయిలో ఉందో వైసీపీ నేతలు గమనించారని అన్నారు. కళింగపట్నం ఈదుపురం అరకభద్ర కొండ్రేవు వంతెన నిర్మాణం, కవిటి రాజపురం, సోంపేట, బెలగాం, ఇచ్చాపురం, కంచిలి మొదలైన చోట్ల నిర్మించిన సామాజిక ఆసుపత్రి భవనాలు ఎమ్మెల్యే అశోక్ అభివృద్ధికి చిరునామా కాదా అంటూ ఎద్దేవా చేశారు. సోంపేట కంచిలి మండలాలకు ఇరిగేషన్ ప్రాజెక్టుల కోసం 106 కోట్లు నిధులు మంజూరు చేయటం మీరు గమనించలేదా అంటూ విమర్శలు చేశారు. అటువంటి వ్యక్తిపై విమర్శలు చేయడం మీకు తగున అంటూ సవాలు విసిరారు. 2019 నుంచి 24 వరకు ఇచ్ఛాపురం నియోజవర్గంలో ప్రధాన రహ దారులన్ని నరకానికి నకళ్లుగా మారితే వాటిని అభివృద్ధి చేసిన ఘనత ఎమ్మెల్యే అశోక్‌ది కాదా? ఈ అభివృద్ధి మీకు కనిపించదా అంటూ వైసీపీ నాయకులపై ధ్వజమెత్తారు. వంశధార బహుదా నదుల అనుసంధానంపై ఇటీవల అసెంబ్లీలో గళమెత్తిన ఎమ్మెల్యే అశోక్ పనితీరుకు నిదర్శనమని అన్నారు. కూటమి ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధిని ఓర్వలేక ఇటువంటి విమర్శలు గుప్పించడం ఎంతవరకు సమంజసమని ధ్వజమెత్తారు. రానున్న రోజుల్లో ఇచ్ఛాపురం నియోజకవర్గం మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుందని ఇందులో ఎటువంటి సందేహం లేదంటూ అన్నారు. నీ విమర్శలకు ప్రజలే బుద్ధి చెప్తారని అన్నారు. మాజీ ఎంపీటీసీ దుర్యోధన ప్రగడ మణిబాబులతోపాటు దేశం నేతలు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు పరామర్శ



ఇచ్ఛాపురం, మార్చి 7 ప్రభాతవార్త:
బాలకృష్ణాపురం గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు మాజీ వైస్ ప్రెసిడెంట్ బదకల జగ్గయ్య గురువారం మృతి చెందారు. శనివారం స్థానిక మండల టీడీపీ పట్టణ, మండల నాయకులు బాలకృష్ణాపురం వెళ్లి అ కుటుంబానికి మనోధైర్యం కల్పిస్తూ సంతాపం తెలిపారు. అనంతరం హఠాన్మరణం చెందిన స్థానిక బహుదా విలేకరి రమణమూర్తి కుటుంబానికి మనోధైర్యం కల్పించి సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ దక్కత ఢిల్లీరావు పట్టణ అధ్యక్షులు పత్రి తవిటయ్య, నాయకులు, గ్రామ సర్పంచ్ బి.లోహిదాస్ కామేశ్వరరావు, సాడి సహదేవ, కె.ధర్మారావు మాధవ్, చంద్రశేఖర్, కురేష్ ఢిల్లీ, కోటి శంకర్, నారాయణ, ఎర్రయ్య, రామోజీ, కేదారి రామారావు తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పథంలో మరో ఆదర్శ గ్రామం ఇప్పగూడ

### జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి



సీతంపేట, మార్చి 7 ప్రభాతవార్త:
ఇప్పగూడ గ్రామం సమగ్ర అభివృద్ధిని సాధించి ఆదర్శవంతమైన ముస్తాబు గ్రామంగా రూపుదిద్దుకుం దని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి కొని యాడారు. శనివారం సీతంపేట మండలంలోని ఇప్పగూడ గ్రామంలో పండుగ వాతావరణం మధ్య జిల్లా కలెక్టర్ పర్యటించి, ముస్తాబు గ్రామంతో పాటు నూతనంగా నిర్మించిన సవర సాంస్కృతిక సామాజిక భవనాన్ని ప్రారంభించారు. పారిశుధ్యమే ప్రథమ ప్రాధాన్యమని కలెక్టర్ ఒక్క పిలుపుతో స్ఫూర్తి పొందిన గ్రామస్థులు శ్రమదానంతో వీధులన్ని శుభ్రం చేసుకుని, గ్రామాన్ని సుందరంగా తీర్చిదిద్దడం అభినందనీయమన్నారు. గ్రామంలో బహిరంగ మల, మూత్ర విసర్జనకు స్వస్తి పలికి, ప్రకృతితో మమేకమైన పర్యావరణ హితమైన జీవనశైలిని అలవర్చుకున్న గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. పారిశుధ్యానికి పెద్దపీట వేస్తూ ప్రతి ఇంటిని, వీధిని పరిశుభ్రంగా ఉంచుకోవడం ఆనందదాయకమని పేర్కొన్నారు. గిరిజనులు నాటు మందులు, ఆర్.ఎం.పిల వైపు వెళ్ళరాదని, వారి కంటే మెరుగైన శిక్షణ పొందిన ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు ప్రతి గ్రామంలో అందుబాటులో ఉన్నారని, ఏ చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా వెంటనే వారిని సంప్రదించాలని అన్నారు. పసరు వైద్యం లేదా అవగాహన లేని నాటు వైద్యం జోలికి వెళ్లి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ ఐటీడీఏ ఇన్‌చార్జ్ పిఓ పవర్ స్వప్నిల్ జగన్నాథ్, తహసిల్దార్ శ్రీకన్య, ఎంపీడీవో బీబీ మిశ్రా, ఏపీవో చిన్నబాబు, పి హెచ్ ఓ వెంకట గణేష్, పంచాయతీ కార్యదర్శి రామకృష్ణ, సర్పంచ్ కళావతి, సవర తోట ముఖలింగం, టీడీపీ ఇన్‌చార్జ్ పడాల భూదేవి. టిడిపి అరకు పార్లమెంట్ అధ్యక్షురాలు తేజవతి తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరంలో 65 మందికి కంటి పరీక్షలు

సంతబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త

మండల సంతబొమ్మాళిలో శనివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరంలో 66 మంది రోగులకు కంటి పరీక్షలు నిర్వహించారు. శ్రీ వెంకటేశ్వర పుష్పగిరి కంటి ఆసుపత్రి విజయనగరం వారి సౌజన్యంతో స్థానిక ఆర్ఎంపీ వైద్యులు డాక్టర్ అప్పారావు శాంతి క్లినిక్‌లో ఈ శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరాన్ని స్థానిక సర్పంచ్ కళింగపట్నం లక్ష్మి ప్రారంభించారు. ఈ శిబిరంలో పుష్పగిరి ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ దివ్య రోగులను పరీక్షించి 32 మందికి కంటి అద్దాలు ఉచితంగా అందజేశారు. అలాగే 12మందిని కంటి ఆపరేషన్‌లకు ఎంపిక చేసి స్వంత ఖర్చులతో ఆసుపత్రికి తరలిచారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ, హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తూరులో జనసేన క్రియాశీలక సభ్యత్వ స్పెషల్ డ్రైవ్



కొత్తూరు, మార్చి 7 ప్రభాతవార్త :
కొత్తూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద జనసేన పార్టీ ఆధ్వర్యంలో క్రియాశీలక సభ్యత్వ నమోదు ప్రత్యేక డ్రైవ్ శనివారం ఉత్సాహంగా జరిగింది. కొరికాన భవాని, కోరికాన రవికుమార్ పర్యవేక్షణలో నిర్వహించిన ఈ కార్యక్ర మంలో పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితులైన పలువురు యువకులు, సామాన్యులు స్వచ్ఛందంగా జనసేన పార్టీ సభ్యత్వాలను స్వీకరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దొంపాక జయరాజు మాట్లాడుతూ జనసేనాని ఆశయాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు ప్రతి కార్యకర్త నడుం బిగించాలని పిలుపునిచ్చారు. ఈ ప్రత్యేక డ్రైవ్‌లో లోతుగెడ్డ తిరుపతిరావు, గొర్లె చంటి, లోపింటి రవి, తలచంద్రి శివ, బైరెడ్డి, వెంకీ, రాంబాబు, దారపు సిద్ధు, తిరుపతి రావుతో పాటు పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొని సభ్యత్వ నమోదు ప్రక్రియను విజయవంతం చేశారు. రానున్న రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేసే దిశగా గ్రామ గ్రామాన ఈ సభ్యత్వ నమోదు కార్యక్రమాలు కొనసాగుతాయని నాయకులు ఈ సందర్భంగా వెల్లడించారు.

## పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి సమర్పణ

మెళియాపుట్టి, మార్చి 7 ప్రభాతవార్త:

మెళియాపుట్టి మండలం, జడ్పీహెచ్ఎస్ నడసంద్ర (ఒడియా) ప్రధానోపాధ్యాయులు భాస్కర్ మిశ్రో అధ్యక్షతన పాతపట్నంనకు చెందిన రామరాజు ఛారిటబుల్ ట్రస్ట్ అధ్య క్షులు జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పారశెల్లి రామరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం ఘనంగా జరిగింది. 10వ తరగతి విద్యార్థులకు పరీక్షకు అవసరమైన పరీక్ష అట్ట, పెన్నులు,స్కేల్, పెన్సిల్ మొదలగు విద్యాసామాగ్రిని, రామరాజు ట్రస్ట్ వారు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రిటైర్డ్ విద్యాశాఖాధికారి దాము వేంకటేశ్వరరావు చేతులు మీదుగా అందజేశారు. ముఖ్యఅతిథి మాట్లాడుతూ పరీక్ష అంటే భయపడవలసిన అవసరం లేదని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించి, మంచి భావిభారత పౌరులుగా తయారవ్వాలని అన్నారు. ఉపాధ్యాయులు ఐ.వి.రామలక్ష్మి, జె.ధర్మారావు, బి.క్రాంతి కుమార్, ఎస్.నాగేశ్వరరావు, సుజాత కుమారి, ఖిరోద్ చంద్ర ఖుంటియా, బినోదిని దేవి, శిశిరో జెన్నా, బిరాజిని, రమేష్ చౌదరి, అంజనాదాస్, బి.బాల ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రెండు ద్విచక్ర వాహనాలు ఢీకొని ఒకరి మృతి



### మరో ఇద్దరికి తీవ్ర గాయాలు

ఇచ్ఛాపురం, మార్చి 7 ప్రభాతవార్త:
ఇచ్ఛాపురం మండలం కే.శాసనం గ్రామ పరిధిలో రోడ్డుపై వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలు శనివారం సాయంత్రం ఎదురెదురుగా ఢీ కొని ఒకరు మృతి చెందారు. మరో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉంది. కంచిలి మండలం బొనమాళికి చెందిన బడ్డి బాలకృష్ణ అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందారు. మిగిలిన ఇద్దరిని ఇచ్ఛాపురం హాస్పిటల్‌కి తరలిం చారు. బొనమలికి చెందిన బడ్డి సర్వేష్, లొద్దపుట్టికి చెందిన రాంశెట్టి దిలీప్‌లకు తీవ్ర గాయాల య్యాయి. మృతుడు బాలకృష్ణకి ఏడాది క్రితం శ్రుతి అనే మహిళతో వివాహం జరిగింది. ఇంకా పిల్లలు లేరు. కేసును పోలీసులు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహానికి పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. క్షతగాత్రులను మెరుగైన వైద్యం కోసం బరంపురం ఆసుపత్రికి తరలించారు.

## మానవత్వం చాటుకున్న అంపురం పాఠశాల సిబ్బంది

### విద్యార్థి కుటుంబానికి రూ.15 వేలు ఆర్థికసాయం



కంచిలి, మార్చి 7 ప్రభాతవార్త
మండలం అంపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న చిన్నారి మాయాంక్ కిడ్నీ సమస్యతో బాధపడుతున్నాడు. బీహార్‌కు చెందిన గౌతం ముప్పై ఏళ్ల క్రితం అంపురం గ్రామానికి ట్రైర్లకు పంచర్లు వేస్తూ వచ్చి కుటుంబంతో సహ స్థిరపడ్డాడు. అతని కుమారుడు మయాంక్ అంపురం పాఠశాలలో చదువుతున్నాడు. ఈ క్రమంలో దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో బాధపడుతున్నాడు. పలు ఆసుపత్రుల్లో చూపించినప్పటికీ నిరుపేద కుటుంబం కావడంతో దాతలు, స్వచ్ఛంద సంస్థలను ఆశ్రయించారు. అయితే దీనిపై స్పందించిన అంపురం పాఠశాల సిబ్బంది, తోటి విద్యార్థులు బాధిత కుటుంబానికి అండగా నిలిచారు. ఇందులో భాగంగా శనివారం మయాంక్ వైద్యానికి సుమారు రూ.15 వేలు ఆర్థికసాయం అందించారు. అనంతరం వీరు మాట్లాడుతూ మాయాంక్ పూర్తిగా కోలుకుని తిరిగి పాఠశాలకు రావాలని ఆకాంక్షించారు. భవిష్యత్తులోనూ బాధిత కుటుంబానికి తోడుగా ఉంటామని చెప్పారు. చిన్నారి వైద్యానికి స్వచ్ఛంద సంస్థలు, దాతలు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు, గ్రామస్థులు, యువత పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాల కోసం మరింత కృషి ..మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్



కవిటి, మార్చి 7 ప్రభాతవార్త
ఉత్తమ ఫలితాల కోసం మరింత కృషి జరుగు తున్నట్లు మాజీ జడ్పిటిసి బెందాళం రమేష్ అన్నారు. శనివారం మండల కేంద్రానికి చెందిన ముగ్గులపూరి కృష్ణారావు కుమారుడు భరత్ జన్మ దినం సందర్భంగా పదో తరగతి విద్యార్థులకు 108 మందికి పరీక్ష అట్టలతో పాటు పెన్నులు అందించారు. ఈ సందర్భంగా సర్పంచ్ పూడి లక్ష్మణరావు మొగిలిపురి కృష్ణారావు మాట్లాడుతూ 10వ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించే మండల స్థాయి విద్యార్థులకు ఆర్థిక ప్రోత్సాహం అందించడానికి తాను ముందున్నానని ఈ ఏడాది నుంచి మండల టాపర్లకు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సహకారం అందించనున్నానని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్ద బెందాళం కామరాజు పొల్లాయి అశోక్, ఎస్ఎంసి చైర్మన్ తెప్పల మోహన్‌రావు, ఉపాధ్యాయులు నెయ్యిల విశ్వనాథం, కొల్లాయి వాసు, బెందాళం జానకిరావు, శర్మలతోపాటు పలువురు గ్రామ పెద్దలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఘనంగా సత్యనారాయణ స్వామి ఆలయ వార్షికోత్సవం



కంచిలి/సోంపేట, మార్చి 7 ప్రభాతవార్త
సోంపేటలో గల సత్యనారాయణ స్వామి ఆలయ ద్వితీయ వార్షికోత్సవం కార్యక్రమం ఘనంగా జరిగింది. శనివారం సాయంత్రం రమా సమేత సత్య నారాయణ స్వామిని మెయిన్ రోడ్డు మీదుగా ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కంచిలి గ్రామానికి చెందిన కంచమ్మ తల్లి కోలాటం చెందిన వైశ్య మహిళలు స్వామి వారి ఊరేగింపు కార్యక్రమంలో కోలాటం చేశారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని తిలకించారు.

# శ్రీకాకుళం వార్త



## మహిళలు మహారాణులు- నేడు మహిళా దినోత్సవం

ప్రభాతవార్త-వీరఘట్టం
మహిళలు మహారాణులు అంటాడు సినీ కవి. కవి ఎందుకు అన్నా సరే నిజంగానే మహిళలు మహారాణులు. ఆకాశంలో సగం స్త్రీ. ప్రతి పురుషుని విజయం వెనుక ఒక స్త్రీ ఉంటుంద న్నారు. పెద్దలు బాల్యంలో చక్కగా సాకే తల్లిఆ, భర్త జీవితాన్ని సుందరంగా నడిపించే గృహిణిగా, పిల్లలను క్రమశిక్షణతో పెంచే మాతృమూర్తిగా నిజంగా మహిళా మహారాణిగానే అప్పుడు ఇప్పుడూ ఎప్పుడూ గౌరవం పొందుతూనే ఉంది. యాత్ర నార్యస్తు పుజ్యంతే అనేది ఆప్త వాక్యం. ఎక్కడైతే మహిళకు గౌరవం దక్కుతుందో ఆ ప్రాంతం అక్కడ నేల సుభిక్షంగా ఉంటుందంట. ఒక ద్రౌపది కార్చిన కంటనీరు దుష్ట కౌరవులను కడ తేర్చింది. ఒక సీత పడ్డ అవమానం రావణాధి రాక్షసులను తుద ముట్టించింది. ఒక సావిత్రి చేసిన ఆరాధన సత్య వంతున్ని మృత్యుంజయునిగా మారిస్తే అనసూయ చేసిన పుణ్య వ్రతం త్రిమూర్తులను పసిపిల్లలను గావించింది. ఇవి కొన్ని ఉదాహరణలు మాత్రమే. పురాణాలను చరిత్రను ఒకసారి తవ్వి చూస్తే వాటిల్లో మహిళామణుల త్యాగాలు గోచరిస్తాయి. ఆ తల్లులు అసామాన్య చరిత మనమేనని పులకింపజేస్తోంది. స్త్రీ త్యాగం అనన్యం. ఆమె లేనిదే జగది లేదు. నేడు ప్రపంచ మహిళా దినోత్సవం. ఒక్కసారి మహిళలను గుర్తుకు తెచ్చుకుని గౌరవించే రోజు. అంతటా శుభోదయం నవోదయం వెల్లి విరిసన రోజది. పురుషునితో సమానంగా మహిళ అన్ని రంగాల్లో రాణిస్తోంది. తనకంటూ ఒక ప్రత్యేకతను ఆస్వాదించుకుంటుంది. అన్ని రంగాల్లోను నెంబర్‌వన్‌గా రాణిస్తూ అన్నింటా గౌరవం పొందుతుంది.

### మహిళల మనోగతం



ముదిత నేర్వగరాని విద్య గలదే: ముదిత నేర్వగరాని విద్య కలదే అన్నారు. మహిళలందరూ ఆర్థిక, సామాజిక అసమానతలను అధిగమించి నిరక్షరాస్యత సంకెళ్లను చేధించుకుని ఆరోగ్యంల ఆత్మ గౌరవంతో ముందుకు సాగాల్సిన సమయం ఆసన్నమైంది. ఆధునిక యుగంలో విద్య, వైద్యం, వ్యాపార, సాంకేతిక రంగాల్లో సర్వతోముఖాభివృద్ధిని సాధిస్తున్న నారీలోకం పరిపాలన నిర్వహణ ఉన్నత పదవుల అలంకరణకు సరైన వారు.

-ఎం.కమలకుమారి, లెక్చరర్, వీరఘట్టం.

### అన్నింటా ముందంజలో ఉండాలి



మహిళలు అన్నింటా ముందంజలో ఉండాలి. అది తెలీదు ఇది నాకు అనవసరం అంటూ ఉండకూడదు. ఏ రంగంలో వున్నా తమ ప్రాధాన్యత చూసేలా వ్యవహరించాలి. అయితే ఇందుకు విద్య అవసరం. ప్రతి మహిళా చదువుకోవాలి. సమస్యలు ఎదుర్కొనే విధంగా మానసిక ధైర్యం, శక్తిని కూడగట్టుకోవాలి. ఆయా విధి విధానాల్లో ప్రధాన భాగస్వామ్యం పోషించాలి.

-అనురాధ ఎం, వైస్ ప్రెసిడెంట్, యు.ఎస్.ఎ

### స్వశక్తితో ఎదిగే మార్గాలు అన్వేషించాలి..



ప్రస్తుత సమాజంలో జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కొనే ధైర్యాన్ని తెచ్చుకోవాలి. అలాగే ఆర్థికంగా ఎల్లప్పుడూ మగవారిపై ఆధారపడకుండా స్వశక్తితో బతికేందుకు మార్గాలు అన్వేషించుకోవాలి. ముఖ్యంగా చదువుకోవాలి. ఎవరో వస్తారు ఆదుకుంటారని ఎదురు చూడకుండా స్వయంకృషితో రాణించాలి.

-ఎం రేవతి, ఎకనామిక్స్ అధ్యాపకులు, శ్రీకాకుళం

### సమాజ రుగ్మతలకు చరమగీతం పాడాలి..



ప్రస్తుత సమాజంలో స్త్రీకి ప్రత్యేక గుర్తింపు రావాలన్నా వరకట్న వేధింపులు, అత్యాచారాలు తగ్గాలన్నా ప్రతీ స్త్రీ విద్యాధికులు కావల్సి ఉంది. స్వశక్తిపై అపారమైన నమ్మకం పెంచుకోవాలి. ప్రతి రంగంలో ప్రతిభ చూపుతున్న మహిళలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాల్సిన అవసరం ఉంది.

-డాక్టర్ ద్వారపురెడ్డి శకుంతల, పార్వతీపురం

### కుటుంబాన్ని నడపడమంటే మాటలా..!



ప్రస్తుత రోజుల్లో కుటుంబాన్ని నడపడమంటే మాటలా. ఇది ఎంతో శ్రమతో కూడుకన్న పనే మరి. ఇంట్లో భర్త పిల్లల అవసరాలను తీరుస్తూ ఎటువంటి ఒడిదుడుకులకు లోను కాకుండా కుటుంబాలను నెట్టుకు రావడంతో మహిళలు మెలుకువగా వ్యవహరిస్తారు. పొదుపుతో కుటుంబాన్ని నడపడం పెద్ద కళ. అది మహిళలకే సాధ్యం.

-ఎం.సత్యవతి, గృహిణి

## ఎన్ఎంఎంఎస్ స్కాలర్‌షిప్‌కు సోమేశ్వరావు ఎంపిక



సంతబొమ్మాళి, మార్చి 7 ప్రభాతవార్త
మండలంలోని డబుగోపాలపురం జిల్లా పరిషత్ పాఠశాల నుంచి జాతీయ ప్రతిభా ఉపకార వేతనం పథకంకు గొర్రిబంద సోమేశ్వరరావు అనే విద్యార్థి ఎంపికయ్యారని హెచ్ఎం పి.గంగన్న తెలిపారు. ఈ విద్యార్థి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఇందుకు సహకారం అందించిన గణితం, సైన్స్ ఉపాధ్యాయులను ఈ సందర్భంగా అభినం దనలు తెలిపారు. అలాగే పాఠశాల ఉపాధ్యాయులు భాస్కరరావు, తిరుపతిరావు లక్ష్మీనారాయణ, నాగేశ్వరరావు, బి.శ్రీనివాసరావు, శార దాంబ, అన్నాజీ, జె.శ్రీనివాసరావు, సూర్య ప్రకాష్, మురళీధరరాజు, రాము, శ్రీధర్ విజయలక్ష్మి, లక్ష్మన్నాయుడు, కొర్లాపు శ్రీనివాసరావు, లక్ష్మణమూర్తి, బడే నారాయణరావు డి.శ్రీనివాసరావు, దయాసాగర్, శ్రీధర్, మార్కండేయులు సి ఆర్పీ గిరి ఆ విద్యార్థిని అభినందించారు.

## గొర్రెల పెంపకం దారులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలి ..ఏ.డి.నారాయణరావు

ఆమదాలవలస, మార్చి 7 ప్రభాతవార్త

గొర్రెలు, మేకలు పెంపకందారులు శాస్త్రీయ పద్ధతులు పాటించాలని అప్పుడే వ్యాధులు ప్రబల కుండా మూగజీవాలు మృతి చెందేందుకు అవకాశం ఉండదని పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు జి. నారాయణరావు తెలిపారు. కొత్తవలస తొగరాం చీమలవలస గ్రామాల్లో పర్యటించి గొర్రెలు మేకలకు వచ్చు వ్యాధులను పరిశీలన చేపట్టారు. ఈ సందర్భంగా గొర్రెల పెంపకందారులతో ఆయన మాట్లాడుతూ వేసవిలో శాస్త్రీయ పద్ధతుల ద్వారా గొర్రెల పెంపకం చేపడితే మరణాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. వేసవిలో విస్తృత పద్ధతుల ద్వారా పెంచడం వలన నష్టాలు తక్కువగా ఉంటాయని చెప్పారు. కుంటల్లో నిల్వ నీరు కాకుండా స్వచ్ఛమైన తాగునీటి అందించాలని అలాగే వేసవిలో మేపు పూర్తిస్థాయిలో లేకపోవడం కారణమన్నారు. దీంతోపాటు క్రమ పద్ధతిలో వ్యాధి నిరోధక టీకాలు వేయించుకోకపోవడం వల్ల ఆర్థికంగా గొర్రెల పెంపకం దారులు నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఉచితంగా వ్యాక్సిన్లు, మందులు అందిస్తుందని చెప్పారు. సకాలంలో నట్టల నివారణకు, వ్యాధి నిరోధకటీ కాలు వేయించడం ద్వారా వివిధ రకాల జబ్బులకు అడ్డుకట్టపడి తద్వారా మరణాలు శాతం తగ్గి మందలు అభివృద్ధి చెందు తాయని ఏడి నారాయణరావు పెంపకం దారులకు సూచించారు. ఈ సందర్భంగా వ్యాధి బారిన పడిన గొర్రెలను పరిశీలించి మందులను ఉచితంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ సిబ్బంది లోకనాథం తదితరులు పాల్గొన్నారు.

## హరిజనవాడలో పబ్లిక్ మంచినీళ్లు బావి కబ్జా

### చూచి చూడనట్లు వ్యవహరించిన సంబంధించిత అధికారులు



రాజాం, మార్చి 7 ప్రభాతవార్త
రాజాం మున్సిపాలిటీ పరిధిలో బొబ్బిలి రహదారిలో హరిజనవాడ దగ్గరలో అంబేద్కర్ విగ్రహం ఎదురుగా ఉన్న పురాతన మంచినీళ్ల బావిని కొందరు కబ్జా చేసి మట్టిని వేసి పూర్తిగా కప్పి వేశారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఈ బావి చాలా మందికి దాహాన్ని తీర్చి అందరికీ ఉపయోగపడిందని స్థానికులు చెప్పు కొస్తున్నారు. అలాంటి ఈ మంచినీళ్ల బావిని కొందరు కబ్జా చేసి వాళ్ల ఇష్టానుసారంగా వ్యాపారాల అవసరాలకు అనుగుణంగా మార్చుకొని పూర్తిగా మట్టితో కప్పి వేసి కబ్జాకు పాల్పడ్డారు. ఈ మంచినీళ్ల బావి విషయంపై గతంలో మున్సిపల్ అధికారులకు, అలాగే రెవెన్యూ అధికారులకు ఫిర్యాదులు చేసిన కనీసం పట్టించుకోలేదని ఆవేదన చెందుతున్నారు. అందరికీ ఉపయోగపడే పబ్లిక్ మంచినీళ్ల బావి విషయంలో తక్షణమే మున్సిపల్ అధికారులు, అలాగే రెవెన్యూ అధికారులు స్పందించి, విచారణ జరిపి కబ్జాకు పాల్పడిన వారిపై తగు చర్యలు చేపట్టాలని అలాగే అదే స్థానంలో మరల మంచినీటి బావిని ఏర్పాటు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

08-03pg10exHMNWJQET.qxd:08-03pg10exHMNWJQET.qxd 1/1/02 7:01 AM Page 1



# కప్ కోసం తుది యుద్ధం

## అహ్మదాబాద్‌లో ఫైనల్ ఫీవర్ ● కివీస్‌తో భారత్ అమీతుమీ

*సూర్యసేన చరిత్రకు అడుగుదూరంలో ఉంది. వరుసగా రెండు సార్లు టీ20 ప్రపంచకప్ గెలిచిన తొలి జట్టుగా అవతరించాలని పట్టుదలగా ఉంది. ముచ్చటగా మూడోసారి పొట్టి ప్రపంచకప్ అందుకోవడానికి ఉవ్విళ్లూరుతున్న టీమిండియా... జింబాబ్వే, వెస్టిండీస్, ఇంగ్లాండ్‌ల తరహాలో కివీస్‌పై తుడి దాడికి సిద్ధమైంది. మరోవైపు సౌతాఫ్రికాను చిత్తుచేసి ఫైనల్ చేరిన న్యూజిలాండ్.. తొలిసారి ఛాంపియన్‌గా అవతరించాలన్నది లక్ష్యం. అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ ఫీవర్‌కు అంతా సిద్ధమైంది.*




**అహ్మదాబాద్:** సొంతగడ్డపై టీ20 వరల్డ్‌కప్ ఆడుతున్న టీమిండియా లీగ్ దశలో అజేయంగా నిలిచింది. సూపర్8లో తొలుత తడబడినా..తప్పక గెలవాల్సిన మ్యాచ్‌లో జింబాబ్వే,విండీస్‌లను ఓడించి సెమీస్ చేరింది.ఇక సెమీస్‌లో ఇంగ్లండ్‌తో ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లోనూ 7 రన్స్ తేడాతో గెలిచి.. టైటిల్ పోరుకు అర్హత సాధించింది. వరుసగా రెండుసార్లు ప్రపంచకప్ టోర్నీ ఫైనల్‌కు చేరిన జట్టుగా నిలిచింది. ట్రోఫీ కోసం న్యూజిలాండ్‌తో నేడు అహ్మదాబాద్ వేదికగా అమీతుమీ తేల్చుకోనుంది.

2007, 2024లో ఛాంపియన్‌గా నిలిచిన టీమిండియా.. సొంతగడ్డపై మూడోసారి, వరుసగా రెండోసారి కప్ అందుకోవాలని ఉవ్విళ్లూరుతోంది. న్యూజిలాండ్‌పై ఇటీవలే టీ20 సిరీస్‌ను 4-1తో నెగ్గిన రికార్డు ఉన్న టీమిండియాకు.. సొంతగడ్డపై ఆడుతుండడం కలిసివచ్చే అవకాశం. అదే స్థాయిలో ఒత్తిడి కూడా ఉంటుంది. బ్యాటింగ్ పరంగా అంతా సూపర్ ఫామ్‌లో ఉన్నారు. ఎటొచ్చి అభిషేక్ శర్మ అంశమే ఆందోళనగా ఉంది. సంజూ సాంమ్సన్, ఇషాన్ కిషన్,సూర్యకుమార్, తిలక్‌వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే.. ఇలా ప్రతిఒక్కరూ ప్రత్యర్థి బౌలర్లపై దాడి చేస్తుండడంతో అభిషేక్‌ను కొనసాగించడానికే టీమ్ మేనేజ్‌మెంట్ మొగ్గు చూపుతోంది. అభిషేక్ గాడిలోపడితే భారత్‌కు తిరుగుండదు. లెఫ్ట్, రైట్ కాంబినేషన్ సక్సెస్ అవుతుండడంతో ఇదే ఫార్ములా ఫైనల్లోనూ ప్లాన్ చేయనుంది.

ఇంగ్లాండ్‌పై దారాళంగా పరుగులివ్వడం ఆందోళన రేపుతున్నా... టీమిండియా బౌలింగ్ ప్రత్యర్థిని కట్టడిచేసే స్థాయిలోనే ఉంది. బుమ్రా వికెట్ టేకర్‌గా ఉన్నాడు. హార్దిక్, అర్షదీప్ కూడా రాణిస్తే న్యూజిలాండ్‌కు కష్టాలు తప్పవు.అహ్మదాబాద్‌లో చక్కని ట్రాక్ రికార్డు ఉన్న వరుణ్‌తో పాటు అక్షర్ పటేల్.. స్పిన్నర్లకు అనుకూలించే అహ్మదాబాద్ పిచ్‌పై ప్రభావం చూపే ఛాన్స్ ఉంది.



### అహ్మదాబాద్ ఎవరిదో?

అహ్మదాబాద్‌లో టీమిండియాకు మిశ్రమ ఫలితాలు వచ్చాయి. గ్రూప్ స్టేజ్‌లో నెదర్లాండ్స్‌పై 17రన్స్‌తో నెగ్గగా, సూపర్8లో సౌతాఫ్రికా చేతిలో 76 పరుగుల తేడాతో ఓడింది. ఈ రెండుసార్లు కూడా బ్యాటింగ్‌లో తడబడింది. దూబె ఒక్కడే సక్సెస్ అయ్యాడు. నెదర్లాండ్స్‌పై 66, సౌతాఫ్రికాపై 42 రన్స్ సాధించాడు.సెంటిమెంట్ పరంగానూ టీమిండియాకు కాస్త ఇబ్బందికరమే. ఇదే వేదికపై 2023 వన్డే వరల్డ్‌కప్ ఫైనల్లో ఆస్ట్రేలియా చేతిలో ఓడింది. మరోవైపు న్యూజిలాండ్ ఇక్కడ ఆడింది ఒక్క మ్యాచే. గ్రూప్ మ్యాచ్‌లో సౌతాఫ్రికా చేతిలో దారుణంగా ఓడింది.

అహ్మదాబాద్ పిచ్ ఎర్రమట్టి,నల్లరేగడి మట్టి మిశ్రమంతోరూపొందించారు.ఎర్రమట్టితో చేసిన పిచ్‌బ్యాటింగ్‌కు బాగా అనుకూలిస్తోంది.ముంబైలో ఇదే జరిగింది.అహ్మదాబాద్‌లో నల్లరేగడి మట్టితో చేసిన పిచ్‌పై సౌతాఫ్రికా చేతిలో బోల్తా కొట్టింది. మిశ్రమ మట్టితో తయారైన స్పోర్టింగ్ పిచ్ ఎదురుకానుంది. బౌలర్లకు కాస్త బౌన్స్‌గా ఉండటంతో పాటు..బ్యాటర్లకు కూడా అనుకూలిస్తుంది. 200 పరుగులు రావచ్చని అంచనా.

కాగా టీ20 ప్రపంచకప్‌లో భాగంగా ఇక్కడ 5 మ్యాచ్‌లలో పేస్ బౌలింగ్‌లో 762 బంతుల్లో బ్యాటర్లు 1062 రన్స్, స్పిన్ బౌలింగ్‌లో 421 బంతుల్లో బ్యాటర్లు 617రన్స్ రాబట్టారు. సాధించారు.ఫాస్ట్ బౌలర్లకు 45వికెట్లు దక్కగా, స్పిన్నర్ల ఖాతాలో 20 వికెట్లు చేరాయి.

#### ఫైనల్ చేరిన క్రమం

- సెమీస్‌లో ఇంగ్లాండ్‌పై 7 రన్స్‌తో విక్టరీ
- సూపర్8:వెస్టిండీస్‌పై 5 వికెట్లతో విజయం
- సూపర్8:జింబాబ్వేపై 73 రన్స్‌తో గెలుపు
- సూపర్8:సౌతాఫ్రికా చేతిలో 76 రన్స్‌తో ఓటమి
- గ్రూప్-ఎ: నెదర్లాండ్స్‌పై 17 రన్స్‌తో విజయం
- గ్రూప్-ఎ: పాకిస్థాన్‌పై 61రన్స్‌తో గెలుపు
- గ్రూప్-ఎ: నమీబియాపై 93 రన్స్ విజయం
- గ్రూప్-ఎ: అమెరికాపై 29రన్స్‌తో గెలుపు

#### టీమిండియా(అంచనా)

అభిషేక్ శర్మ, సంజూ సాంమ్సన్(వికెట్ కీపర్), ఇషాన్ కిషన్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, జస్‌ప్రీత్ బుమ్రా, అర్షదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి

#### న్యూజిలాండ్(అంచనా)

టిమ్ సీఫర్ట్,ఫిన్ అల్లెన్, రచిన్ రవీంద్ర,గ్లెన్ ఫిలిప్స్, డారెల్ మిచెల్, మార్క్ చాంప్‌మన్, మిచెల్ సాంట్నర్(కెప్టెన్),మాట్ హెన్రీ,ఇష్ సోధి,ఫర్గ్యూసన్,జాకబ్ డఫీ

#### ఫైనల్ చేరిన క్రమం

- సెమీస్‌లో సౌతాఫ్రికాపై 9 వికెట్లతో విజయం
- సూపర్8: ఇంగ్లాండ్ చేతిలో 4 వికెట్ల ఓటమి
- సూపర్8: శ్రీలంకపై 61రన్స్ విక్టరీ
- సూపర్8: పాకిస్థాన్‌తో మ్యాచ్ వర్షార్పణం
- గ్రూప్-డి: కెనడాపై 8 వికెట్లతో విజయం
- గ్రూప్-డి: సౌతాఫ్రికా చేతిలో 7 వికెట్ల ఓటమి
- గ్రూప్-డి: యూఏఈపై 10 వికెట్ల విజయం
- గ్రూప్-డి: ఆఫ్ఘానిస్థాన్‌పై 5 వికెట్ల విజయం

### పొట్టి ప్రపంచకప్ కివీస్‌కు దక్కేనా?

టీ20 ప్రపంచకప్ 2021లో రన్నరప్ నిలిచిన న్యూజిలాండ్... తొలిసారి కప్ అందుకోవాలని ఉవ్విళూరుతోంది.ఈ ప్రపంచకప్‌లో కివీస్ రికార్డేమీ ఘనంగా లేదు. గ్రూప్ స్టేజ్‌లో రెండోస్థానం పొందిన సాంట్నర్ సేన... సూపర్8 లక్కీ కొద్ది బెటర్ రన్‌రేట్‌తో గటెక్కింది. అయితే సెమీస్‌లో ఇంగ్లాండ్‌ను చిత్తుచేసి ఫైనల్‌కు వచ్చింది. ఆ జట్టుకు మెరుపు వీరులు, ఆల్‌రౌండర్లే అసలు బలం.ముఖ్యంగా ఓపెనర్లు సీఫర్ట్, ఫిన్ అలెన్ జోరు మీదున్నారు. ఫ్లైయింగ్ స్టార్ట్‌పై ఆశలు పెట్టుకుంది. రచిన్ రవీంద్ర ఆల్‌రౌండ్ షో చేస్తున్నాడు.బ్యాట్‌తో మెరుపులు మెరిపిస్తూనే ఏకంగా 11వికెట్లు పడగొట్టాడు.ఆతర్వాత వచ్చే గ్లేన్ ఫిలిప్స్, ఛాంప్‌మన్, మిచెల్ దూకుడుగా ఆడగల దిట్టలు. భారత బౌలర్లకు అసలైన పరీక్షే. నీషమ్, కెప్టెన్ సాంట్నర్ లోయర్‌ఆర్డర్‌లో పరుగులు రాబట్టగలరు. బౌలింగ్‌లోనూ కివీస్ వైవిధ్యంగా ఉంది. సాంట్నర్, మెకాంచీ, రచిన్ రవీంద్ర రూపంలో స్పిన్నర్లు... మాట్ హెన్రీ, లూకీ ఫెర్గ్యూసన్, జేమ్స్ నీషమ్ రూపంలో పేస్ అటాక్ ఉంది. టీమిండియాను ఎంత వరకు కట్టడిచేస్తారో చూడాలి.

#### హెడ్ టు హెడ్

న్యూజిలాండ్‌పై టీ20ల్లో టీమిండియాదే పైచేయి. 30 మ్యాచ్‌ల్లో తలపడితే భారత్ 18, న్యూజిలాండ్ 11 గెలుపొందాయి. ఒక మ్యాచ్ టై అయింది. ఇక పొట్టి ప్రపంచకప్‌లో మాత్రం న్యూజిలాండ్‌దే పైచేయి. మూడు టీ20ల్లోనూ భారత్‌పై కివీస్ గెలుపొందింది.

#### వెదర్ అప్‌డేట్

ఫైనల్‌కు ఎలాంటి వర్షం గండం లేదు. అహ్మదాబాద్‌లో నేడు వర్షం కురిసే అవకాశం సున్నా. గాలిలో తేమ 22 శాతం. చక్కగా ఎండకాస్తుంది. రాత్రి సమయంలోనూ వేడిగా ఉంటుంది. గాలి వేగం గంటకు 10కి.మీ.

## ఆల్ ఇంగ్లాండ్ ఫైనల్లో లక్ష్యసేన్

**బర్మింగ్హామ్:** భారత షట్లర్ లక్ష్యసేన్... ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ షిప్‌లో సంచలనాల మోత మోగిస్తున్నాడు. కెనడాకు చెందిన విక్టర్ లైయ్‌ను ఓడించి ఫైనల్లోకి దూసుకెళ్లాడు. మూడు గేమ్‌లో పాటు జరిగిన పురుషుల సింగిల్స్ సెమీఫైనల్లో గంట 37 నిమిషాలు హోరాహోరీగా తలపడ్డారు. 12వ సీడ్ లక్ష్యసేన్ తొలి గేమ్‌ను 21-16తో నెగ్గి శుభారంభం చేశాడు. రెండో గేమ్‌లో పత్ర్యర్థి నుంచి ప్రతిఘటన ఎదురైంది. పుంజుకున్న 18వ సీడ్ విక్టర్... 21-18తో నెగ్గి సమం చేశాడు. కీలకమైన మూడో గేమ్‌లో లక్ష్యసేన్ మరింత జోరు చూపాడు. ఈసారి ఎలాంటి పొరపాట్లు చేయకుండా 21-15తో ముగించి ఫైనల్ చేరాడు. ఆల్ ఇంగ్లాండ్ ఛాంపియన్ షిప్ ఫైనల్ చేరడం లక్ష్యసేన్‌కు ఇది వరుసగా రెండోసారి. 2022లో ఫైనల్ చేరిన లక్ష్యసేన రన్నరప్‌తో సరిపెట్టాడు. ఆదివారం జరిగే ఫైనల్లో చైనీస్ తైపీ ప్లేయర్ లిన్ చున్‌యి తో లక్ష్యసేన్ తలపడతాడు. మరో సెమీఫైనల్లో చున్‌యి... ప్రపంచ నెంబర్ టూ థాయిలాండ్ ప్లేయర్ కున్లావుట్‌ను ఓడించాడు.




## హైదరాబాదీ సాకర్ దిగ్గజం కన్నుమూత



**హైదరాబాద్:**సాకర్ దిగ్గజం ఎస్‌హెచ్ హమీద్(95) కన్నుమూశారు. కొంతకాలంగా వృద్ధాప్య సంబంధమైన అనారోగ్యంతో బాధపడుతున్నారు. మల్లేపల్లిలోని కుమారిడి ఇంటిలో తుదిశ్వాస విదిలారు. హమీద్ మృతికి హైదరాబాద్ ఫుట్‌బాల్ అసోసియేషన్‌తో పాటు పలువురు ఫుట్‌బాలర్లు సంతాపం వ్యక్తం చేశారు. ఎల్బీ స్టేడియంలోని ఫుట్‌బాల్ సంఘం కార్యాలయంలో హమీద్‌కు పుష్పాంజలి ఘటించారు.

1941 మార్చి 11న హైదరాబాద్ సమీపంలోని భువనగిరిలో హమీద్ జన్మించారు. 1960 రోమ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న భారత ఫుట్‌బాల్ జట్టు సభ్యుడు. ఆ ఒలింపిక్స్‌లో భారత్ అద్భుత ప్రదర్శనతో ఆరో స్థానంలో నిలిచింది. ఇప్పటివరకు భారత ఫుట్‌బాల్‌కు ఇదే అత్యుత్తమ ప్రదర్శన. లెఫ్ట్, రైట్, సెంటర్‌లో ఆడగల నైపుణ్యమున్న హమీద్...భారత్‌కు చిరస్మరణీయ విజయాలు అందించారు. 1964 ఆసియాకప్ రన్నరప్‌గా భారత్ నిలవడంతో కీలకపాత్ర పోషించారు.సైఫాబాద్ సైన్స్ కాలేజీకి, హైదరాబాద్ స్పోర్టింగ్, హైదరాబాద్ పోలీస్ జట్లకు హమీద్ ప్రాతినిధ్యం వహించారు. తర్వాతి కాలంలో కోల్‌కతాకు తరలివెళ్లి ప్రతిష్టాత్మక మహ్మదన్ స్పోర్టింగ్, ఈస్ట్ బెంగాల్ క్లబ్‌లకు ఆడారు. మహమ్మదన్ స్పోర్టింగ్ క్లబ్‌కు డ్యూరాండ్ కప్‌ను అందించారు. కోల్‌కతా నుండి ముంబైలోని మఫత్‌లాల్ క్లబ్‌కు మారి రోవర్స్ కప్ అందించారు.



## భగ్గుమన్న వంటగ్యాస్

### సిలిండర్‌పై రూ. 60 పెంపు.. వాణిజ్య సిలిండర్ కూడా హెచ్చింపు

**న్యూఢిల్లీ, మార్చి 7:** సామాన్య, మధ్య తరగతి ప్రజలపై మరోసారి ధరల భారం పడింది. దేశీయ చమురు మార్కెటింగ్ కంపెనీలు గ్యాస్ సిలిండర్ల ధరలను భారీగా పెంచుతూ నిర్ణయం తీసుకున్నాయి. గృహ వినియోగ, వాణిజ్య సిలిండర్ల ధరలను పెంచుతున్నట్లు ప్రకటించాయి. పెరిగిన ఈ ధరలు శనివారం నుంచే దేశవ్యాప్తంగా అమలులోకి వచ్చాయి. తాజా పెంపుతో 14.2 కిలోల డొమెస్టిక్ సిలిండర్‌పై రూ. 60 పెరిగింది. దీంతో ఢిల్లీలో సిలిండర్ ధర రూ. 853 నుంచి రూ. 913కి చేరింది. సుమారు 11 నెలలుగా స్థిరంగా ఉన్న వంట గ్యాస్ ధర ఇప్పుడు పెరగడం గమనార్హం. అయితే,ప్రధానమంత్రి ఉజ్వలయోజన లబ్ధిదారులకు ఈ ధరల పెంపు నుంచి మినహాయింపు ఇచ్చారు. వారికి పాత ధరలే వర్తిస్తాయని కేంద్రం స్పష్టంచేసింది.మరోవైపు, హోటళ్లు, రెస్టారెంట్లలో వినియోగించే 19 కిలోల కమర్షియల్ సిలిండర్ ధరను ఏకంగా రూ. 115 మేర పెంచారు. ఫలితంగా ఢిల్లీలో దీని ధర రూ. 1,883కి చేరింది. ఈ పెంపు ప్రభావంతో బయటఆహార పదార్థాల ధరలు కూడా పెరిగే అవకాశం ఉందని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. పశ్చిమాసియాలో ఇరాన్ ఇజ్రాయెల్ మధ్య నెలకొన్న యుద్ధ వాతావరణం కారణంగా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడి చమురు ధరలు పెరిగాయి. ఈ ప్రభావమే దేశీయ గ్యాస్ ధరల పెంపునకు ప్రధాన కారణంగా తెలుస్తోంది. భారత్ తన ఇంధన అవసరాల్లో దాదాపు 90%దిగుమతులపైనే ఆధారపడటంతో, అంతర్జాతీయ పరిణామాలు దేశీయ ధరలపై నేరుగా ప్రభావం చూపుతున్నాయి.

## వాణిజ్యం

### మీషోకు ఐటిశాఖ రూ.1500 కోట్ల పన్ను నోటీసు!

**ముంబయి, మార్చి 7:** ఆన్‌లైన్ వాణిజ్యసంస్థ మీఒకకు ఆదాయపు పన్నుశాఖ రూ.1500 కోట్ల పన్ను చెల్లించాలని నోటీసులు పంపించింది. 2024-24 అసెస్‌మెంట్ సంవత్సరానికి సంబంధించి ఈ మొత్తం చెల్లించాలనిసూచించింది. డిమాండ్‌నోటీసుతో పాటు ఇతర సర్దుబాట్లరూపంలో కూడా కంపెనీ భారీ మొత్తం చెల్లించాల్సి ఉంటుందని తెలిపింది. కంపెనీ




కూడా ఈనెల 6వ తేదీ తమకు ఐటిశాఖ నోటీసులు ఇచ్చిందని, పనున డిమాండ్ రు.1499.73 కోట్లు అని కంపెనీ చెప్పింది. ఈ మొత్తంలోనే వడ్డీతోపాటు నోటీసు ఇచ్చిందని కంపెనీ వివరించింది. అయితే కంపెనీ ఈ నోటీసును పరిశీలనచేస్తోందని ఈ పన్ను డిమాండ్‌ను ఉన్నతస్థాయిలో సవాల్‌చేయనున్నట్లు కూడా ఆలోచిస్తోంది.ప్రస్తుతం కంపెనీ న్యాయనిపుణులు ఐటి నోటీసును మదింపుచేస్తున్నారు. అంతకుముందు అసెస్‌మెంట్ సంవత్సరం 2022-23లో కూడా కంపెనీ నోటీసులు అందుకుంది. కర్ణాటక హైకోర్టు అంతకుముందు ఇచ్చిన డిమాండ్ నోటీసుపై తాత్కాలిక ఉత్తర్వులు జారీచేసింది. ప్రస్తుతం కోర్టులో ఈకేసు పెండింగ్‌లోఉంది. అయితే ప్రస్తుత నోటీసువల్ల కంపెనీ వాణిజ్యకార్యకలాపాలపై ఎలాంటి ప్రభావం చూపించలేదని మీషో వెల్లడించింది.



### 308 మందికి పెరిగిన భారత్ బిలియనీర్లు

#### మొత్తం సంపద రూ.112.6 లక్షలకోట్లు

**న్యూఢిల్లీ, మార్చి 7:** భారత్‌లో సంపన్నుల సంఖ్య ఏటా పెరుగుతూనే ఉంది. తాజాగా విడు దలైన హురున్ గ్లోబల్ రిచ్ లిస్ట్2026 ప్రకారం ప్రపంచంలో అత్యధిక బిలియనీర్లు ఉన్న దేశాల జాబితాలో భారత్ మూడో స్థానంలో నిలిచింది. అమెరికా, చైనా తర్వాత భారత్ ఈ ఘనత సాధించింది. ప్రస్తుతం దేశంలో మొత్తం 308 మంది బిలియనీర్లు ఉన్నట్లు నివేదిక వెల్లడించింది. దేశంలో సంపద సృష్టి, ఆర్థిక వృద్ధి బలంగా ఉందని ఈ గణాంకాలు స్పష్టం చేస్తున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈసారి కొత్తగా 24 మంది బిలియనీర్ల జాబితాలో చేరారు. భారతీయ కుబేరుల మొత్తం సంపద 10 శాతం పెరిగి రూ.112.6 లక్షల కోట్లకు చేరింది. 199 మంది సంపద పెరగ్గా, 109 మంది సంపద తగ్గడం లేదా స్థిరంగా ఉండటం గమనార్హం. ఈసారి సంప్రదాయ రంగాలకు మించి ఇతర రంగాల వారు కూడా జాబితాలో చోటు దక్కించుకున్నారు. అత్యధికంగా హెల్త్‌కేర్ రంగం నుంచి 53 మంది, ఇండస్ట్రియల్ గూడ్స్ నుంచి 36 మంది, కన్స్యూమర్ గూడ్స్ నుంచి 31 మంది కొత్తగా ఈ జాబితాలో చేరారు. అయితే తక్కువ మంది ఉన్నప్పటికీ, ఇంధన రంగం (ఎనర్జీ) అత్యధిక సంపదను కలిగి ఉంది. కేవలం 8 మంది బిలియనీర్లే రూ.18.3 లక్షల కోట్ల సంపదతో దేశీయ కుబేరుల మొత్తం సంపదలో 16 శాతం వాటాను కలిగి ఉన్నారు. నగరాల వారీగా చూస్తే ముంబై 95 మంది బిలియనీర్లతో దేశంలో అగ్రస్థానంలో కొనసాగుతోంది. ఆసియా బిలియనీర్ క్యాపిటల్ హోదాను మాత్రం ముంబై కోల్పోయింది. 133 మంది కుబేరులతో చైనాలోని షెన్‌జెన్ నగరం ఆసియాలో టాప్ ప్లేస్‌కు చేరింది. ముంబైలో కొత్తగా 15 మంది బిలియనీర్లు చేరగా, ఇది న్యూయార్క్ (14), లండన్ (9) కంటే ఎక్కువ కావడం విశేషం. భారతీయ బిలియనీర్లలో మహిళల వాటా 7 శాతంగా ఉంది. మొత్తం 23 మంది మహిళా కుబేరుల వద్ద రూ.9.8 లక్షల కోట్ల సంపద ఉన్నట్లు హురున్ నివేదిక తెలిపింది. ప్రపంచ సగటు వయసు (65) కంటే భారతీయ బిలియనీర్ల సగటు వయసు (67) ఎక్కువగా ఉంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 1 -187, Kushalpuram, Srikakulam Dist. PIN: 532005 Ph. 270684, 271144, 9848387562 Fax : 08942–271146, RNI No. AP TEL/2004/13708 Editor :*Damerla Sai Baba *Responsible for selection of News under the PRB Act. Regd.: No.J/RNP/VM111 Air Surcharge: Delhi : 40 Ps.